ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 281
ఉదయం

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు



సంపుటం: 76 సంచిక: 195 | హైదరాబాదు ఆదివారం 15-10-89 | పుటలు: 8 + ఆదివారం అప్లోడవేదిక వెల: రు. 1-75 పైసలు

ఇండోర్‌లో హింసాకాండ

14 మంది మృతి

ఇండోర్, అక్టోబర్ 14:

ఇండోర్‌లో చెలరేగిన హింసాకాండలో 14 మంది మరణించారు. దాదాపు 100 మందికిపైగా గాయపడ్డారు. ఈ హింసాకాండ కారణంగా నగరమంతటా నిరవధిక కర్ఫ్యూ విధించి, కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీచేశారు. శనివారం ఉదయం కేవలం అయిదు పోలీసు స్టేషన్లపరిధిలో విధించిన కర్ఫ్యూను సాయంత్రానికి నగరమంతటా వర్తింపచేశారు. నగరంలో శాంతి, భద్రతల పరిరక్షణకోసం సైన్యాన్ని కవాతు నిర్వహించవలసిందిగా అధికారులు కోరారు.

శనివారం ఉదయం నగరంలో కొన్ని వర్గాల మధ్య ఘర్షణలు, గృహదహనాలు సంభవించటంతో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో నిరవధిక కర్ఫ్యూను విధించారు. శనివారం ఉదయం చెలరేగిన హింసాకాండలో పోలీసులతో సహా అనేక మంది గాయపడ్డారు. కర్ఫ్యూ విధించినప్పటికీ అల్లర్లు ఆగలేదు. నగరంలోని లొంబాయి బజార్ ప్రాంతంలో చెలరేగిన మంటలను ఆర్పటానికి వచ్చిన అగ్నిమాపకదళాన్ని దుండగులు అడ్డగించారు. ఆ దళానికి చెందిన మూడు వాహనాలపై దుండగులు దాడిచేసివాటిని ధ్వంసం చేశారని ఒక డ్రైవర్ చెప్పాడు. దుండగులు విసిరిన రాళ్ళు తగిలి నలుగురు అగ్నిమాపకదళోద్యోగులు గాయపడ్డారు.

నగరంలోని లొంబాయి బజార్, జిన్సిపోట్, దౌలత్‌గంజ్, సైఫీపోటల్, జండాచౌక్, తోరా ప్రాంతాల్లో దహనకాండ సంభవించింది. బాంబుదాడిలో గాయపడిన ఒక వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చారు. శనివారం ఉదయం ఒక మతపరమైన వూరేగింపు సందర్భంగా గొడవ ప్రారంభమైంది. వేలాది మంది పాల్గొన్న యీ వూరేగింపు లొంబాయి బజారు వరకూ ప్రశాంతంగా సాగింది. అయితే దౌలత్‌గంజ్ ప్రాంతంలో గొడవ జరిగిందని వార్త అందటంతో యీ వూరేగింపు వెనుతిరిగింది. ఈ సందర్భంగా ఏర్పడిన గందరగోళంవల్ల హింసాకాండ చెలరేగింది. అనేక ప్రాంతాల్లో పోలీసులకు, వూరేగింపులో పాల్గొన్నవారికి మధ్యఘర్షణలు జరిగాయి.

పాక్ ధాటికి కుప్పకూలిన వెస్టిండీస్

షార్జా, అక్టోబర్ 14:

షార్జాలో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రెండవ మ్యాచ్‌లో నేడు పాకిస్తాన్ జట్టు వెస్టిండీస్ జట్టుపై 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. పాకిస్తాన్ జట్టుపై గెలుపొందడానికి 251 పరుగులు సాధించవలసిన వెస్టిండీస్ జట్టు 239 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో భారత్‌కు విజయం సాధించే అవకాశాలు మెరుగయ్యాయి. రేపు పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ విజయం సాధించగలిగితే మూడు జట్లకు సమానమైన పాయింట్లు వుంటాయి.

షార్జా కప్

మొదటి టాస్ గెలిచిన వెస్టిండీస్ కెప్టెన్ రిచర్డ్స్ పాకిస్తాన్‌ను మొదట బాట్ చేయమని కోరారు. పాకిస్తాన్ జట్టు ప్రతిభావంతంగా ఆడి 50 ఓవర్లలో 250 పరుగులు చేసింది. సలీం మాలిక్ 74, షోయాబ్ మహమద్ 45 పరుగులు ఇమ్రాన్ ఖాన్ అద్భుతంగా ఆడి 40 బంతులలో 45 పరుగులు సాధించారు.

యూత్ కాంగ్రెస్ దౌర్జన్యం

గజపతి ఇంటిపై దాడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 14:

బోఫోర్స్ కుంభకోణం విషయంలో మరో దేశంలోనైతే శ్రీ రాజీవ్‌గాంధీని ఉరితీసేవారని తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. అశోకగజపతిరాజు అన్నందుకు నిరసనగా శ్రీ అశోకగజపతిరాజు ఈ దాడి జరుగుతున్నప్పుడు ఇంట్లోనేవున్నారు. ఆయనపైకూడా దాడిచేయటానికి ప్రయత్నించగా శ్రీ రాజు సన్నిహితులు అతి కష్టంమీద వారిని అడ్డుకొన్నారు. ఈ సందర్భంలో శ్రీ రాజుకారు డ్రైవర్‌కు గాయాలు తగిలాయి. శ్రీ అశోకగజపతిరాజు ఇంటిపై దాడి చేయగా ఆయన షర్టు చినిగిపోయింది. అతికష్టంమీద తలుపులుపెట్టి వారిబారినుండి తప్పించుకొన్నారు. అక్కడేవుంటున్న మాజీమంత్రి శ్రీ పుష్పరాజ్ ఇంటి కిటికీ అద్దాలనుసైతం పగులగొట్టారు. ఈ విధ్వంసకాండను 10-15 నిమిషాల్లో పూర్తికానిచ్చారు. సంగతి తెలుసుకున్న వంజాగుట్ట పోలీసులు హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకొని అక్కడేవున్న 51మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలను నిర్బంధించారు.

అరెస్టయిన వారిలో పి.సి.సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హన్మంతరావు, ఎన్.ఎస్. యు.ఐ. అధ్యక్షుడు శ్రీ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ గీతారెడ్డివున్నారని దక్షిణ మండలం డి.సి.పి. శ్రీ కె.ఎస్.ఎన్. మూర్తి తెలిపారు.

ఇది రెండోసారి

అశోకగజపతిరాజుచేస్తున్న ప్రకటన నకు నిరసనగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు దాడిచేయటం ఇది రెండోసారి. శ్రీమతి ఇందిరాగాంధీని హత్యచేయటంలో శ్రీ రాజీవ్ హస్తముందని ఆరోపించగా ఆయన ఇంటిముందు ఘెరావ్‌చేశారు. ఇదే ప్రకటనకు నిరసనగా రాష్ట్ర శాసనసభలోకి చొచ్చుకుపోయి శాసనసభ ధిక్కారనేరానికి పాల్పడి, 30 రోజుల జైలుశిక్ష అనుభవించాలని స్పీకర్ రూలింగ్‌యిచ్చిన విషయం పాఠకులకు తెలుసు.

రెండోసారి జరిగిన దాడిలో శ్రీ అశోకగజపతిరాజు ప్రకటనతో ఏమాత్రం సంబంధంలేని మాజీమంత్రులు శ్రీయుతులు రాజేశంగౌడ్, దామోదర్‌రెడ్డి, నర్సింహులు, శ్రీమతి ప్రతిభాభారతిలకుచెందిన ఆస్తులుకూడా నష్టపడ్డాయి.

గజపతి నేమ్‌ప్లేట్‌కు చెప్పుల పోరం

చెన్నా! ఈదాడికి ఏమంటావ్ అన్నా!

యువజన కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీ అశోకగజపతిరాజు తదితర మాజీ మంత్రుల ఇళ్లమీద జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఇందుకు పి.సి.సి. సంజాయిషీ ఇవ్వాలని తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు పలువురు మాజీ మంత్రులు డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో నేడు శ్రీ జె.వెంకటరావు ప్రచారకార్యాన్ని విద్యుక్తధర్మ శ్రేష్ఠారని, అతర్గాత యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, పత్రికా ఫోటోగ్రాఫర్లకు ఫోన్‌చేసి నేరుగా అక్కడినుండి వచ్చి దాడిచేసినట్లు విలేకరుల

(మిగతా 2వ పేజీలో)

ధ్వంసమైన గజపతి కారు

ఆయన ఇంటితోపాటు పలువురు శాసనసభ్యులు, మాజీమంత్రులు ఇళ్ళపై యువజన కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం నాడు దాడిచేసి బీభత్సం సృష్టించారు. ఎర్రమంజిల్ కాలనీలోని వీరి ఇళ్ళపై సుమారు 200మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మధ్యాహ్నం 2.30గంటల తర్వాత హఠాత్తుగా దాడిచేసి, ఇళ్ళ కిటికీల అద్దాలను, తలుపులను పగలగొట్టారు. శ్రీ అశోకగజపతిరాజు తదితరులు రాజేశంగౌడ్, దామోదర్‌రెడ్డి, నర్సింహులు, శ్రీమతి ప్రతిభాభారతి కార్పొరేటర్ల తలుపులను పగులగొట్టి, కిటికీలను ధ్వంసంచేశారు. లోనికి చొరబడి ఫర్నీచర్‌ను విరగ్గొట్టారు. వారి క్వార్టర్లకు క్రిందిభాగాన వుంటున్న కరీంనగర్ జిల్లా బుగ్గారం తెలుగుదేశం శాసనసభ్యుడు శ్రీ షికారి విశ్వనాథం కాలర్‌పట్టుకొని బయటికి లాగటానికి ప్రయత్నించారు. అనంతరం అశోకగజపతి ఇంటి పైఅంతస్తులోవుంటున్న విద్యాశాఖ మాజీమంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి ఇంటిపైకూడా రాళ్ళు రువ్వారు. శ్రీ ఇంద్రారెడ్డిని కలవటానికివచ్చిన శ్రీ సాదిక్ పాషా అనేవిద్యార్థిని తీవ్రంగా కొట్టడంతో అతను స్పృహతప్పిపోయాడు. అనంతరం ప్రక్కనేవున్న మాజీమంత్రులు శ్రీ రాజేశంగౌడ్, శ్రీమతి ప్రతిభాభారతి క్వార్టర్ల తలుపులను పగులగొట్టి, కిటికీలను ధ్వంసంచేశారు. లోనికి చొరబడి ఫర్నీచర్‌ను విరగ్గొట్టారు. వారి క్వార్టర్లకు క్రిందిభాగాన వుంటున్న కరీంనగర్ జిల్లా బుగ్గారం తెలుగుదేశం శాసనసభ్యుడు శ్రీ షికారి విశ్వనాథం కాలర్‌పట్టుకొని బయటికి లాగటానికి ప్రయత్నించగా ఆయన షర్టు చినిగిపోయింది. అతికష్టంమీద తలుపులుపెట్టి వారిబారినుండి తప్పించుకొన్నారు. అక్కడేవుంటున్న మాజీమంత్రి శ్రీ పుష్పరాజ్ ఇంటి కిటికీ అద్దాలనుసైతం పగులగొట్టారు. ఈ విధ్వంసకాండను 10-15 నిమిషాల్లో పూర్తికానిచ్చారు. సంగతి తెలుసుకున్న వంజాగుట్ట పోలీసులు హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకొని అక్కడేవున్న 51మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలను నిర్బంధించారు.

మాజీమంత్రుల ఇళ్లపై రాళ్లు

పోలీసు లాఠీచార్జీలో గాయపడిన యూత్ కాంగ్రెస్ కార్యకర్త

ప్రజాస్వామ్యవిచ్ఛిన్నానికికుట్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 14:

దాదాపు ఎన్నికలలో రక్తపాతం సృష్టించాలని ప్రయత్నాలు తీవ్రంగా జరుగుతున్నాయనీ, ఒకరకంగా తమదైన శైలిలో కుట్రలు పన్నుతున్నాయనీ, వీటివెనుక కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అప్రమత్తులై ఉండాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు హెచ్చరించారు.

ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు స్వార్థ రాజకీయపార్టీలు తమ సంకుచిత భావంతో పన్నుతున్న కుట్రలను కాంగ్రెస్‌వారు అప్రమత్తతతో వ్యవహరించి వారి ఎత్తులను తిప్పికొట్టాలని శ్రీ వెంగళరావు సూచించారు.

కాంగ్రెస్ పార్టీ రాజకీయ శిక్షణానంద్ వారు ఎన్నికల ప్రచారంకోసం తాజాగా రూపొందించిన ఆడియో, వీడియో కాసెట్లను కేంద్రమంత్రి శనివారం విడుదలచేశారు. ఆ సందర్భంగా ఏర్పాటైన ఒక సభలో ఆయన మాట్లాడారు.

రక్తపాతంకోసం మతతత్వపార్టీలు పొంచిఉన్నాయి

1947 సంవత్సరంలో దేశవిభజన కోసం రక్తపాతంసృష్టించిన విధంగానే నేడు శ్రీరామ శిలాపూజ పేరుతో భారతీయ జనతాపార్టీ, ఆర్.ఎస్.ఎస., విశ్వ హిందూపరిషత్ [illegible] మతతత్వశక్తులు రానున్న కాలంలో దేశాన్ని మరింత గందరగోళ పరిస్థితులలోకి నెట్టివేయాలని, రక్తపాతం సృష్టించాలని కుట్రలు పన్నడం అత్యంత దురదృష్టకరమైన విషయమని కేంద్రమంత్రి విచారం వ్యక్తంచేశారు.

మనదేశం సర్వమతాలవారిది, అన్ని కులాలవారిదీనని, దీనికోసం పూజ్యబాపూజీ తన సర్వస్వం త్యాగంచేశారని, అలాంటి మహనీయుని కలలను నేడు కాంగ్రెస్‌వాదులంతా నిజంచేయాలని ఆయన కోరారు.

కటౌట్లు, కాసెట్లు, డైలాగ్స్

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాకనే కటౌట్లు, కాసెట్లు, డైలాగ్స్‌లతో ఎన్టీరామారావు రాజ్యం ప్రారంభమైందనీ, కాంగ్రెస్‌వారిని అక్షేపంగా తిట్టడంగూడా ఆయనగారితోనే మొదలైందని శ్రీ వెంగళరావు విమర్శించారు.

"ఎన్టీరామారావు మీటింగులలో ఉండేవి కటౌట్లు, కాసెట్లు, డైలాగ్స్ తప్ప మరేమీలేవు...ఉండవు...అందుకు మనం కూడా ఇకపై ఇలాగే కాసెట్లతో, డైలాగ్స్‌తో, కటౌట్స్‌తో వాళ్ళను తిప్పికొట్టాలి" అని శ్రీ వెంగళరావు అన్నారు. ఆయన 'వ్యవహారం అంతా పోట్టి డైలాగ్స్ కొట్టడమే' అని ఆయన విమర్శించారు.

ఎన్.టి.ఆర్.స్థాయిఎంత?

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని పట్టుకుని నోటికి ఇష్టమొచ్చిన విధంగా 'కుంకుంక' అని ఒకసారి, 'నక్షత్రకుడ'ని మరోసారి తిట్టిన శ్రీ ఎన్.టి.ఆర్ స్థాయి ఎంత అని శ్రీ జలగం ప్రశ్నించారు. ప్రధానిని విమర్శించేంత స్థాయి ఆయనకు ఉందా? అసలు ఆయనకు విమర్శించే నైతిక హక్కుఉందా? "నువ్వు నేరాలు చేశావు అని హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుచెప్పినా లెక్కచెయ్యవు, నీవు శ్రీ రాజీవ్‌గాంధీని రాజీనామా చేయమంటావా" అంటూ శ్రీ వెంగళరావు ఎన్.టి.ఆర్‌పై విరుచుకుపడ్డారు. తెల్లవారితే ఆయన ఎన్ని వాగ్దానాలుచేస్తాడో ఆయనకే తెలియదు అని శ్రీ జలగం అన్నారు.

పార్లమెంటులోని ఉభయసభలు వాయిదాపడ్డాయనీ, దేశంలో రానున్న రోజులు అతిక్లిష్టంగా ఉంటాయని తెలుస్తోందనీ శ్రీ రావు చెప్పారు.

'హిందూ' 'ఈనాడు'లా జనవారపత్రికలోంది

నూరు సంవత్సరాల సుదీర్ఘమైన, స్వచ్ఛమైన చరిత్రగల హిందూపత్రిక ఇటీవలికాలంలో తన సాంప్రదాయాలకు విరుద్ధంగా పనిచేస్తోందనీ, "ఈనాడు" పత్రికలా తయారైందనీ శ్రీ జలగం విమర్శించారు. శ్రీ కస్తూరి కుటుంబంతనకు బాగా తెలుసునని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో హిందూ పత్రికను తన చేతులతోనే ప్రారంభించినట్లు, శ్రీ కస్తూరి (ఎడిటర్) ఎంతో ఉత్తములనీ చెప్పారు. కాగా హిందూ అసోసియేట్ ఎడిటర్ శ్రీ రామ్ బోఫోర్స్ వివాదానికి సంబంధించిన కొన్ని పత్రాలను హైదరాబాద్‌లోని ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఈనాడు పత్రికలకే ఇచ్చారనీ, వారికి డబ్బాకొట్టి కేంద్రప్రభుత్వాన్ని తిట్టడమే కార్యక్రమంగా పెట్టుకున్న పేపర్లకు ఆయన ఇచ్చారనీ, ఆంధ్రపత్రిక, ఉదయం, దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి పత్రికలకు ఎందుకు పంచలేదని శ్రీ వెంగళరావు ప్రశ్నిం

(మిగతా 7వ పేజీలో)

కార్లు ఫర్నీచర్ ధ్వంసం

కీల అద్దాలను, తలుపులను పగలగొట్టారు. శ్రీ అశోకగజపతిరాజుకుచెందిన పార్టీ కారును, మాజీమంత్రులు శ్రీ ఎం. నర్సింహులు, శ్రీ దామోదర్ రెడ్డిలకార్లను ధ్వంసంచేసి తీవ్రంగా నష్టం కల్గించారు. ఈ దాడిజరిగినప్పుడు అశోకగజపతిరాజు ఇంటివద్ద ఒక గార్డుమాత్రమే ఉన్నాడు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన ఇంట్లో సామానులను చిందరవందరచేసి, తలుపులు విరగ్గొట్టారు.

దేశభక్తులైతే మాతోచేరండి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 14:

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ 5ఏళ్ళ అవినీతి పాలనను సమర్థించి దేశద్రోహులుగా మిగిలిపోతారో, దేశరక్షణకు కంకణం కట్టుకుని నూరు సంవత్సరాల చరిత్రగల కాంగ్రెస్ (ఐ)ను పరిరక్షించుకోవడానికి దేశభక్తులుగా వుండి, రాజీవ్ అవినీతిపాలనకు వ్యతిరేకంగా పోరాడతారో తేల్చుకోవాలని కాంగ్రెస్ (ఐ) నాయకులకు తెలుగుదేశంపార్టీ విధానపరిషత్ సభ్యుడు, నేషనల్ ఫ్రంట్ రైతువిభాగం కన్వీనర్ శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. అశోకగజపతిరాజు పిలుపునిచ్చారు.

శనివారంనాడు వారు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ దేశభద్రతకు ముప్పు వాటిల్లేవిధంగా వ్యవహరిస్తున్న ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని ఎదుర్కోవలసిన బాధ్యత కాంగ్రెస్ (ఐ) పార్టీవారిపైవున్నదని, ఇందుకోసం వారు కాంగ్రెస్ (ఐ)పార్టీలో తిరుగుబాటు తీసుకురావాలని, ప్రతిపక్షాలు రాజీవ్‌పాలనకు వ్యతిరేకంగా చేస్తున్న ఉద్యమంలో చేతులుకలపాలని విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెస్ పార్టీ దేశస్వాతంత్ర్యంకోసం పోరాడినపార్టీ అనీ, ఇప్పుడు మళ్ళీ దేశస్వాతంత్ర్య పరిరక్షణకోసం ప్రతిపక్షాలు జరుపుతున్న ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుకూడా చేతులుకలపాలని వారు విజ్ఞప్తిచేశారు.

దేశస్వాతంత్ర్యంనవచ్చినప్పటినుంచి ఎప్పుడు జరగనివిధంగా ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అవినీతి కుంభకోణాలలో ఇరుక్కుపోయి దేశభద్రతకు భంగంవాటిల్లేవిధంగా వ్యవహరిస్తున్నారని, కాంగ్రెస్ (ఐ)లో మంచి వారువుంటే ఈ విషయంలో స్పందించాలని వారు అన్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అవినీతి పాలనకు, ఆయన అనుసరిస్తున్న దేశభద్రతకు ప్రమాదంకల్గించే విధానాలకు వ్యతిరేకంగా రాజకీయపార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్న ఉద్యమంలో సమాజంలోని మేధావులు, రైతులు, రైతుకూలీలు, పాత్రికేయులు, అన్నివర్గాలప్రజలను భాగస్వాములుగా చేయడానికి కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని, రెండు, మూడు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రకటిస్తామని వారు తెలిపారు.

పార్టీకంటే దేశం ప్రధానమైనదని, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అవినీతికంటే దేశభద్రత, సమైక్యతలు ముఖ్యమైనవని, ఈ విషయంలో కాంగ్రెస్ (ఐ) నాయకులు స్పందించకపోతే చరిత్రహీ

(మిగతా 2వ పేజీలో)

నక్సలైట్లచేతిలో ఒకని మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 14:

వరంగల్ జిల్లా షార్వాపూర్ గ్రామంలో పీపుల్స్‌వార్ గ్రూప్‌కుచెందిన తీవ్రవాదులు శ్రీ జి. సోమయ్య (57) అనేవ్యక్తిని శనివారం ఉదయం కాల్చిచంపారు.

పోలీసుల కథనంప్రకారం శ్రీ జి. సోమయ్య పోలీసు ఇన్‌ఫార్మర్‌గా పని చేస్తున్నాడన్న ఆరోపణతో తీవ్రవాదులు ఈ హత్యచేసినట్టు తెలిపారు.

గత సంవత్సరం అదే గ్రామంలో పీపుల్స్‌వార్ గ్రూప్‌కుచెందిన ఒకదళం నాయకుడు భార్య శ్రీమతి పుల్లమ్మ పోలీసు ఎన్‌కౌంటర్ మరణించిందని, ఎన్‌కౌంటర్ జరగడంలో శ్రీ సోమయ్య హస్తంవుందని తీవ్రవాదులు గ్రహించి ఈ కాల్పులు జరిపినట్టు పోలీసులు తెలిపారు.

రామాలయ శిలాపూజ ఆగదు

అలహాబాద్, అక్టోబర్ 14:

అయోధ్యలో నవంబర్ 9న రామజన్మభూమి ఆలయ శంకుస్థాపన జరిగి తీరుతుందని, శంకుస్థాపన కార్యక్రమంలో ఎలాంటి మార్పువుండదని విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్‌సింఘాల్ స్పష్టంచేశారు.

ఆలయ శంకుస్థాపన సందర్భంగా మసీదును నేలమట్టంచేయటం జరగదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

నెహ్రూకప్ నేడే!

హైదరాబాద్, అక్టోబర్ 14 :

క్రికెట్ అదే దేశాల్లో ఇప్పటివరకూ నిర్వహిస్తున్న మూడు ప్రపంచ కప్ ఛాంపియన్ షిప్‌లతో పోటీపడే విధంగా ఆరు దేశాల నెహ్రూ కప్ టోర్నమెంట్ ఆదివారంనాడు ప్రారంభమవుతోంది.



క్రికెట్ రంగంలో ప్రపంచ పోటీల రిలయన్స్ కప్‌ను మనదేశం నిర్వహించి రెండేళ్లయినా పూర్తితాళముందే ఎమ్.-ఆర్.ఎఫ్. నిర్వహిస్తున్న నెహ్రూకప్ మొదలవబోతుంది.

ఆదివారం నాడు ఫిరోజ్‌షా కోట్లా మైదానంలో శ్రీలంక, ఇంగ్లాండ్‌ల మధ్య జరగబోయే మొదటి పోటీతో ముందు రాష్ట్రపతి ఆర్. వెంకట్రామన్ ఛాంపియన్ షిప్‌ను ప్రారంభిస్తారు.

ఒక్కొక్క పోటీలో 50 పరిమిత ఓవర్లు ఉండే పోటీ ఉదయం తొమ్మిది గంటలకు మొదలవుతుంది. ఈ పోటీలలో పాల్గొంటున్న ఆరుదేశాలలో పరిమిత ఓవర్ల క్రికెట్ పోటీలన్నింటిలో వెస్టిండీస్ జట్టు ఇప్పటివరకూ ఎక్కువ విజయాలను సాధించింది. పరిమిత ఓవర్ల పోటీలలో ఇప్పటి వరకూ వెస్టిండీస్ విజయాల శాతం 74.17 తరువాత 56.56 శాతంతో ఇంగ్లాండ్ రెండవ స్థానంలో ఉంది.

శ్రీలంక జట్టు చాలా కాలం తరువాత పరిమిత ఓవర్ల పోటీల్లో పాల్గొంటున్నా ఆ జట్టును తక్కువ అంచనా వేసే అవకాశం లేదు. అలాగే రిలయన్స్-కప్‌విజేత ఆస్ట్రేలియా, పాకిస్తాన్ జట్లు రిలయన్స్ కప్‌లో చూపిన ప్రతిభ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇక భారత్ విషయానికొస్తే, స్వంత దేశంలో ఆడటం, కొత్తనాయకత్వం వల్ల మంచి ఫలితాలు లభించవచ్చని ఆశించవచ్చు.

మా'చేతి'కి మసి అంటలేదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:

బోఫోర్స్ వ్యవహారంలో ఏ కాంగ్రెస్ సభ్యునికికానీ, పార్టీ నాయకత్వానికికానీ ఎలాటి సంబంధమూలేదని ప్రధాని శ్రీ రాజీవ్ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శనివారంనాడు ఆయన రెండు గంటలపాటు ప్రసంగించారు. అందుబాటులో వున్న పత్రికాద్వారా బోఫోర్స్ వ్యవహారంలో కాంగ్రెస్‌పార్టీ, దాని నాయకత్వానికి సంబంధంవుందనే విషయం స్పష్టమవుతుందనే నదంతులు ప్రచారమవుతున్నాయని ఆయన అన్నారు. అయితే ప్రచురితమైన పత్రాలవల్ల అలాటిదేమీ రుజువుకాలేదని శ్రీ రాజీవ్ చెప్పారు.

పార్లమెంటు సమావేశాలకుముందు బోఫోర్స్ విషయంలో పెద్ద ప్రణాళిక వున్నట్లు అభిప్రాయం కలిగించినా పత్రికల్లో ప్రచురితమైన దానిలో సగ ఏమీ కనిపించలేదని ఆయన అన్నారు. ఈ విషయంలో ఎంతో నాటకీయత, పత్రికా సమావేశాలు, ఫోటోస్టాట్ ప్రతుల ప్రచురణ సాగాయని ఆయన అన్నారు. అయితే యీప్రచారంసాగిన విధానాన్ని పరిశీలిస్తే ప్రజలు కేవలం పతాక శీర్షికలు చదివి ఫోటోస్టాట్ ప్రతులలో ఏముందో చదవరని యీ ప్రచారకులు భావించినట్లుందని శ్రీ రాజీవ్ వ్యాఖ్యానించారు. అయితే ప్రచురించిన ఫోటోస్టాట్ పత్రాలలోని విషయానికి, శీర్షికలకు సంబంధంలేదని, యిలా ప్రజలను పక్కదోవ పట్టించారని ఆయన విమర్శించారు.

ఈ వ్యవహారంలో వివరాల తోలికి తాను పోడలచలేదని, శుక్రవారంనాడు రాజ్యసభలో ప్రతిక్షేపాలుచేసిన ప్రతివాదాన్ని యిద్దరుమంత్రులు ఖండించారని శ్రీ రాజీవ్ అన్నారు.

గత కొద్దినెలలుగా పత్రికలలో ప్రచురితమైన ప్రతిఅంశం బోఫోర్స్ తుపాకుల నాణ్యత విషయంలో ఎలాటి సందేహాన్ని వ్యక్తంచేయలేదనికూడా ఆయన అన్నారు. అందుబాటులో వున్నవాటిలో యిదే శ్రేష్ఠమైనదని స్పష్టంగా నిరూపితమైనదని ఆయన అన్నారు.

బోఫోర్స్‌పై రాజీవ్

ఈ వివాదం ప్రారంభమైన నాటినుండీ ప్రభుత్వం తగిన తక్షణ చర్యలను చేపట్టిందని, నిజానికి డిమాండ్ చేసిన దానికన్నా ఎక్కువ పనిచేసిందని శ్రీ రాజీవ్ అన్నారు. ఏదిఏమైనా ప్రభుత్వం చట్టబద్ధంగా వ్యవహరించవలసివుంటుందనే అంశాన్ని గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. "సాక్ష్యాలను చట్టబద్ధమైన విధానంలో సేకరించాలి. చట్టాన్ని ఉల్లంఘించి చేసేపనులు ఆశించిన ఫలితాలను యివ్వజాలవు" అని ఆయన చెప్పారు.

బోఫోర్స్ వ్యవహారంలో నిజంగా ఏమి జరిగిందో తెలుసుకోవటానికి ప్రభుత్వం తన ప్రయత్నాలను, దర్యాప్తును కొనసాగిస్తుందని శ్రీ రాజీవ్ పునరుద్ఘాటించారు.

ప్రజలకు నివేదిస్తాం

పంచాయతీరాజ్, స్థానికసంస్థల రాజ్యాంగ సవరణ బిల్లులకు ప్రతిక్షేపాలు వ్యతిరేకంగా ఓటుచేసిన విషయాన్ని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) తమ కనుకూలంగా ఉపయోగించుకుని ప్రజలమద్దతు పెరుతుందని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు.

ఈ రెండు బిల్లులకు ప్రతిక్షేపంచూపిన వ్యతిరేకతవల్ల, అవినీతిని నిర్మూలించి పనితనాన్ని పెంచి సమాజంలోని బలహీన, పేదవర్గాలకు అభివృద్ధి ఫలితాలను అందించే ఉద్దేశ్యంవారికిలేనట్లు వెల్లడవుతోందని ప్రధాని అన్నారు.

కాంగ్రెస్ (ఐ) పార్లమెంటు సభ్యుల సమావేశంలో శనివారంనాడు ప్రసంగిస్తూ ప్రధాని వైవిధంగా వ్యాఖ్యానించారు.

శిలాపూజకుఅనుమతి కేంద్రం రాజకీయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:

కేంద్రప్రభుత్వం రామశిలాపూజ ఊరేగింపులను నిషేధించకుండా వాటివల్ల ఉత్పన్నమయ్యే మత విద్వేషాలను రానున్న ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాలకు వాడుకో మాస్తున్నదని "ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్" (ఐ.యు.ఎం.ఎల్) ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.ఎ. లతీఫ్ ఆరోపించారు.

రామశిలాపూజా ప్రదర్శనలకు కేవలం క్రమబద్ధంచేస్తామని కేంద్ర హోంమంత్రి రాజ్యసభలోచేసిన ప్రకటనకు స్పందిస్తూ శ్రీ లతీఫ్ దేశంలోని రెండులక్షల ప్రదేశాలనుంచి "పవిత్ర ఇటుకు"లను ఆయోధ్యకు చేరవేయటాన్ని అనుమతించటాన్ని విమర్శించారు.

సీనియర్ జర్నలిస్టు జి.రామారావు అస్తమయం



(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 14: సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ మాజీ ప్రధానకార్యదర్శి శ్రీ గుడ్లవల్లేరు రామారావు శనివారం ఉదయం ఆయన నివాసగృహంలో కన్నుమూశారు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు. ఆయనకు అయిదుగురు కుమారులు, ఒక కూతురు, భార్య ఉన్నారు.

శ్రీ రామారావు ఆంధ్రజ్యోతిలో హైదరాబాద్ బ్యూరో చీఫ్‌గా 20 సంవత్సరాలపాటు పనిచేశారు. ప్రీ ప్రెస్ జర్నల్, డైలీన్యూస్, డక్కన్‌క్రానికల్, బ్లిట్జ్ పత్రికలకు విలేకరిగా పనిచేశారు. శ్రీ రామారావు కృష్ణాజిల్లావాసి.

శ్రీ రామారావు జర్నలిజం వృత్తిలో నిష్ణాతుడిగా పేరొందిన శ్రీ కోటం రాజు రామారావు సంపాదకత్వంలో వెలువడే 'ఇండియన్ రిపబ్లిక్' పత్రికలో ఉపసంపాదకుడిగా పనిచేశారు. అంతకుముందు విజయవాడ నుండి వెలువడే 'జన్మభూమి' పత్రికకు విలేకరిగా పనిచేశారు. శ్రీ రామారావు ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగంలో కూడా పనిచేశారు. శ్రీ రామారావు రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ వ్యవస్థాపకుల్లో ఒకరు.

శ్రీ రామారావు భారతవర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రాంతీయ కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఈయన పలు దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారు. ఈయన మరణం పత్రికా రంగంలో తీరనిలోటుగా పేర్కొనవచ్చు.

ఏ.పి.యు.డబ్ల్యు.జె.సంతాపం

రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామారావు మృతిపట్ల ఎ.పి.యు.డబ్ల్యు.జె. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. శ్రీనివాసరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

ఉదయం ఆయన స్వగృహానికివెళ్ళి మృతదేహంపై పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీ రామారావు మరణంతో రాష్ట్రంలోని జర్నలిస్టులు ఓ సీనియర్ సహచరుణ్ణి కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. శ్రీ రామారావు మృతిపట్ల పలువురు జర్నలిస్టులు తమ సంతాపాన్ని వ్యక్తపరిచారు.

మొయినుద్దౌలా కప్ విజేతలైన ఎస్.బి.ఐ. జట్టు

మొయినుద్దౌలాఎస్.బి.ఐ.వశం

(ఆంధ్రపత్రిక క్రీడా ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14: శనివారంనాడు నగరంలోని జింఖానా మైదానంలో జరుగుతున్న ఎం.ఆర్.ఎఫ్. మొయినుద్దౌలా గోల్డ్‌కప్ క్రికెట్ ఛాంపియన్ షిప్‌ను ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జట్టు వరుసగా రెండవసారి విజయం సాధించింది. విజయానికి 367 పరుగులు సాధించవలసిన హైదరాబాద్ జట్టు 88.1 ఓవర్లలో 318 పరుగులకు ఆలౌట్ అయింది. హైదరాబాద్ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ జాకిర్‌హుసేన్ అత్యద్భుతంగా ఆడి సెంచరీ సాధించడం ఈనాటి ఆటలో విశేషం.

ఈరోజు ఉదయం బ్యాటింగ్ ప్రారంభించిన హైదరాబాద్ జట్టు మూడవ ఓవరులోనే తమ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ జయకుమార్‌ని పోగొట్టుకుంది. సెమీఫైనల్స్ చక్కగా ఆడి డబుల్ సెంచరీ సాధించి, ఫైనల్స్ మొదటి ఇన్నింగ్స్‌లో 94 పరుగులు చేసి, కొద్దిలోసెంచరీ సాధించలేకపోయిన జయకుమార్ ఈసారి కేవలం ఆరుపరుగులకే రోజర్‌బిన్నీ బౌలింగ్‌లో గల్లీలో ఫీల్డింగ్ చేస్తున్న ఖాలిద్ అబ్దుల్ ఖయ్యూమ్‌కి క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. మరో ఓపెనర్ స్వరూప్ కూడా 5 పరుగులకే ఆర్.పి. సింగ్ బౌలింగ్‌లో వెనుదిరగడంతో హైదరాబాద్ కష్టాలలో పడింది. అయితే తరువాత బ్యాటింగ్‌కు వచ్చిన ఎమ్.వి. శ్రీధర్, వివేక్ జయసింహా ఇద్దరూ చక్కగా బ్యాటింగ్ చేశారు. వీరిద్దరూ మూడవ వికెట్ భాగస్వామ్యానికి 49 పరుగులు సాధించారు. కాని రోజర్ బిన్నీ బౌలింగ్‌లో శ్రీధర్ బౌల్డ్ అవడంతో హైదరాబాద్ ఆశలు సన్నగిల్లాయి. శ్రీధర్ మొత్తం 65 నిముషాలలో 6 బౌండరీలతో 36 పరుగులు చేసి అవుటయ్యారు. తరువాత కొద్దిసేపటికే వివేక్ జయసింహా రఘురామ్ భట్ బౌలింగ్‌లో ఎల్.బి.డబ్ల్యూ అయ్యాడు. అయితే వీరిస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన జాకీర్ హుసేన్, ఎత్‌షామ్‌లు ఇద్దరూ చక్కగా ఆడారు. వీరిద్దరూ 6వ వికెట్ భాగస్వామ్యానికి 83 పరుగులు కేవలం 81 నిముషాలలో సాధించారు. ఎత్‌షామ్ 35 పరుగులకు అవుటయ్యాడు. మరో ప్రక్క జాకీర్ ధాటిగా ఆడుతూ అతి చక్కని డ్రైవ్‌లతో, ఫుల్‌షాట్‌లతో విజృంభించి 204 నిముషాలలో, 174 బంతులలో, 7 బౌండరీలతో సెంచరీ సాధించాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నప్పటికీ మరోవైపు జాకీర్ నిలదొక్కుని చక్కగా ఆడాడు. శివలాల్ 14 పరుగులు, రాజేష్ 4 పరుగులు, ఆర్. శ్రీధర్ 3 పరుగులు చేయగా జాకీర్ మొత్తం 263 నిముషాలలో, 213 బంతులతో, 13 బౌండరీలు ఒక సిక్సర్‌తో 154 పరుగులు చేసి ప్రకాశ్ బౌలింగ్‌లో చివరగా అవుటయ్యాడు. స్టేట్ బ్యాంక్ బౌలర్ రఘురామ్ భట్ 92 పరుగులకు 5 వికెట్లు సాధించాడు.

ముఖ్య అతిథి శ్రీ జె.డి. ఖురేషి స్టేట్‌బ్యాంక్ కెప్టెన్ రోజర్ బిన్నీతో, హైదరాబాద్ కెప్టెన్ శివలాల్‌కు కప్‌లు బహూకరించారు. "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా"గా బిన్నీ జాకీర్‌లు ఇద్దరూ ఎన్నికయ్యారు.

అనంత్‌నాగ్‌లో లాఠీచార్జి: 25 మందికిగాయాలు

అనంత్‌నాగ్, అక్టోబర్ 14: కావలాకాస్తున్న పోలీసులపై, కొవాసాల పై రాళ్లురువుతున్న కొందరు వ్యక్తులపై శనివారంనాడు పోలీసులు భాష్పవాయువును, లాఠీచార్జిని ప్రయోగించిన సంఘటనలో 25 మందికిపైగా గాయపడ్డారు.

అదివరకు మత్తాన్‌చౌక్, ఖానాబల్ లో ఒక పర్యాటక బృందం బస్సుపై కొందరు యువకులు రాళ్లు విసిరినప్పుడు పదిమంది పర్యాటకులతో సహా 15 మంది గాయపడ్డారు.

మదర్‌థెరిస్సా డిశ్చార్జి

కలకత్తా, అక్టోబర్ 14: మదర్‌థెరిస్సాను శనివారం ఉదయం ఆసుపత్రినుండి డిశ్చార్జిచేశారు.

అయితే ఆమెకనీసం 15రోజుల పాటు తిరగకూడదని సలహాయిచ్చినట్లు డాక్టర్ రాజేన్‌వాట్స్ తెలిపారు.

చెన్నాకుఅసమ్మతిఆహ్వానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 14: ఈనెల 25వ తేదీన తాము ఏర్పాటుచేస్తున్న కాంగ్రెస్‌పార్టీ బలహీనవర్గాల, విధేయుల సదస్సుకు హాజరుకావాలని కోరుతూ పి.సి.సి. ఉపాధ్యక్షులు శ్రీ టి. బాలాగౌడ్, శ్రీ ఎం. మాణిక్‌రావు పి.సి.సి. అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డికి శనివారంనాడు ఆహ్వానం అందజేశారు.

ఈ ఆహ్వానానికి బదులుగా సమావేశానికి హాజరవుతానని డాక్టర్ చెన్నారెడ్డి వారిరువురికి చెప్పలేదు. తాము జపాబు ప్రాయగలమని మాత్రమే శ్రీ రెడ్డిచెప్పారనీ, ఆహ్వానం అందించి వచ్చినతర్వాత శ్రీ మాణిక్‌రావ్, శ్రీ బాలాగౌడ్ విలేఖరులకు తెలిపారు.

డాక్టర్ చెన్నారెడ్డికికూడా ఆహ్వానం అందించాలని అధిష్ఠానవర్గం నాయకులు యిచ్చిన సలహాప్రకారం వారిరువురు ఈ ఆహ్వానం అందించారని తెలిసింది.

పార్టీలోని అన్నివర్గాలవారు సమైక్యంగావుండాలని కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావుచేసిన విజ్ఞప్తిపట్ల రింద అడుగగా, అది తమ చర్చనీయాంశకాదనీ, అందరికీ వర్తిస్తుందనీ వారు చెప్పారు.

శ్రీ వెంగళరావు సీనియర్ నాయకుడనీ, ఆయనచేసిన సూచనను మండ స్పిరిట్‌లో తీసుకుంటున్నామనీ వారు తెలిపారు.

బలహీనవర్గాలవారు స్వాతంత్ర్యానికి ముందు, ఆ తరువాత కాంగ్రెస్‌ను బలపరిచారనీ, భవిష్యత్‌లోకూడా బలపరుస్తారని చెప్పారు. ఈవర్గాల ముద్దతు లేకుండా ఎవరూ అధికారంలోకిరాలేరని శ్రీ మాణిక్‌రావు వ్యాఖ్యానించారు.

ఇదిలావుండగా బలహీనవర్గాల నాయకులుమాత్రం తమసమావేశాన్ని విజయవంతంచేయడానికి దమ్రుకుగా పనిచేస్తున్నారు. అఖిలభారత స్థాయిలో కాంగ్రెస్‌కుచెందిన ఎస్.సి, బి.సి నాయకులతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో పలువురు ప్రముఖనాయకులను ఈ సమావేశానికి ఆహ్వానిస్తున్నారు.

ఆదిలాబాద్‌జిల్లాలో 17 నుంచి కర్షకసదస్సులు

(ఆంధ్రపత్రిక రాజకీయ ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 14: అదిలాబాద్ జిల్లాలో అక్టోబర్ 17 నుండి కర్షకసదస్సులు జరుగుతాయని చీఫ్ విప్ శ్రీ కె.వి.నారాయణరావు నేడు పత్రికలవారికి తెలియజేశారు.

17న నిర్మల్ అధికార, అనధికారులతో చర్చలు సాగిస్తారు. 18న బైంస, ఇచ్చోడ, అదిలాబాద్‌లలో జరుగుతాయి. 19న ఉట్నూరు, నిర్మల్‌లో జరుగుతాయి.

కర్షక సదస్సులలో అన్ని పార్టీలకు చెందిన రైతులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కొక్క మండలం నుండి 10 నుండి 20 వేల మంది రైతులు పాల్గొంటారని శ్రీ నారాయణరావు తెలియజేశారు.

సదస్సులో మాజీ కర్షకపరిషత్ చైర్మన్ శ్రీ నారాచంద్రబాబునాయుడు, కర్షకపరిషత్ ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ వెంకట్రావు, రాష్ట్ర సీరికల్చర్ బోర్డు అధ్యక్షుడు శ్రీపి.రాధాకృష్ణ, మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు, కర్షకపరిషత్ బోర్డు సభ్యులు, అదిలాబాద్ జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఇంద్రకరణ్‌రెడ్డి కార్మిక శాఖామంత్రి శ్రీ బి. జనార్దన్, తదితరులు పాల్గొంటారని నారాయణరావు తెలియజేశారు.

కోటీశ్వరులే ఎగ్గొడుతున్నారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 14: బ్యాంకులనుంచి తీసుకున్న రుణాలను ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులను ఎగవేయడంలో కోటీశ్వరులు అరితేరినవారని కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు అన్నారు.

బ్యాంకుల జాతీయకరణ 20వ వార్షికోత్సవాల సందర్భంగా శనివారంనాడు రాష్ట్ర స్థాయి బ్యాంకర్సు కమిటీ ఏర్పాటుచేసిన అభివృద్ధి చైతన్య కార్యక్రమానికి కేంద్రమంత్రి శ్రీ వెంగళరావు ముఖ్య అతిథిగా హాజరై పైవిధంగా అన్నారు.

బ్యాంకులనుంచి తీసుకున్న రుణాలను ఎగవేయాలనే మనస్తత్వం పారిశ్రామిక వేత్తలలోవున్నదని ఆయన అన్నారు.

ఆదాయం పన్నులు చెల్లించకుండా ఎలాగ ఎగవేయాలో సంపన్నవర్గాలవారికి బాగా తెలుసు, రుణాలవడ్డీలను బ్యాంకు అధికారుల సహాయంతో మాఫీ చేయించుకుంటున్న పారిశ్రామికవేత్తలు [illegible] బ్యాంకులనుంచి రుణాలు తీసుకున్న వారు సక్రమంగా చెల్లించకపోతే వారికి రుణాలు తిరిగి ఇవ్వకూడదని ఆయన అన్నారు.

బ్యాంకులనుంచి తీసుకున్న రుణాలను వడ్డీతోసహా సక్రమంగా చెల్లించినట్లయితే బ్యాంకు, బడుగువర్గాలవారికి ఇంకా ఎక్కువగా రుణాలు ఇవ్వడానికి వీలు అవుతుందని, మరిన్ని బ్యాంకు బ్రాంచీలను నెలకొల్పడానికి అవకాశం వుంటుందని ఆయన అన్నారు.

చిన్న పరిశ్రమలకు ఏడాదికి 300కోట్ల రూపాయల రుణసౌకర్యం కల్పించడానికి నేషనల్ ఈక్విటీనిధితో ఒకబ్యాంకును ఏర్పాటుచేస్తున్నామని ఆయన తెలిపారు.

కేంద్రప్రభుత్వం 10కోట్ల రూపాయలు, ఐ.డి.బి.ఐ. 10కోట్ల రూపాయలు చిన్నపరిశ్రమలకు పునరావాసం కల్పించడానికి కేటాయిస్తే కేవలం 7కోట్ల 50లక్షల రూపాయలు మాత్రమే వినియోగించారని ఆయన అన్నారు.

దేశభక్తులైతే మాతోచేరండి!

(1వ పేజీ తరువాయి)

నులుగా మిగిలిపోతారని, నొందిస్తే చరిత్రలో హీరోలుగా లిఖింపబడతారని వారు అన్నారు.

దేశాన్ని కొల్లగొట్టే ప్రతిపక్షం మంటగలిపిన ఔరంగజేబ్, గజనీ, ఘోరీలు అత్యాచారాలు జరిపినట్లు మనం చరిత్రలో చదువుకుంటున్నాం. ఆ విధంగానే ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకూడా మిగిలిపోతారు. అదేపంథాలో నడిచిపోతే కాంగ్రెస్ (ఐ) నాయకులుకూడా ఆ విధంగా మిగిలిపోతారు. కాంగ్రెస్ (ఐ) నాయకులు వారి శ్రేయస్సు, భవిష్యత్తును చూచుకోవాలని వారు సలహాయిచ్చారు.

100సంవత్సరాల చరిత్రగల్గిన కాంగ్రెస్‌పార్టీకి స్వార్థపరత్వం అంటగట్టే పరిస్థితి వచ్చింది. ఒకవ్యక్తి కుటుంబశ్రేయస్సుకోసం కాంగ్రెస్ (ఐ)వారు ఎందుకు పాటుపడాలని వారు ప్రశ్నించారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి డబ్బు పిచ్చిపట్టిందనీ, ఈ డబ్బుపిచ్చికోసం దేశాన్ని తాకట్టుపెడుతున్నాడనీ, ఈ పిచ్చి వ్యామోహంతో దేశభవిష్యత్‌తో ఆడుకుంటున్నాడనీ, దేశాన్ని తాకట్టుపెట్టడం ఆయనకు ఆనందంగావున్నదని శ్రీ చంద్రబాబునాయుడు అన్నారు.

తాత్కాలికమైన పదవులు, అధికారంకోసం దేశాన్ని కాంగ్రెస్ (ఐ) వారు తాకట్టుపెడతారో లేక దేశాన్ని రక్షిస్తారో తెల్సుకోవాలనీ, దేశంలో ప్రతిఒక్కరు ఈ విషయంలో స్పందిస్తున్నారని ఆయన అన్నారు.

దేశాన్ని కాపాడతామని సేవాతత్పరతతో రాజకీయాల్లోకి వచ్చాం. ప్రస్తుతం దేశం కుతకుతలాడుతున్నది. పిచ్చివాని చేతికి రాయి ఇచ్చినవిధంగా ఉంది రాజీవ్ పాలన అని ఆయన వ్యాఖ్యానించారు.

బోఫోర్స్ ఆయుధాల ముడుపుల కుంభకోణాలవల్ల ప్రపంచంలో మనదేశం నీచాతినీచంగా చూడబడుతున్నదనీ, దేశప్రధాని ఇటువంటి తుచ్ఛమైన పనికి తలపడటం తలవంపులుగావున్నదని శ్రీ చంద్రబాబునాయుడు అన్నారు.

మీలో చైతన్యలేదని, ప్రజాస్వామ్యంపేరిట దేశాన్ని తాకట్టుపెడుతున్న వ్యక్తికి బ్రహ్మరథం పడుతున్నారని ప్రపంచదేశాలు అంటున్నాయి. ప్రజాస్వామ్యానికే ముప్పు ఏర్పడింది. 1984లో శ్రీ ఎన్.టి.ఆర్. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోసినప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం దేశవ్యాప్తంగా నిర్వహింపబడింది. ప్రజలే శ్రీ ఎన్.టి.ఆర్. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నిలబెట్టారని శ్రీ చంద్రబాబునాయుడు అన్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ (ఐ)పార్టీని ప్రజలు కూకటివేళ్లతో పీకే పరిస్థితివచ్చిందని ఆయన అన్నారు.

రాజకీయ స్వప్రయోజనాలకు ఉద్దేశించిన రాజీవ్‌నగరపాలిక, పంచాయతీ బిల్లులు రాజ్యసభలో వీగిపోయాయి. రాష్ట్రప్రభుత్వాలు కేంద్రానికి తాబేదారులుకాదు అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ (ఐ) పాలిత రాష్ట్రాలలో స్థానికసంస్థలకు ఎన్నికలులేవు. అయినప్పటికీ పంచాయతీ బిల్లులను ప్రవేశపెట్టారు. రాష్ట్రాల అధికారాలను హరించజేయడానికి కేంద్రప్రభుత్వం తన వనరులను పెంచుకోవడానికి 65సార్లు రాజ్యాంగాన్ని సవరించిందని ఆయన అన్నారు.

కాంగ్రెసేతర రాష్ట్రాలలో స్థానికసంస్థలకు ఎన్నికలు నిర్వహించి, రాష్ట్రప్రభుత్వాలు కేంద్రంనిధులు ఇవ్వకపోయినా స్థానికసంస్థలకు నిధులుయిచ్చారుయని అని ఆయన అన్నారు.

రాజ్యసభలో నగరపాలిక, పంచాయతీ బిల్లులు వీడిపోయినందున ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి రాజీనామా తప్ప వేరే ప్రత్యామ్నాయంలేదనీ, శ్రీ రాజీవ్‌గాంధీ రాజీనామా చేయకపోతే ప్రజలేబుద్ధి చెపుతారని ఆయన అన్నారు.

రామజన్మభూమివివాదంలో ఫ్రంట్ విధానాన్ని ప్రకటిస్తాం

రామజన్మభూమి-బాబ్రిమసీదు వివాదాన్ని రెండుపక్షాలవారు చర్చించి పరిష్కరించుకోవాలని శ్రీ చంద్రబాబునాయుడు అన్నారు.

ఇదిచాలా సున్నితమైన అంశమనీ, సెక్యులర్ పార్టీఅయిన తెలుగుదేశంపార్టీ మత, కులపరమైన వివాదాలను సృష్టించదనీ, ఈ విషయంలో నేషనల్ ఫ్రంట్ తనవిధానాన్ని ప్రకటిస్తుందని ఆయన తెలిపారు.

కాంగ్రెస్‌కార్యకర్తలపై 'దేశం' దాడులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభానికి హాజరవుతున్న సుధాకర్‌రావు అనే కాంగ్రెస్ కార్యకర్తపై తెలుగుదేశం కార్యకర్తలు దాడిచేసి తీవ్రంగా గాయపరిచారని, మాజీ మంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డికి లొంగిపోవాలని బెదిరించారని, పి.సి.సి.(ఐ) అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి చెప్పారు. తెలుగుదేశం పార్టీలో చేరితే 2 లక్షల రూపాయలు ఇస్తామని . కూడా ఆశచూపారని శనివారంనాడు గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

షాబాద్ మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ వారు హత్య చేస్తున్న సంఘటనలు తరుచు జరుగుతున్నామని ఇంతకుముందు శ్రీ శ్రీపతి రెడ్డిని హత్యచేశారని ఆయన అన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఉమావెంకట్రామరెడ్డి ఇటీవల షాబాద్‌కు వెళ్లి కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభించారని చెప్పారు. ఈ కార్యాలయం ఏర్పాటుకు చొరవతీసుకున్న శ్రీ సుదర్శనాచారి హైదరాబాదుకు బస్సులోవస్తుంటే నలుగురు తెలుగుదేశం కార్యకర్తలు మోటారు సైకిళ్ళపై వెంటాడి షాద్‌నగర్ సమీపంలో బస్సును ఆపి తీవ్రంగా కొట్టారని ఆయన వివరించారు.

బస్సులో ప్రయాణీకులు అడ్డం తగలగా ఇది బాంబు ఏదో వస్తువుచూపి బెదిరించారని ఆయన చెప్పారు. షాబాద్ ప్రజలంతా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి నిందితులపై చర్యతీసుకోవాలని పట్టుబడితే సంఘటన జరిగిన స్థలం మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నప్పటికి పోలీసులు సుధాకరాచారిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారని చెప్పారు.

డి.సి.సి. అధ్యక్షురాలు జిల్లా ఎస్.పి.ని కలిస్తే ఈ కేసు దర్యాప్తును మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు చేయాలో తాము చేయాలో అనే ఆదేశాలకోసం చూస్తున్నామని తెలిపారని అన్నారు.

ఇదే విధంగా అల్వాల్ దగ్గర లోతుకంటి గ్రామంలో హరిజనులపై కొందరు వ్యక్తులు దాడిచేసి ఒక హరిజనుడిని తీవ్రంగా గాయపరిచారని ఆయన తెలిపారు.

'లెగసీ' షోరూం 16న ప్రారంభం

హైదరాబాదు, అక్టోబర్ 14: వస్త్రవ్యాపారంలో పేరెన్నికగన్న 'విమల్' ఈ రంగంలో మరో అడుగుముందుకువేసి రెడీమేడ్ దుస్తులను తయారుచేస్తోంది. ఆంధ్రప్రదేశ్ వినియోగదారులకు అందుబాటులో ఉండడానికి వీలుగా అక్టోబరు 16న నగరంలోని అబిడ్స్‌లో షోరూమ్‌ను ప్రారంభిస్తున్నారు. 'లెగసీ' పేరుతో అమ్మకానికి సిద్ధమవుతున్న ఈ వస్త్రాలు అన్ని వయసులవారికి అనువుగా వుంటాయి.

ఇప్పటికే ఈ 'లెగసీ' డ్రెస్‌ల అమ్మకం నిమిత్తం దేశవ్యాప్తంగా 50 షోరూమ్‌లు తెరిచారు.

16, 17 తేదీల్లో హోటల్ సరోవర్‌లో 'లెగసీ' వస్త్రాల ప్రదర్శన కూడా నిర్వహిస్తున్నారు. పురుషులు ధరించే బట్టల్లో ట్రౌజర్‌లు, సాక్సులు, టీ షర్టులు, చూడీదార్‌కుర్తాలు మొదలైన వివిధరకాల వస్త్రాలు లభ్యమవుతాయి. మహిళలు ధరించే వివిధ రకాల వస్త్రాలు కూడా అమ్మకానికి సిద్ధమవుతున్నాయి.

రామశిలాపూజలో కలెక్టర్, ఎస్.పి.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 14: అదిలాబాద్ జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్‌లు అదిలాబాద్‌లో దసరా పండుగనాడు 'రామశిలాపూజా కార్యక్రమం'లో పాల్గొనటమే కాకుండా, పేదికలెక్కి ఉపన్యసించారని, సెక్యులర్ దేశంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇలా మతపరమైన కార్యక్రమాల్లో ప్రసంగించటం దురదృష్టకరమని రాష్ట్ర భారత జాతీయ యువజన సమాఖ్య రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ శ్రీనివాసరావు అన్నారు. నేడిక్కడ పత్రికా విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ ఆదిలాబాద్‌లో దసరా పండుగనాడు ఓ మసీదు ముందు దాదాపు రెండు గంటలపాటు ఊరేగింపును ఆపి రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించటాన్ని ఆయన నిరసించారు.

ఇలా జరుగుతున్నా పోలీసులు చూస్తూ ఊరుకున్నారని ఆయన ఆరోపించారు.

దేశవ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న రామజన్మభూమి సమస్యపై ఈ నెల 27వ తేదీనుండి మిర్యాలగూడాలో జరిగే 6వ రాష్ట్ర మహాసభల్లో చర్చిస్తామని శ్రీ శ్రీనివాసరావు చెప్పారు. దీనికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజనులను సమీకరిస్తామని ఆయన చెప్పారు.

'దేశం' దాడిపై ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14: షాబాద్ సమీపంలో కాంగ్రెస్ కార్యకర్త సుధాకరాచారిపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేసిన దాడిని పి.సి.సి. ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి శ్రీ మాణిక్‌రావు తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం పార్టీ పాయింట్లో రంగారెడ్డి జిల్లాలో అరాచకాలు పెరిగిపోతున్నాయని, ఈ కేసులో నిందితులను పట్టుకోవాలని ఆయన కోరారు.

శిలాపూజపై నోరువిప్పండి: చెన్నా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14: జవహర్ రోజ్‌గార్ యోజన బిల్లు, నగరపాలక సంస్థల యోజన బిల్లులను రాజ్యసభలో ప్రతిక్షాలు ప్రతిఘటించడం దురదృష్టకరమని పి.సి.సి. అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ఇందువల్ల గ్రామీణ ప్రజలకు పట్టణ పేదలకు ఉపయోగపడే బిల్లులు పోగొట్టుకోయాయని శనివారం నాడువిలేకరులతో ఆయన అన్నారు.

ఫలితంగా వారికి చెందవలసిన ఆర్థిక వనరుల సౌకర్యాలకు ఆటంకం ఏర్పడిందని చెప్పారు. ఈ సంస్థలద్వారా ప్రజాస్వామ్య యంత్రాంగం బలపడకుండా ప్రతిక్షాలు అమాయక కల్పించాయని ఆయన విమర్శించారు.

అయితే వారి ప్రయత్నాలు సాగవని, ఈ సంస్థలు బలపడకతప్పదని ఆయన అన్నారు. ఈ పద్నాలవల్ల ఇటీవల కాలంలో ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సాహాన్ని ప్రదర్శించారని, ఈ ఆసక్తిని మరింత ముందుకు తీసుకొని పోయే వాతావరణం వస్తుందని ఆయన చెప్పారు.

రామజన్మభూమిపై 'దేశం'వైఖరిప్రకటించారి

రామజన్మభూమి విషయంలో తెలుగుదేశం వైఖరి ఏమిటో స్పష్టం చేయడం తప్పనిసరి, అవశ్యకత అని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

నవంబరులో అయోధ్యలో శంకుస్థాపన చేస్తామని అంటునందువల్ల శ్రీ రామారావు చెప్పినట్లు ఈ సమస్యను ఎన్నికల తరువాతకు వాయిదా వేయడం కుదరదని ఆయన అన్నారు.

తెలుగుదేశం పార్టీకి బి.జె.పి.తో మిత్రత్వం ఉన్నందువల్ల ఈ సమస్యపై ఆపార్టీ వైఖరి వెంటనే స్పష్టం కావాలని చెప్పారు. గ్రామాలలో రామశిలాపూజ జరుగుతున్నందువల్ల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనలా వద్దా ఆపార్టీ చెప్పాలని అన్నారు. ఈ పూజలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సెక్యులరిజానికి మనదేశం కట్టుబడి ఉందని అందరు ఆసిద్ధాంతాన్ని అంగీకరించారని చెప్పారు. రామశిలాపూజాల్లో పాల్గొనకూడదని తాము నిరంకుశ ఆదేశాలు ఇచ్చామని బి.జె.పి. సభ్యుడు (నరేంద్ర) చెప్పడం వాస్తవంకాదని ప్రజాస్వామ్యం, పట్ల బాధ్యతతో, మతవైషమ్యాలకు తావుకాకుండా త్యాగం చేశామని ఆయన తెలిపారు.

19న ఎ.ఐ.టి.యు.సి. ధర్నా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 14: 'రామజన్మభూమి' వివాదం దేశసమగ్రతకే హానికలిగించేదిగా తయారైనదృష్ట్యా ఈనెల 19న రాష్ట్ర వ్యాప్తంగా తమ కార్మికసంస్థలన్ని రెవెన్యూ కార్యాలయాలముందు 'ధర్నా' కార్యక్రమాన్ని చేపడుతుందని. ఎ.ఐ.టి.యు.సి. రాష్ట్ర మండలి కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన పత్రికా ప్రతినిధులతో పైవిధంగా అన్నారు.

మతసామరస్యం కోసమేకాక లాకౌట్ కంపెనీలకు తెరిచేందుకు, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారంకోసం కూడా తాము ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. 1987 వరకు రాష్ట్రంలో 14,064 చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూయబడ్డాయని రాష్ట్రప్రభుత్వం మూసివేసిన, లాకౌట్ కంపెనీలను వెంటనే పునరుద్ధరించాని ఆయన కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల సంఖ్యను మాత్రమే పెంచుతుంది తప్ప, వాటి ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏ మాత్రం పట్టించుకోకపోవటంవల్ల ఉత్పత్తులు తగ్గుతున్నాయని ఆయన విమర్శించారు.

వాళ్లసొమ్ము వాళ్లఇష్టం

మద్రాస్, అక్టోబర్ 14: బోఫోర్స్ సంస్థ కొందరికి కమీషన్లు చెల్లిస్తే మనతలలు బద్దలుకొట్టుకోవలసిన అవసరంలేదని కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి శ్రీ జనార్దన్‌పూజారి వ్యాఖ్యానించారు.

"అది వాళ్లసొమ్ము, దానిగురించి అడగటానికి మనమెవర్లం?" అనికూడా ఆయన ప్రశ్నించారు.

"ఇంగ్లాండ్‌లోనో, అమెరికాలోనోవున్న భారతీయుడికి కమీషన్లు ముట్టాయనే అనుకుందాం. మనకి విదేశీ మారకద్రవ్యం లభించినందుకు ఆనందించాలి" అని ఆయన అన్నారు.

మద్రాసులో శనివారంనాడు విలేఖరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలుచేశార

దక్షిణ మధ్యరైల్వే

నం.5/P.594/Recruitment/Vol. II

డివిజనల్ ఆఫీస్,
పర్సనల్ బ్రాంచి, హుబ్లీ
తేది: 28.9.89

ఎంప్లాయ్‌మెంట్ నోటీసు నం.1/Rly.School/1989

దక్షిణ మధ్యరైల్వేపైగల ఈక్రింద చూపిన ఉద్యోగాలకు అండమాన్, నికోబార్ మరియు లక్షద్వీపాల నివాసులుకాకుండా ఇతర నివాసులనుండి 6-11-89నాడు సా. 5-30గం.లవరకు మరియు అండమాన్, నికోబార్ మరియు లక్షద్వీపాల్లో నివసించే వారినుండి 21-11-89నాటికి దరఖాస్తులు ఈక్రింద తెలిపిన, నమూనాలో కోరబడుచున్నవి.

క్యాటక్యా. టగిరి & గిరి స్కేలు నెం.		నియామకం తరువాత తొలిరాబడులు	ఖాళీలసంఖ్య ఎస్.సి	ఎస్.టి	ఎక్స్‌ఎస్	ఓసి	మొత్తం	విద్యార్హతలు
1.	అసిస్టెంట్ టీచర్ (ఇంగ్లీషు మీడియం) రు.1200-2040 (ఆర్‌ఎస్‌ఆర్‌పి)	రు.1,200/- మరియు అలవెన్సులు	-	01	01	01	03 (మూడు)	ట్రయిన్‌డ్ మెట్రిక్యులేషన్ లేదా ఇంగ్లీషుమీడియంలో తత్సమాన మైనది అనగా మెట్రిక్యులేషన్ లేదా టీచర్ ట్రైయినింగ్ హయ్యర్ గ్రేడ్‌లో తత్సమానమైనది లేదా రెండింటిలో ఇంగ్లీషు మీడియంలో తత్సమానమైనది.
2.	అసిస్టెంట్ టీచర్ (హిందీ) రు.1200-2040 (ఆర్‌ఎస్‌ఆర్‌పి) స్కేలులో ఇంగ్లీషు మీడియంస్కూలునకు	రు. 1,200/- మరియు అలవెన్సులు	01	-	-	-	01 (ఒకటి)	మెట్రిక్యులేషన్ హిందీలోపండిట్ ట్రైనింగ్‌తో తత్సమానమైనది
3.	అసిస్టెంట్ టీచర్ (తెలుగు) రు.1200-2040 (ఆర్‌ఎస్‌ఆర్‌పి) స్కేలులో	రు. 1,200/- మరియు అలవెన్సులు	01	-	-	01	02 (రెండు)	ట్రైన్‌డ్ మెట్రిక్యులేషన్ లేదా తెలుగుమీడియంలో తత్సమానమైనది అనగా మెట్రిక్యులేషన్ లేదా టీచర్ ట్రైనింగ్ హయ్యర్ గ్రేడ్‌తో తత్సమానమైన లేదా రెండింటిలో తెలుగుమీడియంలో తత్సమానమైనది.

1) దరఖాస్తులు ఈక్రింద యివ్వబడ్డ నమూనాలోనే వుండాలి.
2) దరఖాస్తులు దాఖలుపరిచే సమయంలో అభ్యర్థులు అవసరమైన అర్హతలకు సంబంధించి కనీసం ప్రావిజినల్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా పొందివుండాలి. ఫైనల్ ఇయర్ ఫలితాలకోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు దరఖాస్తు చేయనవసరంలేదు.

వయస్సు:
3)(i) 1-10-89నాటికి వయస్సు లెక్కించబడును.
(ii) 18నుండి 40ఏండ్లకు సంబంధించి అభ్యర్థులు తేది 1-10-1971 తరువాత పుట్టివుండరాదు.
(iii) ఈక్రిందచూపిన ప్రకారం హెచ్చు వయోపరిమితి సడలించబడును.
ఎ) తగిన అధికారిచే మండల రెవెన్యూ అధికారి హోదాకు తక్కువగాని కులం సర్టిఫికెట్ కల్గివున్న ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు ఐదేండ్లవరకు
బి) వికలాంగులవిషయంలో పదేండ్లవరకు
సి) బర్మానుండి 1-6-63తరువాత మరియు శ్రీలంకనుండి 1-11-64 తరువాత భారతదేశమునకు వలసవచ్చినవారికి మరియు బంగ్లాదేశ్‌నుండి సంపేయబడిన అసలువ్యక్తులకు 5ఏండ్లవరకు
డి) ఉద్యోగంలోవున్న III తరగతిమరియు IV తరగతి రైల్వే ఉద్యోగులకు మరియు రైల్వే క్యాంటీన్‌లు, సంఘాలు, సంస్థలు వగైరాలతో పనిచేస్తున్న క్యాజువల్ లేబర్/సహాయకులు మరియు సిబ్బందికి ఉత్తర్వులు అనుమతించుమేరకు
ఇ) మాజీ సైనికులకు సైన్యంలో పనిచేసిన సర్వీసు మరియు 3 ఏండ్లు
ఎస్) అభ్యర్థి ఏదైనా ప్రభుత్వశాఖలోగాని లేదా ప్రభుత్వ యాజమాన్య సంస్థలో పనిచేస్తున్న పక్షంలో అతని/ఆమె దరఖాస్తులను సరైనమార్గంలో పంపుతూ దానితోపాటు "No Objection Certificate"ను జతపరిచి ముగింపుతేదిముందుగా సంపినవుడే వారి దరఖాస్తు అర్హతపొందగలవు.

4) అర్హత నిబంధనలను సంతృప్తిపరచగలవారు దరఖాస్తులను ఇంగ్లీషు/హిందీలలో అవసరమైన అన్నివివరాలు పొందుపరచి అన్నివిధాలుగా భర్తీచేసి దానితోపాటు సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్/దక్షిణ మధ్యరైల్వే/ సికింద్రాబాద్ వారి పేరున రు. 20/- (ఇరువది రూపాయలుమాత్రమే)నకు తీసుకొన్న క్రాస్‌చేసిన పోస్టల్ ఆర్డర్‌ను జతపరచి సంపవలెను.
(ఎస్.సి.వారు మరియు అసలైన సంపేయబడిన వ్యక్తులు/మాజీ సైనికులు పోస్టల్ ఆర్డర్‌ద్వారా రుసుము చెల్లించుట నుండి మినహాయించబడ్డారు.)
5) అదనపు అర్హతలు/ ఇంతకుముందు అనుభవంకల్గివున్న అభ్యర్థులకు ప్రాధాన్యతయివ్వబడును.
6) దరఖాస్తులతోపాటు వయస్సు, అర్హతలకు రుజువుగా సర్టిఫికెట్లు, ట్రైనింగ్ సర్టిఫికెట్లు, కులం సర్టిఫికెట్ (నిర్ణీత నమూనాలో) అనుభవం వగైరాలకు సంబంధించి అటెస్టెడ్ కాపీలు జతపర్చివంపవలెను.
7) పరీక్ష/ఇంటర్వ్యూలకు హాజరయ్యేందుకు ఎస్.సి. మరియు బంగ్లాదేశ్‌లనుండి వచ్చినవ్యక్తులకు ఉచితపాస్‌లు యివ్వబడును.
8) ఎంపికైన పురుష అభ్యర్థులందరూ పిలువబడినప్పుడు 7ఏండ్లకాలం పాటు మెట్రిటోరియల్ ఆర్మీ సర్వీసులలో చురుకుగా పాల్గొనవలసివుండును.
9) నిజమైన కారణాలవల్ల ఏదైనా దరఖాస్తును తిరస్కరించే అధికారం అడ్మినిస్ట్రేషన్ కల్గివుంది. ఈ కార్యాలయంలో విచారణలు లేదా సంప్రదింపులు జరుపబడవు.
10) అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలిచేందుకు అధికారం అడ్మినిస్ట్రేషన్ కల్గివుంది. అర్హతవున్నంతమాత్రాన అభ్యర్థిని ఇంటర్వ్యూకు పిలవాలన్న నియమం ఏమీలేదు.
11) వ్యక్తిగతంగా దరఖాస్తులు అందుకోబడవు. ఏవిధంగానైనా సిఫారసు చేయించుకొన్నను అది అనర్హులుగాచేయును.
12) ప్రవేశపుకార్డు (Admit Card) మరియు ఇతర సమాచారం పంపవలసిన పూర్తి తపాలా చిరునామాను పిన్‌కోడ్‌తోసహా స్పష్టంగా తెలుపవలెను. ఒకవేళ చిరునామాలో ఏదైనా మార్పులువున్నపక్షంలో ఈ విషయాన్ని పోస్టాఫీసులో తెలియజేసి ఆ ఉత్తరాలను తమకు చేరేవిధంగా పంపుటకు వారికి సూచించవలెను. రిక్రుట్‌మెంట్‌కు సంబంధించి భారీసంఖ్యలో దరఖాస్తులు అందుకోవలసివున్నదృష్ట్యా విడినమాచారాన్ని కలుపుటకు అడ్మినిస్ట్రేషన్‌కు సాధ్యంకాదు.
13) నిర్ణీత నమూనాలో దరఖాస్తులను అన్నివిధాలుగా భర్తీచేసి కవరుమీద పెద్ద అక్షరాలలో "Application for the Post of—in response Divisional Railway Manager/ South Central Railway, Hubli's Employment Notice No. 1/RLY.SCHOOL/1989 and Category No. —should be addressed to the Assistant Personnel Officer (E) S.C.Rly, Hubli Division, Hubli-580020(కర్నాటక)." అని స్పష్టంగావ్రాసి ఈప్రకటనను స్పష్టపరిచిన చివరిరోజు పనివేళ ముగింపుటకుముందుగా చేరునట్లు పంపవలెను. ఆఖరిరోజు సాయంత్రం 5-30గం. లకు తర్వాత అందుకోబడు దరఖాస్తులు పరిశీలింపబడవు. దరఖాస్తులకు అవసరమైన పోస్టేజి అంటించి రిజిస్టర్డ్ పోస్టుద్వారా పంపవలెను. కవర్లమీదతప్ప చిరునామావ్రాసినందువల్ల, మరొకచోట అందజేయడంవల్లకాని, తపాలా ఆలస్యం వగైరాలవంటి ఏకారణంచేతనైనా ముగింపుతేదితర్వాత అందుకోబడిన దరఖాస్తులు అడ్మినిస్ట్రేషన్‌చే పరిశీలించబడవు.

FORMAT OF APPLICATION

To,

DIVISIONAL RAILWAY MANAGER'S OFFICE, SOUTH CENTRAL RAILWAY
Hubli Division, HUBLI-580020.

I hereby apply for recruitment to Group'C' services as Teacher on Hubli Division of South Central Railway.

1. Employment Notice No.:
2. Category No.:
3. Name of the Applicant: (in block letters)
4. Father's Name
5. Father's Occupation
6. Academic Qualification:
7. Technical Qualification:
8. Community (SC/ST with-Sub-Caste): (Copy of the community certificate to be enclosed)
9. Date of Birth as per Certificate: Date Month year
10. State whether you are Ex-Serviceman/Serving employee. If so, period of service with designation & rank to be indicated:
11. Present Postal Address of the candidate with pincode:
12. Nearest Rly. Station with reference to the present address:
13. Experience if any:
14. Personal marks of identification: a) b)
15. List of copies o[illegible] enclosed: c)
16. Postal Order No.& Date: d)

Photograph of the candidate-recent passport size, to be affixed duly Signed by a Gazetted Officer.

I here by declare that the above entries or true, comlete and correct to the best of my nowledge and belief. I understand that in the event of any particulars or information given ere in being found false or incorrect, my candidature is liable to be rejected or cancelled in ase of detection after appointment my services or liable to be terminated.

'lace:
Date: SIGNATURE

పాక్ వద్ద అణుబాంబు లేదు

వాషింగ్టన్, అక్టోబరు 14:
పాకిస్తాన్ వద్ద అణుబాంబు లేదని అమెరికా అధ్యక్షుడు జార్జ్‌బుష్ 'సర్టిఫికెట్' ఇచ్చారు. ఈ ధృవీకరణ ఇస్తూ, అంతర్జాతీయ భద్రతా నియమావళి వర్తింపచేయకుండా పాకిస్తాన్ అణుపథకాల వృద్ధికి యత్నిస్తున్నదని జార్జ్‌బుష్ విచారం వ్యక్తం చేశారు.

1990 సంవత్సరానికి 6,260 లక్షల డాలర్ల ఆయుధ సహకారం పాకిస్తాన్ పొందేందుకు అమెరికా అధ్యక్షుడు ఈ ధృవీకరణ ఇవ్వవలసి ఉంది గత సంవత్సరం ఈ అంశంపై అప్పటి అమెరికా అధ్యక్షుడు కాంగ్రెస్‌కు ఇచ్చిన సమాచారాన్ని బుష్ ప్రస్తావించారు. దీనితోపాటు, పాకిస్తాన్‌లోని నూతన ప్రభుత్వం తమవద్ద అణ్వాయుధాలు లేవని స్పష్టం చేసింది. ఇటవల కాంగ్రెసు సంయుక్త సమావేశంలో పాకిస్తాన్ ప్రధాని బెనజీర్ భుట్టో ప్రసంగిస్తూ పాకిస్తాన్ వద్ద అణుబాంబు లేదని, అసలా ఉద్దేశ్యమే తమకు లేదని ప్రకటించారు. ఈ విషయాన్నికూడా బుష్ ఉటంకించారు. ప్రధాని ఇచ్చిన హామీలు అమలుపరచడం పైననే మాధృవీకరణ కొనసాగుతుందని బుష్ స్పష్టం చేశారు.

అమెరికా ప్రభుత్వానికి అందిన

"ఇండియాస్ రాజీవ్" బ్రిటన్‌లో ప్రదర్శన

బొంబాయి, అక్టోబరు 14:
ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీపై తీసిన "ఇండియాస్ రాజీవ్" అనే చిత్రాన్ని బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ థియేటర్‌లో నవంబర్ 7న మొదటిసారిగా ప్రదర్శిస్తారు. ఈ డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రముఖ చలనచిత్ర నటి సిమీ గౌర్వాల్ నిర్మించి, దర్శకత్వం వహించారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లో కూడా ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తారని గౌర్వాల్ తెలిపారు. ఈ చిత్రంలో ప్రధాని రాజీవ్‌గాంధీ వ్యక్తిగత జీవితంతోపాటు రాజకీయజీవితాన్ని కూడా చిత్రీకరించామని ఆమె వివరించారు. ఇందులో ప్రతిపక్షనాయకుల అభిప్రాయాలు కూడా ఉంటాయని ఆమె చెప్పారు.

యువజనకాంగ్రెస్ లీగల్ సెల్ కార్యదర్శి

హైదరాబాద్, అక్టోబరు 14:
శ్రీ నరహరిశెట్టి నరసింహారావు ఆంధ్రప్రదేశ్ యూత్‌కాంగ్రెస్ (ఐ) ప్రచారకార్యదర్శిగా దాదాపు రెండుసంవత్సరాలు పనిచేసి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. శ్రీ నరసింహారావు విద్యార్థినాయకుడుగా, వివిధ కార్మికసంఘాల నాయకుడిగా, న్యాయవాదిగా పార్టీ సేవతకు కృషిచేశారు. ఇపుడు ఆయనను రాష్ట్రయూత్‌కాంగ్రెస్(ఐ) లీగల్‌సెల్ సెక్రటరీగా రాష్ట్ర యూత్‌కాంగ్రెస్(ఐ) అధ్యక్షులు శ్రీ సుధీర్‌కుమార్ నియమించారు.

గుర్తుతెలియనిశవాలు

హైదరాబాదు, అక్టోబరు 14:
సంజీవరెడ్డినగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని భిక్షగాడివృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు.

శవాన్ని పోస్టుమార్టంనిమిత్తం గాంధీ ఆసుపత్రికూర్చురికి తరలించారు.

మార్కెట్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో గాంధీ ఆసుపత్రిసమీపంలో గుర్తుతెలియని మహిళవృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. శవాన్ని గుర్తింపుకోసం గాంధీఆసుపత్రి మార్చురికి తరలించారు.

మార్కెట్‌పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

కృష్ణానగర్ కాలనీలో వీధిలైట్లు వెలిగాయి

కాప్రా, అక్టోబరు 14:
కాప్రా మున్సిపల్ పరిధిలోని, మౌలాలి హౌసింగ్‌బోర్డు ప్రక్కనున్న మీర్‌పేటలోని కృష్ణానగర్ కాలనీలో 38 వీధిలైట్లను మున్సిపల్‌చైర్మన్ శ్రీ బి.రాజిరెడ్డి ప్రారంభోత్సవం గావించారు.

మున్సిపాలిటీలోని 6 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఆర్.మల్లమ్మ, స్థానిక కౌన్సిలర్ ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభలో చైర్మన్ ప్రసంగించారు. మున్సిపాలిటీలోని ఈ ప్రాంతంలో ఇంకాకొన్ని రోడ్లు, డ్రైనేజి, వీధిలైట్లతోపాటు, మంజీరా పీటికనెక్షన్‌ను కూడా 1990 చివరి మాసానికి ఏర్పాటు చేయగలమని ఆయన చెప్పారు.

ఈ సమావేశానికి కాంగ్రెస్(ఐ) కౌన్సిలర్ శ్రీ బి.సుబ్బారావు, శ్రీ జలగం వెంకటన్, శ్రీ పోశెట్టి, శ్రీ అశోక్ గౌడ్, శ్రీ గౌరయ్యతోపాటు తదితర ప్రముఖులు హాజరైనారు.

సభాంతంలో స్థానికప్రజలు చైర్మన్ శ్రీ రాజిరెడ్డికి, స్థానికకౌన్సిలర్‌కు, అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.(కం)

సహారడైరెక్టరీ

హైదరాబాద్, అక్టోబరు 14:
వృద్ధులకు ఆశ్రమాలు, వృద్ధుల సంక్షేమకేంద్రాలు, ఉచిత వైద్యారోగ్యసదుపాయాలు, దంత, కంటి, క్యాన్సర్ చికిత్సలు మున్నగు ఇతర అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. రాష్ట్రంలోని ఇలాంటి సంస్థల వివరాలన్ని ఒక డైరెక్టరీ రూపంలో పొందుపరచి వృద్ధులకు అందుబాటులో వుండడానికి 'సహార' స్వచ్ఛందసంస్థ ఎంతో కృషిచేస్తున్నది. అనేక రంగాలలో వృద్ధులకు సేవచేస్తున్నటువంటి సంస్థలు తమ సంస్థల వివరాలు శ్రీ ఆర్.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సహార, తిరుమలనగర్, అంబర్‌పేట, హైదరాబాద్ చిరునామాకు పంపవచ్చును.

మహిళాప్రియురాలి వింతకథ

గ్రాండ్‌రాపిడ్స్, మిచిగాన్, అక్టోబరు 14:
ఐదుహత్యలతో తన మహిళాప్రియులకు సహకరించిందనే నేరంపై ఒక నర్సింగ్‌హోం మాజీనర్స్‌కు కోర్టువారు 20నుండి 40ఏళ్ళ జైలుశిక్షవిధించారు.

కాథరిన్ వుడ్ అనేఆమెకు గ్రేండోలిన్ గ్రాహం అనే మరొక స్త్రీతో లైంగిక సంబంధంవుంది. గ్రాహంకూడా వాకర్ పట్టణంలోని అదే నర్సింగ్‌హోంలో పని చేస్తుండేది.

గ్రాహం 5గురు వృద్ధస్త్రీ రోగులను ఊపిరాడకుండా చంపడంతో వుడ్ ఆమెకు సహకరించింది. దీనితో వారి బంధం బలపడుతుందని వుడ్ భావించింది.

ఐతే గ్రాహం, వుడ్‌ను వదిలి వేరొక స్త్రీతో సంబంధం పెట్టుకోవడంతో ఈ హత్యాఉదంతంపై వుడ్ కోర్టులో సాక్ష్యం చెప్పింది.

హత్యానేరంపై గ్రాహంకు, ఆమెకు సహకరించినందుకు వుడ్‌కు కోర్టువారు శిక్షవిధించారు.

దీనఫలం

15-10-1989 ఆదివారం
గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. ఆశ్వియుజ మాసం. బ. పాడ్యమి : ఆదివారం.

1989వ సం. అక్టోబరు 15, ఆదివారం. ఆది. బ. పాడ్యమి: రా. 10-6, అశ్విని: రా. 2-55. వర్జ్యం: రా. 10-56 మొదలు 12-20 వరకు.

1989వ సం. అక్టోబరు 16, సోమవారం. సోమ: బ. విదియ: సా. 6-18, భరణి: రా. 11-27, వర్జ్యం: స. 10-50 మొ. 12-14 వరకు.

మేషం: వృత్తి, ఉద్యోగములందు శుభవార్తా శ్రవణం. లాభమున్నాలేకున్నా అధిక త్రిప్పటలు, ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోవాలి.

వృషభం: అనవసరంగా అలా యిలా తిరుగవలసిరావచ్చు. చిక్కిన పైకం వ్యయంకావచ్చు. దాచుకొను పరిస్థితి యిప్పట్లో లేదు.

మిధునం: సభా మర్యాదయున్నది. వ్యాపారలాభమున్నది. నూతన మిత్రులతో కలయికయున్నది. ఆదాయమందు వృద్ధియున్నది. బంధు సమాగమమున్నది.

కర్కాటకం: 'సభలందు గౌరవార్హులు మీరు' అని మిత్రులు గౌరవిస్తారు. వ్యాపారం చేసే వారికి అనుకూలత యున్నది. లాభదాయకం.

సింహం: వస్తుసేకరణకు దూరప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యం. బంధువులో, హితులో యింటికి రానున్నారు. విద్యావేత్తలకు మేలైన దినం.

కన్య: శుభదాయకం. అపూర్వ వస్తుసేకరణకు అనుకూలం. రాజకీయంగా అనుకూలం. అంటే అలాంటి మిత్రులతో గోష్ఠి. ఏమయినా ఆరోగ్యాన్ని కాపాడుకొనుట ముఖ్యం.

తుల: నూతన మిత్రులను కలుసుకొంటారు. మీ రాజకీయ జీవితాభివృద్ధికి పునాది వేస్తారు. అప్పులుంటే వసూలవుతాయి.

వృశ్చికం: సజ్జన సాంగత్యమున్నది. ఆప్తుల పరిచయం లాభదాయకం. వస్తువాహన సేకరణకు అనుకూలం సజ్జన సాంగత్యమున్నది.

ధనుస్సు: విరోధివర్గమున్నది గదా! తెలిసిన తరువాత బహు జాగ్రత్త కావాలి. ఈ దినం మరీ జాగ్రత్తగా ఉండాలని గ్రహించాలి.

మకరం: ఆరోగ్యరీత్యా జాగరూకత వహించాలి. 'శని' అనుకూలత లేదు. చాలమందికి ఔషధసేవ తప్పదు. 'శస్త్ర' వైద్యం కొందరకు అవసరం.

కుంభం: లాభదాయకం. కార్యానుకూలం. శుభకార్యాలోచనలు. ఏనాడో వదలిన కార్యక్రమం చేపట్టుటకు అవకాశం. సుఖశాంతులకు అస్కారం.

మీనం: బంధుమిత్రుల రాక, శుభప్రస్తావనలు, కళా సాహిత్యరంగాన అనుకూలత. అయినవారి సంబంధాన్నిత్రెప్రాకులాట, అనవసర తిరుగుడు, 'అధికవ్యయం' చెప్పనైన దినం. గ్రహించండి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

మరోమండేలా గోల్డ్‌బర్గ్

లండన్, అక్టోబరు 14:
డెనిస్ గోల్డ్‌బర్గ్ తాను 21 ఏళ్లపాటు గడిపిన జైలుజీవితపు అనుభవాల జ్ఞాపకాలను రాసుకునేటప్పుడు ఎంతో ఉత్తేజంతో పొంగిపోతాడు. తెల్లజాతి తిరుగుబాటుదారులలో అందరికన్నా ఎక్కువకాలం దక్షిణాఫ్రికా జైలులో గడిపిన వారు గోల్డ్‌బర్గ్. బ్రిటన్‌లో గత 5 ఏళ్లుగా రహస్యమైన ప్రవాసంలో ఉన్నారు. అయితే ఇప్పటికిగూడా తాను గడిపిన జైలుజీవితంవల్ల ఎంతో అసక్తిని కనబరుస్తాడు. "నేను ఎప్పుడూ జైలులో రోజులు లెక్కబెట్టుకుంటూ కూర్చోలేదు" అని ఆయన అన్నారు. ఆయన జైలులో 7904 రోజులు గడిపారు. ఆయన 29 ఏళ్లవాడైనప్పుడు ఇంజనీర్‌గా పనిచేసి ఆ తరువాత బాంబులు తయారుచేయడం ప్రారంభించారు. ఈ బాంబులను ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఉద్యమానికి సరఫరాచేసేవారు.

ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి పూనుకున్నారనే నేరంపై గోల్డ్‌బర్గ్‌కు 1964లో యావజ్జీవకారాగారశిక్షపడింది. ఇప్పుడు ఆయన పశ్చిమ లండన్‌లో పోస్టర్లు, బనియన్లను అమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. జైలులో నెల్సన్ మండేలాతోపాటు మరో ఐదుగురు గోల్డ్‌బర్గ్ సహోదరులుగా ఉండేవారు. "అయితే పాత జ్ఞాపకాలు గుర్తుకు వచ్చినప్పుడు నాకు నిద్రపట్టకుండా పోతోంది"ని గోల్డ్‌బర్గ్ అన్నారు.

అంధ్ర బాలానందసంఘం

హైదరాబాద్, అక్టోబరు 14:
అంధ్ర బాలానందసంఘం ఏటా జరిపే బాలలథియేటర్ ఉత్సవంను పురస్కరించుకొని నవంబర్ 12 వ తేదీనుండి జనవరి 8 వ తేదీవరకు వివిధ అంశాలలో బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తుంది. బాల్వాడీగేయాలు, వేమనపద్యాలు, భగవద్గీత, కథలు, చిత్రలేఖనం, చిత్రవేషధారణ, ఏకపాత్రలు, కర్నాటక లలితసంగీతం, సినిమాపాటలు, మృదంగం, బృందగానాలు, భరతనాట్యం, కూచిపూడి, జానపదనృత్యం, నాటికలు మొదలగు ప్రక్రియలలో పోటీలు జరుగుతాయి.

గురువారంరాత్రి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్‌పవార్ అధ్యక్షతన ఇక్కడనమావేశమైన వసంతరావ్ పాటిల్ స్మారకకమిటీ ఈ నిర్ణయంతీసుకుంది. ఇందులో భాగంగా మొదటి దర్యగా స్మారక చిహ్నం చుట్టూ రక్షణ గోడలను నిర్మిస్తారు.

జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీలు టన్నుకు 2 రూపాయల చొప్పున స్మారక చిహ్నానికి విరాళాలివ్వాలని సమావేశం ఏకగ్రీవంగా కోరింది.

వసంతరావ్‌పాటిల్ స్మారకచిహ్నానికి సంగ్లీ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ శివాజీరావ్ నాయక్ 5 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు.

దాదాపాటిల్ స్మారకచిహ్నంఏర్పాటు

సంగ్లీ, అక్టోబరు 14:
మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వసంతరావ్‌దాదాపాటిల్ స్మృతి చిహ్నంగా ఆయన అంత్యక్రియలు జరిగిన చోటనే కృష్ణానది ఒడ్డున శ్రీ వసంతరావ్‌పాటిల్ స్మారకచిహ్నాన్ని నిర్మిస్తారు.

FREE
ONE 40 mls.
Peters
diSPEL
ANTISEPTIC & GERMICIDE
Without extra cost on purchase of
PETERS PRINCE PHENYLE
500 mls. BOTTLE
NATH PETERS
HYDERABAD 500 659

Shaping innovative ideas into plastic products for better living
Sintex
• TANKS • DOORS
• WINDOWS • SECTIONS
THE 24th CENTURY INC
AUTHORISED DEALERS
HYDERABAD: Supra Marketing Agencies, 24-26 Suryodaya Complex, (Opp Chitrani Cinema), 2-2-120/131, M G Road, Secunderabad-500 003 Ph.73269, 832401 Gayatri Aluminium Pvt. Ltd., 1-7-389/1, Bakaram Road, (Near Raja Deluxe), Musheerabad, Hyderabad-500 048. Ph 832550 Samrat Interiors, 401 Taramandal, Opp A C 's Office, Saifabad, Hyderabad-500 004 Ph 241785. MAHABUBNAGAR: Gayatri Marketing Services, 1-4-22/6-A, Rajender Nagar, New Town, Mahabubnagar-509 001 ADILABAD: Triveni Traders, 3-4-250/17, S.B.H Road, Adilabad-504 001. KURNOOL: Ganesh Sanitary, 40/30-B, Park Road, Kurnool-518 001 Ph 21695 KARIMNAGAR: Raj Lingamurthy & Co., Prakasham Gunj, Kanmnagar-505 001 Ph 2375, 2456 WARANGAL: Meenakshi Traders, Opp Akarapu Petrol Pump, Durgesh Temple Street, Warangal-506 002 Ph 3576 NIZAMABAD: Sowmya Traders, Devi Road, Nizamabad 503 001 Ph 23466.

ఇదే మీ ప్రాణాలు తీయవచ్చు
దక్షిణమధ్య రైల్వే
ప్రకటన
అగ్ని ప్రమాదాలకు తరుచుగా మనిషి కారణం - వాటిని నివారించవచ్చు.
* పిపాయనాలు, ప్రేలుడు పదార్థాలు, పెట్రోలు, పెట్రోలియం పదార్థాలు వగైరావంటి వాటిని ప్రయాణీకుల బోగీలలో, తీసికొని పోవద్దు.
* గాడ్‌పాచర్, పిల్మ్‌లు, గ్యాస్ సిలిండర్లు, స్టవ్‌లు వగైరా వంటి వాటిని స్వంత లగేజీగా రైల్వే బోగీలలో తీసుకొని పోవద్దు.
* టపాకాయలు, మందు గుండు సామగ్రిని వగైరా రైల్వే బోగీలలో తీసికొని పోవద్దు.
* వెలిగించిన అగ్గిపుల్లలు, సిగరెట్టు ముక్కలు రైలుబోగీలలో వేయవద్దు.
* రైలు బోగీలలో స్టవ్‌లు వెలిగించవద్దు.
* ప్రేలుడు పదార్థాలు, మందేవి, అపాయకరమైన వస్తువులను ప్రయాణీకులు రైళ్లలో తీసికొనిపోవుటను భారతీయ రైల్వేల చట్టం క్రింద పూర్తిగా నిషేధించబడినది. దీనిని అతిక్రమించిన వారు చట్టపరంగా శిక్షింపబడుదురు.
అగ్ని ప్రమాదాలను నివారించి, ప్రాణాలను, ఆస్తిని కాపాడండి.
చీఫ్ ట్రాఫిక్ సేఫ్టీ సూపరింటెండెంట్
దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్.
PUB 446/89-90
రైల్వే పట్టాల నుండి 100 మీటర్ల పరిధిలో ఏ విధమైన టపాకాయలు కాల్చరాదు నిషేధించబడినది.

డైలీ సీరియల్ — 29

శైలకుమార్ కథానాయిక

మట్టూ దట్టమైన చెట్లు. చాలా ఎత్తుగా వున్నాయవి. తల ఎత్తి చూసినా వారికి చెట్ల చివరిభాగం కనిపించటం లేదు. అది మధ్యాహ్నం అయినా ఎండ అన్నదే పడటంలేదక్కడ. ఏ.సి.గదులకన్నా ఎంతో చల్లగావుంది. నిశ్శబ్ద గంభీరమైన ఆ వాతావరణం భయంకలిగిస్తుంది.

కీచురాళ్ళ శబ్దం. ఉండివుండి అరుస్తున్న పక్షులు. మట్టూ దుర్భేద్యమైన కోటలా చెట్లు - దారి ఏమాత్రం తెలియటంలేదు.

సిగరెట్లు వెలిగించారు.

"రేయ్ సూర్యా! వగలే ఏమీ తెలియటంలేదు. ఇక రాత్రిపూట ఎలా రాగలం?"

"తప్పదురా శ్రీకంర! పడగమీద మణి కావాలనుకుంటే కష్టమైనా నష్టమైనా పామును పట్టాల్సిందే. కాటేస్తుందని భయపడితే మణి కాదు, మట్టి కూడా దొరకదు."

"అడవిమధ్యలో నిలబెట్టి పాములగురించి చెప్తావేం?" కసిరాడు తిలక్.

"భయంగావుందా?"

"దిగింతర్వాత చలేమిటిలే పద" కొంటెగా అన్నాడు తిలక్.

నలుగురూ అడుగులు సారించారు.

దారి మరీ ఇరుగ్గాను, ఇబ్బందిగాను వుంది. కొనదేలిన రాళ్ళు, బూట్లు లేకపోయివుంటే పాదాలను చీల్చేసివుండేవి! వగటిపూటే ఎగురుతున్నాయి కందిరీగల్లాంటి దోమలు. పోనుపోను వెలుగు తగ్గిపోతోంది.

"అదిగో అది!" చూపించాడు సూర్య.

అపూర్వంగావుంది ఆ దృశ్యం!

రెండుకొండల పాదందగ్గర లోయలో మధ్యగా కనిపిస్తోంది ఆ చిన్న బంగ్లా.

అంతా రాతికట్టడం. కట్టి ఎన్నిసంవత్సరాలైందోగాని రాళ్ళుకూడా రంగు వెలసివున్నాయి. గోడ అమధ్య మొక్కలు పెరుగుతున్నాయి.

అయినా రాజసం కన్పిస్తోంది ఆ కట్టడంలో.

ఉత్సాహంగా కేరింతలుకొట్టే పిల్లల్లాగే కదిలారు దాని దగ్గరకు నలుగురూ!

తలెత్తి వారినిచూసి సరసరా అడవిలోకి వెళ్ళిపోయింది. ఓ పాము.

చాలా చలిగావుంది అక్కడ.

"ఈ అడవిమధ్య ఎందుకు కట్టారా దీన్ని?" శ్రీకంర అడిగాడు.

"బ్రిటీష్‌వాళ్ళు..... బహుశా వాళ్ళు వేటకు వచ్చినప్పుడు విశ్రాంతి తీసుకోవటంకోసం కట్టుకుని -వుంటారు. అడవిలో రాత్రి గడపటం చాలా గొప్ప అనుభవంరా" తన్మయంగా అన్నాడు సూర్య.

"మనంకూడా 'వేటకే' గదా వచ్చాం!" శ్లేషగా అన్నాడు తిలక్.

అందరూ నవ్వుకున్నారు.

నలుగురూ బంగ్లాముందు నిలబడ్డారు.

మెయిన్‌డోర్ తియ్యటానికి చాలా కష్టపడవలసివచ్చింది. నలుగురూ బలంకొద్దీ భుజాలుపట్టి నెట్టితే కిర్రుమని పెద్ద శబ్దంచేస్తూ తెరుచుకుంది!

లోపలికి తొంగిచూశారు. ఎన్ని సంవత్సరాలైందో ఆ ఇంటిలోకి మనుషులు ప్రవేశించి. నేలంతా మందంగా దుమ్ము, ఇనుకపుట్టలు తవ్వి పారాడుతున్న చీమలు. గదినిండా పేర్చినట్లు బూజు!

గోడలు పెచ్చులూడిపోతున్నాయి. కాలంపొరల్లో తరాలు, శతాబ్దాల వెనుకకు లాక్కువెళ్ళే ఒకరకమైన పాతదనపు వింతవాసన -

లోపల పాములేవున్నాయో, పులులే వున్నాయో తెలియటంలేదు!

ఒకరిమొహంలోకరు చూసుకున్నారు.

లోపలికిచేరి కష్టంమీద ఇల్లంతా జాగ్రత్తగా పరీక్షించారు.

మొత్తం నాలుగే గదులున్నాయి అందులో. అన్నీ పెద్దపెద్ద గదులు. ఓ మూలగా కొండను ఆనుకువివుంది వంటగది - దానిప్రక్కనే పెద్ద సీళ్లతొట్టి.

ఆ గదులన్నిటికీ ఒక్కటే వాకిలి. ప్రతిగదికీ కిటికీలు. కొన్ని కిటికీ తలుపుల్ని వూర్తిగా చెదలు తినేసాయి. కొన్ని వంగిపోయి ఊగిసలాడుతున్నాయి!

"ఒరేయ్ మరాళను తీసుకవచ్చి ఇలాంటిచోటా మనం వుంచేది?" అయిష్టంగా ముఖంపెట్టి అన్నాడు శ్రీకంర.

"మతిలేనివాడికి మల్లెపూవువుస్తే మడిచి ముక్కులో పెట్టుకున్నాడని...." వ్యంగ్యంగా వుంది తిలక్ గొంతు.

"మనకు కావలసింది సేఫ్టీ. మరాళతో మనం ఎక్కడవున్నామో ఎవ్వరికి తెలియకూడదు. ఆమె పారిపోవటానికిగాని, ఆరచి గోలచేసినా ఏ నహాయం అందకుండా వుండటానికిగాని ఈ ప్రదేశమే అన్నివిధాల మంచిది!" స్థిరంగా గంభీరంగా అన్నాడు బైరాగి.

"అవును మనం కనీసం అయిదారు రోజులు ఆమెతో వుండాల్సివస్తుంది. ఈ బంగ్లాలయితే మనకుతప్ప మూడోకంటివాడికి తెలీదు" తన నిర్ణయం చెప్పాడు సూర్య.

"కాని ఎలావుంటాంరా ఇందులో?" విసుక్కున్నాడు శ్రీకంర.

"ఫరవాలేదులేరా. మరాళ ప్రక్కనవుంటే ఇదే స్వర్గంలా వుంటుంది" తన్మయంగా చెప్పాడు తిలక్ మరాళను ఊహించుకుంటూ.

"నీకు స్వర్గంలావుంటుంది. కాని ఆమెకు వుండొద్దూ. ఏ.సి.రూములో కూడ వుక్కపోస్తుందనుకునే మనిషిని ఇలాంటిచోటపడేసి 'నిన్ను ప్రేమిస్తున్నాం' అంటే మొహాన ఉమ్మేస్తుంది."

"శ్రీకంరా" కోపంగా అన్నాడు సూర్య.

"ఏమిటిబాసూ .... నువ్వు" విసుక్కున్నాడు శ్రీకంర.

"ఆ విషయంకూడ నేను ఆలోచించాను. ఆమెను తీసుకురావటానికి మనకింకా వారం టైముంది. ఈలోపల ఈ ఇల్లు బాగుచేసుకుందాం. పరుపులు, దుప్పట్లు, ఫ్యాన్లు, తిండి కావలసినవన్నీ తెచ్చుకుందాం, చాలా?"

ఆశ్చర్యపోయారు తిలక్, శ్రీకంర ఆ మాటలకు.

"ఇది మరీబావుంది. కాని వ్యాన్ తిరగటానికి, రాత్రిపూట బల్బులు వెలగటానికి కరెంటు ఎలాగా?" చిన్నపిల్లాడిలా ఒత్తిఒత్తి పలికాడు శ్రీకంర!

"జనరేటర్! పోర్టబుల్ జనరేటర్ తెద్దాం" ఆలోచనల్లోవున్న బైరాగి తేరుకుంటూ అన్నాడు.

"యాహూ!" అంటూ ఆనందంగా అరిచాడు తిలక్. చిన్నపిల్లాడిలా ఎగిరి గంతేశాడు.

"నీకేమైందిరా ఇంతలోనే?" నవ్వుతూ భుజం చరిచాడు సూర్య.

"ఇంకా ఏం కావాలి గురూ ఈ ప్రదేశంలో, మరెవ్వరూలేని ఏకాంతంలో, ఈ చలిలో వెన్నెలలో, ప్రకృతి ఒడిలో పరవశిస్తూ మరాళవంటి స్త్రీతో మధురక్షణాలు, అనుభూతులకన్నా స్వర్గం ఏముంటుంది! ఆ తరువాత బ్రతికితేఏం - ఛస్తేఏం?" తన్మయంగా తనువు మరచిపోయాడు తిలక్.

"రేయ్!" ఈసారి తిలక్ వీపుమీద గట్టిగానే చరిచాడు సూర్య.

(ఇంకావుంది)

అద్భుత సృష్టి ఆ నటి ఎవరు?

శైలకుమార్ అద్భుత సృష్టి 'కథానాయిక' చాలా బాగుంది. కోట్లాది స్త్రీకులను ఆనందపరుస్తున్న హీరోయిన్స్ యొక్క బాధలను, కష్టాలను తెరవెనుక నిజజీవితంలో వారి ఆవేదనలు చక్కగా చిత్రించి చూపుచున్నారు.

ఇది నిజంగా ఒక సినీ నటి యొక్క జీవితమే. ఆ నటి ఎవరు? ఆమె పేరు చివరిలోనయినా తెలియజేయాలి.

జి. విజయ్‌కుమార్,
బి. బాబురావ్,
మచిలీపట్నం.

షబనాఆజ్మీ సలహా

"ఈ సినీరంగంలో తారలపై ఎవరికీ సానుభూతి లేదు. ఈమధ్య రేపై కిడ్నాప్ ప్రయత్నం జరిగితే తలోరకంగా వ్యాఖ్యానించారుగానీ సెక్యూరిటీ, సానుభూతి యివ్వలేకపోయారు.

రేప జీవితంలో ఇదో 'అడ్వంచర్' అని కొందరు, ఇదో 'పబ్లిసిటీస్టంట్' అని కొందరు వ్యాఖ్యానించారు. దీనిబట్టి మనం ఎలాంటి వ్యవస్థలో వున్నామో అర్థమౌతోంది.

రేపకు నేనిచ్చే సలహా ఏంటంటే, భద్రత కోసం లైసెన్స్‌డ్ ఆయుధాలు సంపాదించి, ఆ విషయాన్ని ప్రచారం చేయాలి" -షబనాఆజ్మీ

రాంగ్ మిష్టర్ శైలకుమార్!?

సినీతారల గురించి ఓవర్‌గా రాస్తున్నారు మీరు. గ్లామర్‌పై రూమర్ ప్రచారం చేస్తున్నారు. మీ సీరియల్ ద్వారా మీరు చెప్పినట్లు మోడరన్ ఏజ్‌లో తారల తల్లిదండ్రులు చాలా తక్కువమంది ఉన్నారు. సీరియల్‌ను ఎక్స్‌ప్లాయిట్ చేసే ఉద్దేశ్యంతో మైనా స్ట్రీని మెజార్టీగా చూపయత్నిస్తున్నారు. "మందాకిని" విషయం తీసుకుంటే - ఆమె కాస్ట్యూట్స్ విషయంగాని డేట్స్ విషయం గాని చూసేది ఆమె త్రాగుబోతు తండ్రి గాని తల్లిగాడు. మైనార్టీ తీరిన మందాకిని ఇప్పుడిప్పుడు ఆ ఉచ్చులోంచి బయటపడ్తున్నది. ఆ విషయం మీరు ప్రస్తావించలేదు. ఆమెను సురయాతో పోల్చడం ఏమిటి?

సురయా ఒక విఫల ప్రేమకు సఫలమైన ముగింపు. సురయా వ్యక్తిత్వమే వేరు...

ఇంక మీరు పేర్కొన్న తారల విషయానికివస్తే "ఫరా" గురించి మీకు తెలియదులాఉంది - తల్లి తండ్రి కాదు కదా డిక్టేటర్ వచ్చి శాసించినా నరేసినిమా అంగీకరించడమో - ఆ క్షణంలో వదిలేయడమో ఆమె ఇష్టానుసారం జరగాల్సిందే. అదుపు తప్పి ఎవరు ప్రయత్నించినా అక్కడికక్కడే దేహశుద్ధి చేసి పారేస్తుంది.

"అమృతాసింగ్"కు అలాంటి దశ ఏనాడూ లేదు. ఫిలిం క్యారియర్ మీద ఇంటరెస్ట్ చూపి ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరింది. ఆమె తల్లి "రుక్సానా సుల్తానా" (రిమెంబర్ ఎమర్జన్సీ డేస్, షి రుక్ ఇంపార్టెంట్ పెర్సన్ ఫర్ సంజయ్‌గాంధి)కు కూతురు, సినిమాలలో చేరడం ఇష్టంలేదు. అలాగని ఈడేరిన కూతురి అభిప్రాయాన్ని కాలరాచే అనాగరికురాలు కాదు. ఈనాటికి ఆమె ప్రేమ వ్యవహారాల్లో స్నేహితురాలిగా సలహా ఇస్తుందే గాని ఆమె జీవితంపై అధికారం చలాయించాలని చూడలేదు. "నీలమ్" సరేసరి. లండన్ నాగరికత ఒంటపట్టిన "నీలమ్" నిలువెల్లా వ్యక్తిత్వమే... ఈ క్షణంలో క్యారియర్ వదిలేస్తే నిర్వహించగల వ్యాపారరంగం ఆమె కోసం సిద్ధం. "రేఖ", "హేమమాలిని" ఎవరైనా మీరు చెప్పినంత దారుణంగా ఎక్కడా ఎక్స్‌ప్లాయిట్ గాలేదు...ఇందరు గురించీ మీరు చెపితే ఒక్క "కిమికాట్కర్" గురించే మీరు చెప్పింది వర్తిస్తుంది. "జీనత్ అమన్" "పర్‌వీన్‌బాబీ", "రీనారాయ్" వీళ్లంతా అందరు పిల్లలలాగా పేరెంట్స్ వేలుపట్టుకుని ఫీల్డ్‌లోకి వచ్చారుగాని ఆ తరువాత వ్యక్తిత్వాలు సంతరించుకున్నారు. మంచో చెడో నూతన విలువలకోసం ముందడుగు వేశారు. విషయాన్ని భూతద్దంలో చూపిస్తున్న రచన "కథానాయిక"కి యెల్లో జర్నల్స్‌ను మీరు ఆధారం చేసుకున్నారనుకుంటాను.

మరో ఛార్లెస్
కాళేశ్వరరావువీధి, విజయవాడ.

నెహ్రూ కప్‌లో విజయం ఎవరిది?!

క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తితో ఎదురు చూస్తున్న నెహ్రూ కప్ ఎం. ఆర్. ఎఫ్. వరల్డ్ సీరిస్ టోర్నమెంట్ సందడి ప్రారంభమయింది.

అక్టోబరు 15 నుండి నవంబర్ ఒకటో తేది వరకు ఈ పోటీలు జరుగుతాయి. ఈ సందర్భంగా వివిధ జట్ల బలాబలాలు ఏవిధంగా వున్నాయో మా పాఠకుల కోసం ప్రత్యేకంగా యిక్కడ యిస్తున్నాం.

వెస్టిండీస్

వివ్ రిచర్డ్స్ (కెప్టెన్) డిస్మండ్ హేన్స్ (వైస్ కెప్టెన్), మార్షల్, లోగి, డూజాన్, రిచీ రిచర్డ్స్ సన్, బెస్ట్ బెంజమిన్, ఆంబ్రోస్, వాల్ష్, ఆర్. హేన్స్, ఆర్థర్‌టన్, బిషప్, సిమన్,

వెస్టిండీస్ జట్టు వన్ డే క్రికెట్‌కు పెట్టింది పేరు. ఏ దేశమైన వెస్టిండీస్‌తో ఢీకొంటుందంటే.. వెస్టిండీస్ విజయం సాధిస్తుందని ఎక్కువ మంది అంచనా వేస్తుంటారు.

లాయిడ్ కెప్టెన్సీ, తరువాత రిచర్డ్స్ కెప్టెన్సీని కొంతవరకు సమర్థవంతంగానే నిర్వర్తించుకుంటూ వస్తున్నాడు. బ్యాటింగ్ విషయం రిచర్డ్స్‌కు ఎదురేలేదన్న విషయం తెలిసిందే. వన్ డే మ్యాచ్‌లలో ఒక మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టి రికార్డు సృష్టించినవాడు రిచర్డ్స్ మాత్రమే. ఎలాంటి రికార్డులైనా తన సొంతం చేసుకోవటంలో రిచర్డ్స్ దిట్ట. వన్ డే క్రికెట్‌కు రిచర్డ్స్ పులిలాంటివాడని అతని అభిమానులు అంటుంటారు.

ఇక జట్టు విషయానికి వస్తే 'గ్రీనిడ్జీ' లేకుండా ఓపెనింగ్ బ్యాటింగ్ ఎలా వుంటుందనేది ఆ జట్టుని కొంత అయోమయంలో పడేస్తుంది. అయితే సిహన్స్‌గాని రిచిరిచర్డ్ సన్‌గానీ మ్యాచ్‌ని డెస్మండ్ హేన్స్‌తో ఓపెన్ చేయవచ్చు.

బ్యాటింగ్ విషయంలో మంచిలైనప్‌కున్నప్పటికి వెస్టిండీస్ జట్టు ప్రధాన ఆయుధం ఆ జట్టు ఫాస్ట్ బౌలింగ్ అని చెప్పాలి. అనుభవజ్ఞుడు మార్షల్‌తో పాటు సూపర్ ఫాస్టర్ బిషప్, ఆంబ్రోస్, బెంజ్‌మిన్ తమ ఫాస్ట్ బాల్స్‌తో హడలెత్తించి ఎదుటి జట్టుని చిక్కుల్లో పడవేస్తారటనంలో సందేహంలేదు. వికెట్ కీపర్‌గా దూజాన్ మంచి అనుభవశాలి.

ఇంగ్లాండ్

గ్రహంగూచ్ (కెప్టెన్), అలెన్ లాంబ్, (వైస్ కెప్టెన్), కాపల్, నిక్‌కుక్, డిఫ్రీటాస్, ఫ్రైజర్, హెమ్మింగ్స్, లార్కిన్స్, ఫ్లింగెల్, రసెల్, నసర్ హుస్సెన్, రసెల్, స్మాల్,రాబిన్ స్మిత్, అలెక్‌స్టివార్ట్.

అనుభవిసిలైన క్రికెట్ ప్రొఫెషనల్ జట్టుగా ఇంగ్లాండ్ జట్టుని అంటారు. అయితే ఇటీవల కాలంలో ఇంగ్లాండ్ జట్టు కష్టాల కడలిలో మునిగితేలుతుంది. 1987 రిలయన్స్ కప్ పోటీలలో సెమి ఫైనల్ చేరుకున్న ఇంగ్లాండ్ ఆస్ట్రేలియా చేతిలో భంగుతింది.

ఇటీవల జరిగిన 'యాషిస్' సిరిస్‌లో కూడా ఇంగ్లాండ్ చిత్తుచిత్తయింది. అయితే యాషిస్ వన్ డే సిరిస్ ఇంగ్లాండ్ చేజిక్కుంచుకుందన్న విషయం గమనించాలి. కెప్టెన్‌గా గూచ్ ఎంతవరకు నెట్టుకు వస్తాడనేది చేచిచూడాల్సిందే. కొందరు అనుభవజ్ఞులతో పాటు యువ రక్తంతో నెహ్రూ కప్‌లో పాల్గొంటున్న ఇంగ్లాండ్ జట్టులో అలెన్ లాంబ్ బ్యాటింగ్ ధాటి విజయంలో కీలకం అవుతుంది. బౌలింగ్ విషయంలో కూడా ఇంగ్లాండ్ పరిస్థితి మెరుగే అని చెప్పాలి.

ఆస్ట్రేలియా !!

అలెన్ బోర్డర్ (కెప్టెన్) జెఫ్‌మార్ష్, బూన్, హెవీ, అల్లన్‌బూన్, మెర్వ్ హ్యూస్, కీన్‌జోన్స్, లాసన్, టిమ్‌మే టామ్ మూడీ, సైమన్ లడోనెల్ మార్సుటెలర్స్ పీటర్, టెలర్ స్టీవ్‌వా,

ఆస్ట్రేలియా జట్టు యిప్పుడు మాంచి ఫామ్‌లో వుంది. కెప్టెన్సీ బోర్డర్‌కు అప్పచెప్పింది. రిలయన్స్ కప్ బోర్డర్ నాయకత్వంలోని ఆస్ట్రేలియా చేజిక్కుంచుకుందన్న విషయం తెలిసిందే. ఇటీవల ఇంగ్లాండ్‌ని చిత్తుచిత్తుచేసి యాషిస్ సీరిస్‌ని ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది.

మంచి బ్యాటింగ్ లైనప్ వున్న ఆస్ట్రేలియాకు బౌలర్‌లు మంచి దూకుడు మీద వుండటంతో ఆ జట్టు పరిస్థితి బావుంది. మార్ష్, టెలర్, జాన్స్ స్టీవ్‌వా, బోర్డర్‌లు బ్యాటింగ్‌లో ఎక్కువసేపు నిలబడితే ఎదుటి జట్టు చిక్కుల్లో పడినట్లే.

మీడియం పేసర్ సైమన్ ఒడోనెల్ రిలయన్స్ కప్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. పాకిస్తాన్‌ని సెమీస్‌లో మట్టి కరిపించి రిలయన్స్ కప్ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాకు స్థానం కల్పించాడు. కొంతకాలం కాన్సర్ వ్యాధితో బాధపడిన ఒడోనెల్ తిరిగి పుంజుకొని నెహ్రూ కప్‌లో విజృంభించటానికి వచ్చాడు.

మెర్వ్‌హ్యూస్, లాసన్, ఆల్లర్‌మాన్‌లు నెహ్రూ కప్‌లో ఎలాంటి సంచలనం సృష్టిస్తారో అని ఆతృతగా ఎదురు చూస్తున్నారు క్రికెట్ అభిమానులు.

పాకిస్తాన్

పాకిస్తాన్ జట్టుకి ఇమ్రాన్ కెప్టెన్సీ, పెట్టని కోటవంటిది. ఇమ్రాన్ మొత్తం జట్టుని కనుసైగతో కట్టిపడవేయగల కమాండ్ వున్నవాడు. కాబట్టి జట్టులో అతని పేరు పేర్కొంటే చాలనే భావించాలి. ఇమ్రాన్ నాయకత్వాన పాక్ జట్టు బలవత్తరమైన జట్టుగా రూపొందింది. మంచి బ్యాటింగ్ తోపాటు పాక్‌కు మంచి ఫాస్ట్ బౌలర్లు కూడా వున్నారు. అయితే అబ్దుల్ ఖాదిర్‌స్పిన్ వారి సంచలన ఆయుధం.

మియాందాద్ బ్యాటింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. ఆఖరి బంతి వరకు తెగించి ఆడగల మియాందాద్‌ని త్వరగా గ్రౌండ్ నుంచి బయటకు పంపించటానికి చూస్తారు ఎదుటి జట్టు బౌలర్లు. మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ కూడా పరవాలేదన వచ్చు. సలీం మాలిక్ అవసరమైనప్పుడు ఎంత స్పీడ్‌గా, ధాటిగా బ్యాటింగ్ చేయగలడో తెలిసిందే. నెహ్రూ కప్‌లో ఇమ్రాన్ ఎత్తులు ఎంతవరకు ఫలిస్తాయో ఎదురు చూడాల్సిందే.

శ్రీలంక

అర్జున రణతుంగ (కెప్టెన్) రవిరత్నాయకే, మహానామా, కురుప్పు, అరవిందడిసిల్వా, గురుసింఘే, తిలకరత్నే, అతుల సమరశేఖర, లలిత మాన్ ఫెర్నాండో, గెమ్‌లాబ్రాయ్, చంపకరామనాయకే, అశోక్ డిసిల్వ, అసురసిరి, కపిలగుణవర్ధన్.

నెహ్రూ కప్‌లో విజయావకాశాలు తక్కువ ఉన్న జట్టుగా శ్రీలంక జట్టును భావిస్తున్నారు. అయితే ఎదుటి జట్టుని కొన్ని సమయాలలో వణికించే జట్టుగా లంకకి పేరుంది...కారణం ధాటిగా బ్యాటింగ్ చేసే లైన్ ఉండటమే. యువ ఆటగాళ్లు ఎక్కువమంది వున్న లంక బౌలింగ్‌లో మీడియం పేసర్లు రాణించే అవకాశాలున్నాయి. ఫీల్డింగ్ లంక కొంత జాగ్రత్త వహిస్తే శ్రీలంక విజయావకాశాలు మెరుగవుతాయి.

ఇండియా

శ్రీకాంత్ (కెప్టెన్), రవిశాస్త్రి, (వైస్ కెప్టెన్), సిద్దూ, కపిల్‌దేవ్, వెంగ్ సర్కార్, అజహరుద్దీన్, అమర్‌నాథ్, మనోజ్ ప్రభాకర్, సంజయ్ మంజ్రేకర్, అర్షాద్ అయూబ్, చేతన్ శర్మ, కిరణ్‌మోరే, అజయ్‌శర్మ, రమణ్‌లంబా.

ఇటీవల భారత్ జట్టు పరిస్థితి క్రీడాభిమానులను నిరుత్సాహపరిచింది. వెస్టిండీస్‌లో వెంగ్ సర్కార్ నాయకత్వంలో వెస్టిండీస్‌కు ఏ మాత్రం ప్రతిఘటన ఇవ్వకపోవటం, ఆ తర్వాత క్రికెటర్ల బహిష్కరణ వంటి విషయాలు భారత జట్టు పరిస్థితి ఏమవుతోందా అన్నంత స్థితికి తీసుకువచ్చింది.

అయితే ఇటీవల జరిగిన దేవధర్ ట్రోఫీలో తిరిగి భారత్ జట్టు మంచి ఊపులో వున్నట్టు తెలిసింది. కెప్టెన్ పదవి శ్రీకాంత్‌ని వరించటం... తిరిగి అమర్‌నాథ్ ప్రవేశించటం... భారత క్రికెట్ అభిమానులకు అత్యంత ఉత్సాహం కలుగుజేసింది.

ప్రపంచంలో మరే ఇతర క్రికెట్ జట్టుకి లేనంత పటిష్టమైన బ్యాటింగ్ లైన్ ఇండియాకు వుందని క్రికెట్ పండితులు పేర్కొనటం జరిగింది. క్రికెట్ మాస్టర్ బ్యాట్స్‌మన్ గవాస్కార్ రిటైర్ అయినప్పటికి భారత బ్యాటింగ్ పటిష్టమైన స్థితిలో వుంది. కెప్టెన్సీ భారంతో వెంగి కంప్యూటర్ల సూపర్‌స్టార్ బ్యాట్స్‌మన్ అయినప్పటికి రాణించలేకపోవటం యిప్పుడు ఆ భారం లేకపోవటంతో తిరిగి వెంగి ఫ్రీగా బ్యాటింగ్ ధాటి చూపించవచ్చు. కపిల్ విషయం కూడా అలాంటిదే అని చెప్పవచ్చు.

శ్రీకాంత్, సిద్దూ, లాంబా, అమర్‌నాథ్, వెంగ్‌సర్కార్, కపిల్‌దేవ్, అజహరుద్దీన్, రవిశాస్త్రిలతో పాటు సంజయ్ మంజ్రేకర్, మనోజ్ ప్రభాకర్, మోరే, అజయ్, చేతన్, అయూబ్‌లు బ్యాటింగ్‌లో తమ వంతు రాణించే అవకాశాలున్నాయి. కనుక బ్యాటింగ్ విషయంలో భారత్‌కు ఎటువంటి సమస్యా లేదు.

బౌలింగ్ విషయంలో ప్రధానంగా కపిల్‌పైనే ఆధారపడవలసి వస్తుంది. అయితే... మిగతా మీడియం పేసర్స్ రాణిస్తే... మన స్పిన్నర్లు తమ వంతు కర్తవ్యం నిర్వహిస్తారు. బ్యాటింగ్‌లో వున్నంత పటిష్టంగా, బౌలింగ్‌లో భారత్‌కు లేదన్న వాదం సరియైందికాదు. భారత్ స్పిన్నర్లు గతంలో ఎన్నో సంచలనాలు సృష్టించారు... ఈసారి ఆ వంతు బాధ్యత అర్షాద్ అయూబ్, శాస్త్రిలు నిర్వర్తించవలసి వుంటుంది. కాని మోరే వికెట్ కీపింగ్ చెప్పుకోదగ్గ శ్రేణిలోనే వుందని చెప్పవచ్చు.... శ్రీకాంత్ కెప్టెన్సీ నిర్వర్తించటంలో ఎలాంటి సమస్యలు ఉంటకపోవచ్చు. భారత జట్టులో కెప్టెన్స్ (మాజీ) ఎక్కువ అయ్యారన్నది నెహ్రూ కప్ సందర్భంలో పెద్ద డోక్ అయింది.

- నూతలపాటి నూతన్

నెహ్రూ కప్ క్యాలెండర్

అక్టోబర్ 15	ఇంగ్లండ్X శ్రీలంక (న్యూఢిల్లీలో)
అక్టోబర్ 19	ఆస్ట్రేలియా X ఇంగ్లండ్ (హైదరాబాద్‌లో)
	వెస్టిండీస్ X శ్రీలంక (రాజ్‌కోటలో)
అక్టోబర్ 21	వెస్టిండీస్ X ఆస్ట్రేలియా (మద్రాసులో)
అక్టోబర్ 22	ఇండియా X శ్రీలంక (అహమ్మదాబాద్‌లో)
	పాకిస్తాన్ Xఇంగ్లండ్ (కటక్‌లో)
అక్టోబర్ 23	ఇండియా Xవెస్టిండీస్ (న్యూఢిల్లీలో)
	పాకిస్తాన్ X ఆస్ట్రేలియా (బొంబాయిలో)
అక్టోబర్ 25	ఇండియా Xఇంగ్లండ్ (కాన్పూర్‌లో)
	పాకిస్తాన్ X వెస్టిండీస్ (చండీగఢ్‌లో)
	ఆస్ట్రేలియా X శ్రీలంక (గోవాలో)
అక్టోబర్ 27	ఇండియా Xఆస్ట్రేలియా (బెంగుళూరులో)
	పాకిస్తాన్ X శ్రీలంక (లక్నోలో)
	ఇంగ్లండ్ X వెస్టిండీస్ (న్యూఢిల్లీలో)
అక్టోబర్ 28	ఇండియా X పాకిస్తాన్ (కలకత్తాలో)
అక్టోబర్ 30	సెమీఫైనల్స్
	1 X 3 - (బొంబాయిలో)
	2 X 4 - (నాగపూర్‌లో)

విశ్వదర్శనం

సూపర్ 301 వల్ల ఏ ముప్పూ లేదు

ఇటీవల అమెరికా తన వ్యాపార చట్టంలో ఒక కొత్త అధికరణను తీసుకొచ్చింది. 'సూపర్ 301'గా ప్రఖ్యాత చెందిన ఈ అధికరణలో భారతదేశంతో వ్యాపారాన్ని నిషేధించాలని వుంది. భారతదేశం వ్యాపారంలో మోసపూరిత వైఖరి వహిస్తుందని అందుకే ఇటీవలి అమెరికా - భారతదేశాల మధ్య ఎటువంటి వ్యాపార సంబంధాలు వుండవని తేల్చింది. ఈ వార్త వ్యాపార రంగంలోనే సంచలనం సృష్టించింది.

అయితే 'సూపర్ 301'ను పెద్దగా పట్టించుకోనవసరం లేదని, కెసీవాలో జరిగే చర్చల్లో ఈ నిషేధం తొలగిపోతుందని, కూజీ అమెరికన్ రాయబారి పి.కె. కౌల్ తెలియజేశారు. అరుణ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ వారు నిర్వహించిన 'భారత - అమెరికా వ్యాపార సమస్యలు' అన్న సెమినార్‌లో కూడా ఈ విషయం చెల్లడించారు. అమెరికాకు భారతదేశంతో వ్యాపారం చేయడం చేతకావడంలేదనీ, భారతదేశంలో వున్న పెద్ద మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకోవడంలేదనీ ఆయన విమర్శించారు. ఈ విషయాల మీద మనం అమెరికాకు సరైన అవగాహన ఏర్పరచాలని ఆయన అన్నారు.

అమెరికన్ పద్ధతులకు భారతీయ పద్ధతులకూ ఎన్నో తేడాలున్నాయని వారు అన్నారు. అమెరికా 100 శాతం పెట్టుబడి తనదే వుండాలని కోరుకుంటుంది. పైగా వ్యాపారం అక్కడ నుండే చేయాలని అనుకుంటుంది. ఇదంతా ఎంత అసాధ్యమో, 'ఫెరా' లాంటి నిబంధనలు వుంటూన్న విషయం అమెరికాకు తెలియదని ఆయన అన్నారు. పైగా అమెరికా న్యాయవ్యవస్థకు, మన న్యాయవ్యవస్థకు ఎన్నో తేడాలున్నాయి. వాటిని గుర్తించనిదే అమెరికా మనతో వ్యాపారం చేయలేదని అన్నారు. అదే సందర్భంలో మన వ్యాపారస్తులు కూడా స్టాండర్డ్‌ని కాపాడుతూ పెద్ద ఎత్తున ఉత్పాదన చేయాలని ఆయన సూచించారు.

విప్లవ భారతం

"బాలల రక్తంతో తడిసిన జక్కర్ చేతులు"

అవాస్తవాలతో కూడిన వార్తలను ప్రచురించినందుకుగాను నష్టపరిహారం క్రింద కోటి రూపాయలను చెల్లించవలసిందిగా ఢిల్లీ నుంచి ప్రచురించబడుతున్న 'పబ్లిక్ ఆసియా' పత్రికపై లోక్‌సభ స్పీకర్ డాక్టర్ బలరామ్ జక్కర్ దావా వేసారు. ఆ దావా మేరకు ఆ పత్రిక ప్రచురణ కర్త, సంపాదకులకు ఢిల్లీ హైకోర్టు సమన్లు జారీ చేసింది. ఈ నష్టపరిహారం దావాకు లక్ష రూపాయలనుకోర్టు ఫీజుగా చెల్లించారు. నవంబర్ 27వ తేది లోగా ఈ సమన్లకు సమాధానం తెలపాలని హైకోర్టు కోరింది.

ఆగస్టు 89 సంచిక 'పబ్లిక్ ఆసియా'లో "క్యా బలరామ్ జక్కర్ కె హాత్ బచ్చోంకె ఖూన్ సె రంగేహై" (బలరామ్ జక్కర్ చేతులు పిల్లల రక్తంతో తడిసాయా) అనే పేరిట ప్రచురించబడిన వ్యాసం గురించి ఈ దావా దాఖలు చేశారు. ఈ దావాలో ప్రచురణకర్తలు మధ్యప్రకాశ్ లిమిటెడ్, సుప్రీం ఆఫ్ సెట్ ప్రెస్‌లను, సంపాదకురాలు శ్రీమతి ప్రతిమా చతుర్వేది, సహాయ సంపాదకులు శైలేష్‌శర్మ, వ్యాస రచయిత పి.ఎం. పాండేలను ప్రతివాదులుగా పేర్కొన్నారు. ఈ వ్యాసం తప్పులతో, పరువునష్టం కలిగించేదిగా వున్నదని పిటిషన్‌లో పేర్కొన్నారు. భారతదేశం 1947లో విడిపోయిన ప్పుడు మైనారిటీల పిల్లలను బలరాం జక్కర్ హత్య చేసినట్లు ఆ వార్తలో పేర్కొన్నారు. పంజాబ్‌లోని అబోహర్ జిల్లా పండోకోసి గ్రామంలోని వృద్ధులు చెప్పిన ఆధారంగా ఈ వ్యాసంరాసారు. పిల్లల హత్యలు జరిగిన తరువాత ఆ శవాలను ఎద్దులబండిపై తీసుకెళ్లి, సామూహిక దహనం చేయమని బలరాం జక్కర్ ఆదేశించినట్లు ఆ వ్యాసంలో పేర్కొన్నారు.

ఈ వ్యాస ప్రచురణ తప్పులతో కూడినదే కాక జక్కర్‌ను మతతత్వవాదిగా చిత్రిస్తున్నదనీ, జక్కర్ ప్రతిష్టను జాతీయంగానూ, అంతర్జాతీయంగానూ దెబ్బతీసేదిగా వున్నదనీ, పిర్యాదుదారులు పేర్కొన్నారు. ఆగస్టు 22న ఆ పత్రికకు ఒక నోటీసు పంపుతూ వారం రోజులలోగా క్

ఒరులేయని మువరించిన వరవర యుపకియము తన మనంబునెకుగుదా
వొరులకువుపేయుకునికి వరాయణము సమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972

ఎన్నికల తరుణోపాయం

పాలకులు తీసుకొనే కొన్ని చర్యల గురించి ప్రత్యేకించి వ్యాఖ్యానించవలసిన పని ఉండదు. అటువంటి చర్యల అంతర్యం ఏమిటో వాటి నుదుటనే రాసి ఉంటుంది. కేంద్రంలో ప్రధాని శ్రీరాజీవ్‌గాంధీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ఇటీవలి కాలంలో ప్రజలకు అహ్లాదకరమైన కానుకలను ప్రకటిస్తున్నారంటే కేవలం రేపటి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రకటిస్తున్నవి అన్నీ అని తడబాటు అక్కరలేకుండా చెప్పవచ్చు. మన పాలకుల నైజం అది. వారు పుణికి పుచ్చుకున్న అవకాశవాద వారసత్వమట్టిది.

బోఫోర్స్ వంటి కుంభకోణాలలో వరసవరగా వెల్లడౌతున్న సాక్ష్యాధారాల ఆయుధాలతో ప్రతిపక్షం నైతిక రంగంలో తనను ఊరు భంగం చేస్తూ ఉంటే ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తన అధీనంలో ఉన్న బొక్కసాన్ని ఉపయోగించి రెండు చేతులతోను ధనరాసులను దేశం మీదికి గుప్పిస్తూ ఉన్నారు. జవహర్ రోజ్‌గార్ యోజన పేరిట ఈనరికే వెయ్యికోట్ల రూపాయలు గ్రామ గ్రామానికి బట్వాడా చేసినా అలసిపోని 'పాస్తం' ఇప్పుడు నెహ్రూ రోజ్‌గార్ యోజన పేరిట పట్టణ ప్రాంతాలలోని పేదలకు 'దానధర్మ' కార్యక్రమాన్ని చేపట్టింది. ఇక్షరాలు రాని ఇక్షలాది కోట్లాది దరిద్ర నారాయణులకు కుంభకోణాలు, నీతి అనీతులతో పనిలేదని, ఆ పూటకు పుడిసెడు గంజి, పిడికెడు మెతుకులు అర్థించే ఏర్పాటు చేస్తే వోట్లన్నీ తమవే అవుతాయనే ఒక బరోసా కేంద్ర పాలకుల ఎన్నికల తరుణోపాయ పథకాలలో కొట్ట వచ్చినట్టు కనుపిస్తున్నది.

దేశానికి సోషలిస్టు స్వర్గాన్ని స్వప్నించిన మహానుభావుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరుతో జవహర్ రోజ్‌గార్, నెహ్రూరోజ్‌గార్ పథకాలను ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి నిరవించారు. ఈ రెండు పథకాల కింద ఏడాదికి 3,250 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని శ్రీవారు నిర్ణయించారు. జవహర్ రోజ్‌గార్ యోజన ద్వారా గ్రామాలలో ఏటా 100కోట్ల పని దినాలు కల్పించాలని 2,600కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని ఇక్ష్యంగా నిర్ణయించగా నెహ్రూ రోజ్‌గార్ ద్వారా పట్టణ ప్రాంతాలలో సంవత్సరానికి పదిలక్షల పని దినాలు కల్పించి 650కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని నిర్ణయించారు. ఒక వైపు పంచాయతీరాజ్, నగరపాలికల రాజ్యాంగ సవరణ బిల్లులు రాజ్యసభ ఆమోదానికి వేచి ఉన్న తరుణంలోనే ఆదరాబాదరాగా ఈ రెండు ఉపాధి కల్పన బిల్లులను ప్రభుత్వం తీసుకువచ్చింది. పంచాయతీలకు, మునిసిపాలిటీలకు నూతన వ్యవస్థాగత స్వరూపాన్ని కల్పించిన తరువాతనే ఈ బిల్లులను తీసుకువచ్చి ఉంటే ఎంతో బాగుండేది. ఈ పథకాల అమలుకు అవసరమైన ప్రత్యేక యంత్రాంగాన్ని పంచాయతీలు, మునిసిపాలిటీలలో ఏర్పాటు చేయడానికి ఆ విధంగా ఈ పథకాలు మరింత పకడ్బందీగా అమలు కావడానికి ఫలితాలు అవన్నులకు అవసరంలో ఉన్న వారికి అందేటట్టు చేయడానికి అది ఎంతగానో ఉపకరించి ఉండేది. అయితే రాజ్యాంగ సవరణ బిల్లులు ఆమోదం పొందుతాయో లేదో ఇప్పటికీ ఇంచుక సందేహాస్పదంగానే ఉంది. ఈలోగా పుణ్యకాలం కాస్త దాటిపోతుంది. అందుచేతనే వాయువేగ మనో వేగాలతో జవహర్ నెహ్రూ రోజ్‌గార్ పథకాలను ప్రవేశపెట్టి అమలు ప్రారంభించారనే సంగతి రుజువౌతూనే ఉంది.

వాస్తవానికి నెహ్రూరోజ్‌గార్ పేరిట పట్టణ ప్రాంతాలలో ఉపాధి కల్పన కోసం ప్రధాని మొన్న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన పథకం సమగ్రంగా తయారు కానే లేదు. అది ఇంకా పురిట్లోనే ఉంది. ఈ పథకం ద్వారా మునిసిపాలిటీలు అమలు చేయవలసిన ఉపాధి ఉపాయాలకు సంబంధించిన మార్గ దర్శక సూత్రాలను త్వరలో తెలియజేస్తామని ప్రధాని ప్రకటించారు. ఈ పథకం ద్వారా పట్టణాలలో ఏ ఏ పనులు చేపడతారనేది పూర్తిగా వెల్లడి కాలేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ మాత్రం లోక్యం ఉండటానికి వీలులేని విధంగా ఈ పథకం అమలు జరుగుతుందనేది రూఢి అవుతున్నది. అధికారాన్ని అట్టడుగు స్థాయికి వికేంద్రీకరిస్తున్నామని చెప్పుకునే శ్రీ రాజీవ్‌గాంధీ నెహ్రూ రోజ్‌గార్ ద్వారా మళ్లీ మరొక్కసారి రాష్ట్రాలను పక్కకు తప్పించి అవమానపరిచే పనికి తలపడ్డారనే విమర్శ రావడంలో అనౌచిత్యం ఏమీ ఉండదు. సకాలంలో ఎన్నికలు జరిగితే నెహ్రూ రోజ్‌గార్‌ను అమలు చేసే అధికారం కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వానికి గట్టిగా ఇంకో మూడు మాసాలు మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత అధికారంలోకి ఎవరొస్తారో, వారు దీనిని కొనసాగిస్తారో లేదో చెప్పలేము. అటువంటిది ఈ మూడు మాసాల భాగ్యానికే దీనిని ఎందుకు ప్రవేశపెట్టవలసి వచ్చింది? అనే ప్రశ్నకు జవాబు జగద్విదితం. పథకం ప్రయోజనాలు ప్రజలకు అందినా అందకపోయినా, ఈ పథకం పేరిట ప్రచారం మాత్రం ఆర్భాటంగా జరిగి వోటు చేవలు కొల్లలుగా వలలో పడే అవకాశం మెండుగా ఉంది.

చివరగా ఇంకొక విషయం కూడా చెప్పుకోవలసి ఉంది. ఇటువంటి వశీకరణ పథకాల వెనుక ఉన్న ఉద్దేశాలు ఏమైనప్పటికీ, ఇందులో దళారులు తినగలిగినంత తినగా ప్రజలకు తాత్కాలికంగానైనా కొంత మేలుజరుగుతుందన్నదిశాయం. అంత వరకు అది హర్షదాయకం.

ఓటర్లనుఆకర్షించే పార్టీలప్రయత్నాలు

రాష్ట్రంలో రానున్న ప్రతిష్టాకరమైన ఎన్నికల సమరానికి తెలుగుదేశం, కాంగ్రెస్ (ఐ), పార్టీలు సర్వసన్నాహాలు చేసుకుంటున్నాయి. పార్టీకి దూరమయిన ఆయా వర్గాల వారికి రాయితీలు యిచ్చి దగ్గర కుచేరవేయాలని , తెలుగుదేశం ప్రయత్నిస్తుండగా, దర్నాలు, అరెస్టులవంటి కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను ఆకర్షించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది.

రానున్న ఎన్నికలు దేశవ్యాప్తంగా కీలకమైనవి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు మరింత కీలకమైనవి. తెలుగుదేశం, కాంగ్రెస్ (ఐ) పార్టీల భవిష్యత్తును, అస్తిత్వాన్ని ఈ ఎన్నికలు నిర్ధారిస్తాయి. ఈ ఎన్నికల్లో గెలిచే పార్టీకి మరో పదేళ్లవరకు సుస్థిర భవిష్యత్తు, ఓడిన పార్టీకి మళ్ళీ కోలుకోలేనంతగా అధోగతి ప్రాప్తించే అవకాశముందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈ కారణంగా ఉభయ పార్టీల నాయకులు గెలుపుకోసం పట్టుదలగా పనిచేస్తున్నారు.

అయితే ఉభయ పార్టీల నాయకులు పైకి చెప్పుకున్నంతగా ప్రజలనాడి ఎవ్వరివైపు ప్రస్ఫుటంగా కనిపించటంలేదు. బోఫోర్స్ కుంభకోణాన్ని శ్రీ రాజీవ్‌గాంధీ వ్యతిరేక ప్రచారానికి ఎంతగా వాడుకోవాలో అంతగా వాడుకునేందుకు తెలుగుదేశం పార్టీ, దాని మిత్ర పక్షాల నాయకులు ప్రయత్నిస్తున్నారు. అయితే ఎన్.జి.వోల సమస్య ప్రధానంగా మిగిలి వుంది. 53 రోజుల సమ్మె కాలానికి జీతం ఇవ్వడంతో పాటు పెక్కు ఇతర డిమాండ్లను నెరవేర్చకపోతే నిరవధిక సమ్మెకి దిగడం ఖాయమని ఎన్.జి.వో. నాయకులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను కూడా సామకూలంగా పరిష్కరించుకోవాలని ఆదుర్దాపడుతున్నది. ఇందుకోసం 53 రోజుల సమ్మె కాలానికి వేతనాన్ని ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నా ఆశ్చర్య పోవలసిన అవసరం లేదు.

పనిలో పనిగా రైతులను కూడా ఆకర్షించేందుకు తెలుగుదేశం నాయకులు అనేక కార్యక్రమాలు చేట్టారు. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవలసింది కర్షక చైతన్య సదస్సుల గురించి. కర్షక పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ చంద్రబాబునాయుడు చిత్తూరు జిల్లాలోని 15 శాసన సభా నియోజకవర్గాలలో జరిపిన ఈ సదస్సులు విజయవంతమయ్యాయి. రైతుల సమస్యలు ప్రత్యక్షంగా వారినే అడిగి తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకొనేందుకు ఉద్దేశించిన ఈ సదస్సులకు లక్షకు పైగా రైతులు హాజరయ్యారు. ఈ సదస్సులు ఇచ్చిన స్ఫూర్తితోనే శ్రీ చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రైతులలోకి చొచ్చుకొని వెళ్లేందుకు ఆలోచనలు చేస్తున్నారు. శ్రీ చంద్రబాబునాయుడు సారథ్యంలో రాజమండ్రిలో వచ్చే నెలలో జాతీయ ఫ్రంట్ తలపెట్టిన అఖిల భారత కిసాన్ ర్యాలీని జయప్రదం చేసేందుకు తెలుగుదేశం నాయకులు పథకాలు రూపొందిస్తున్నారు. లక్షలాది మంది రైతులను సమీకరించాలని యత్నాలు చేస్తున్నారు. వంగవీటి మోహనరంగారావు హత్యవల్లనైతేనేమి, శ్రీ ముద్రగడ పద్మనాభం రాజీనామావల్లనైతేనేమి పార్టీ ప్రాబల్యం తగ్గిన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో తిరిగి పుంజుకునేందుకు ఈ కిసాన్ ర్యాలీ అవకాశం కల్పిస్తుందని వారు ఆశాభావంతో ఉన్నారు. వీటన్నింటికి తోడు ముఖ్యమంత్రి నిర్విస్తున్న బ్రహ్మర్షి విశ్వామిత్ర చిత్రం ఉండనే ఉంది. అట్టడుగువర్గాలను, మధ్య తరగతి ప్రజానీకాన్ని, యువతను పెద్ద ఎత్తున ఆకర్షించి ఈ చిత్రం పార్టీకి ఓట్ల వర్షాన్ని కురిపించగలదని వారు గట్టిగా విశ్వసిస్తున్నారు.

కాంగ్రెస్ విషయానికొస్తే డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షుడైన తర్వాత పార్టీ కార్యక్రమాలు పెరిగాయి. కోటి సంతకాల ఉద్యమం, జైళ్లభరో కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. బాగా పనిచేస్తే కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావచ్చుననే ఆశాభావం కాంగ్రెస్ కార్యకర్తల్లో వ్యక్తమవుతున్నది. అయితే పార్టీకి గుర్తింపు కొంత పెరుగుతున్నదని భావిస్తున్న తరుణంలో అసమ్మతి పెల్లుబుకుతున్నందువల్ల ఇది ఎందుకు కొరగాకుండా పోతున్నది. డి.సి.సి. పదవులలో 50 శాతం ప్రాతినిధ్యం కావాలని ఎస్.సి., బి.సి. వర్గాల నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ విషయంలో జరుగుతున్న రభస దర్శనీయాంశంగా మారింది. డాక్టర్ చెన్నారెడ్డి పునర్ వ్యవస్థీకరించిన 11 జిల్లాలలో 5 జిల్లాల డి.సి.సి. పదవులు ఈ వర్గం వారికి ఇవ్వాలని ఈ మేరకు అదిష్టాన వర్గం ఆదేశించదని వారు అంటుండగా అటువంటి ఆదేశం ఏదీ లేదని డాక్టర్ చెన్నారెడ్డి అంటున్నారు. అధిష్టానవర్గం మాత్రం ఉలకడం పలకడం లేదు. దీనితో ఈ నెల 25వ తేదిన సదస్సు జరుపుతామని ఈ వర్గాలకు చెందిన అసమ్మతి వాద నాయకులు ప్రకటించారు. వారి ఎత్తులను చిత్తు చేయడానికి నల్గొండ, హైదరాబాద్ డి.సి.సి. అధ్యక్ష పదవులకు శ్రీ పురుషోత్తమరెడ్డి, శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డిలతో శ్రీ చెన్నారెడ్డి రాజీనామాలు చేయించారు. అయినప్పటికీ సదస్సు జరుపుతామని ఎస్.సి., బి.సి. నాయకులు అంటున్నారు. ఇది కాంగ్రెస్‌లో ప్రస్తుతం నెలకొనివున్న పరిస్థితి. డాక్టర్ చెన్నారెడ్డి మాత్రం ఇదేమీ పట్టించుకోకుండా పార్టీ తరపున తెలుగుదేశంపై ఆందోళనకు మరిన్ని పథకాలను రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగానే మునిసిపాలిటీలకు ప్రభుత్వం చెల్లించవలసివున్న బకాయిలను రాబట్టుకొనేందుకు మునిసిపల్ వైర్నన్న ధర్నా కార్యక్రమాన్ని ప్రకటించారు. కాని ఇంతకైతె అన్నట్లుగా పెరుగుతున్న ఇంటిలో పోరును ఆయన అదుపులో పెట్టలేక పోతున్నారు.

కె. వేణుగోపాల్
(హైదరాబాద్)

మంచిమాట

ఈ లోకమందు వైరము ఎప్పటికిని వైరమువలన జయింపబడదు. ఆ వైరము ప్రేమవలనే జయింపవలయును.

- ధమ్మపదము.

పెట్టుబడి దాహాన్ని తీరుస్తున్న అగ్ని రుతువు

పారిశ్రామిక విప్లవం ఎన్ని రకాల వైపరీత్యాలు సృష్టిస్తుందో ఇంకా చేసి చూడాల్సి వుంది. ప్రకృతి తన మీద కొనసాగుతున్న ఈ దాడికి ఎప్పటికప్పుడూ జవాబు చెప్తూనే వుంది. అలాంటి ప్రతిఘటనే ఉత్తర అమెరికా అడవుల్లో ఒక కొత్త రూపంలో ప్రారంభమైంది. ఉత్తర కెనడా నుండి దక్షిణాన మెక్సికోలో యుకాటన్ పీఠభూమి వరకూ చాలా దట్టమైన, విశాలమైన అడవి ప్రాంతం వుంది. ఆ అడవిలో ఇప్పుడు అగ్నిదే రాజ్యం. ప్రకృతి దావానలమై తన మీద ఇన్నాళ్లూ జరిగిన హింసకు సమాధానం చెప్తోంది.

అడవులలో కార్చిచ్చులు రగలడం అది నుండి వుంది. అది అడవి పునర్నిర్మాణానికి దోహదపడే ఒక ప్రకృతి సూత్రం. కాని ప్రస్తుతం చెలరేగుతున్న దావానలం మనం సృష్టించుకున్న వైపరీత్యమే. భూగోళ ఉష్ణోగ్రత పెరిగి, వాతావరణంలో హానికరమైన వాయువులు చేరి భూమి వాతావరణానికి ఎనలేని నష్టాలను కలిగిస్తున్నాయి. దీనిని "గ్రీన్ హౌస్ ఎఫెక్ట్" అంటారు. పారిశ్రామిక కాలుష్యం, క్లోరో ఫ్లూరో కార్బన్స్ అనే రసాయనాల కాలుష్యం రెండూ కలిసి భూ వాతావరణాన్ని కాపాడే ఓజోన్ పొరను దెబ్బతీసాయి. ఆ పొర దెబ్బతినడం వల్ల సూర్యరశ్మిలోని ప్రమాదకరమైన కిరణాలు భూమి మీదకు వచ్చి ఉష్ణోగ్రతను పెంచి ఎన్నో వైపరీత్యాలకు దారి తీస్తున్నాయి. ఆ ప్రమాదకరమైన అల్ట్రా వైలెట్ కిరణాలు మనుషుల్లో క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన రోగాలకు కూడా దారితీస్తాయి.

ప్రస్తుతం ఉత్తర అమెరికా ప్రాంతాన్ని భయభీతావహంగా మార్చేసి ఎన్నో మిలియన్ డాలర్ల నష్టాలకు దారితీసి, వేలాది మంది తరలింపుకు కారణమైన అడవి దహనాలు కూడా ఈ గ్రీన్‌హౌస్ విషవాయువుల ఫలితాలే. కెనడాలోని మొత్తం 10 రాష్ట్రాలలో 5 రాష్ట్రాలు అగ్నితో పోరాటానికి దిగాయి. మొత్తం 8.2 మిలియన్ ఎకరాల భూమి కాలిబూడిదైపోయింది. "గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదాలలో పోల్చుకుంటే ఈ సంవత్సరం చాలా నయం" అని అడవుల అగ్నిమాపక అధికారి డెనిస్ డ్యూబ్ పేర్కొన్నారు. గత సంవత్సరం జరిగిన భూనష్టం 3.28 మిలియన్ హెక్టార్లు పశ్చిమ ప్రాంతమైన మానిటోబా నుండి ఈ సంవత్సరం 25,000 మంది ప్రజల్ని హఠాహఠిన తరలించాల్సి వచ్చింది. జూలైలో జరిగిన అగ్ని ప్రమాదాన్ని అరికట్టడం ఎవరికీ సాధ్యం కాకపోవడం వల్ల ఈ చర్యకు పాల్పడాల్సి వచ్చింది. ఒక దశలో అయితే పరిస్థితి ఎంతగా విషమించిందంటే రాష్ట్ర అత్యవసర పరిస్థితి శాఖ మంత్రి ఆల్బర్ట్ డ్రెజర్ మానిటోబాలో 'ఎమర్జెన్సీ' ప్రకటించారు. ఉత్తర మానిటోబా మొత్తానికి మొత్తం అగ్నిగోళంగా మారింది.

అమెరికాలోని పరిస్థితి కూడా దాదాపు అలాగే వుంది. పశ్చిమ ప్రాంతంలోని ఓరిగాన్ అనే ప్రాంతాన్ని అగ్ని నుండి రక్షించడానికి సైన్యాన్ని తరలించవలసి వచ్చింది. అక్కడ గత సంవత్సరం 2.2 మిలియన్ ఎకరాల భూమి నష్టపోతే ఈ సంవత్సరం 1.4 మిలియన్ ఎకరాలే వుంది. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం నష్టం తక్కువైనా అడవులకు మాత్రం తీరని లోటేనని అధికార్లు అంటున్నారు. గత 78 ఏళ్లల్లో ఇంత భయానకమైన దావానలం సంభవించడం మళ్లీ గత సంవత్సరం నుంచేనని అమెరికా అటవీ శాఖ వారు ప్రకటించారు.

గత సంవత్సరం మంటల్లో చిలువైన అడవి ప్రాంతంతో పాటు, అమెరికాలోని అతిచిలువైన ప్రఖ్యాత "యెల్లో స్టోన్ నేషనల్ పార్క్" అనే జంతు సంరక్షణశాల కూడా తగలబడిపోయి తీరనిలోటును చేకూర్చింది. ఇదాహో, ఓరిగాన్, వాషింగ్టన్, మోంటానా, కాలిఫోర్నియాల్లో మొత్తం 60 పెద్ద పెద్ద భవనాలను నష్టపరిచి వేలాది మందిని నిర్వాసితులను చేసింది. ఈ అగ్ని ప్రమాదం, ఈ ప్రమాదాలను ఆపడం ఎవరి తరమూ కావడంలేదు. ఆ ప్రాంతంలో పిడుగులూ, పెరిగాలులూ ఎక్కువ కావడం చేత కొత్త కొత్త మంటలు మళ్లీ మళ్లీ పుడుతూనే వుంటాయి.

యూకాటన్ పీఠభూమి మీద నిరంతరంగా ఐదు నెలల పాటు సాగిన దావానలం 370,000 ఎకరాల అటవీ భూమిని నష్టపరిచింది. ఇంత అడవిని మళ్లీ సృష్టించాలంటే ఎంతలేదన్నా మనకు 70 సంవత్సరాలకు తక్కువ పట్టదు. అగ్ని ప్రమాదాలకి ముఖ్య కారణం మెరుపులు, పిడుగలే తప్ప మనుషుల అలక్ష్యం కాదని, అధికార్లే అంటున్నారు. గత రెండు దశాబ్దాలుగా అడవులలో అగ్ని ప్రమాదాల సంఘటనలు పెరిగిపోయాయని శాస్త్రజ్ఞులు అంటూన్నారు. దీనికి వాతావరణంలో వచ్చిన మార్పులే కారణం అని, వారు స్పష్టంగా చెప్తున్నారు. మరో ప్రక్క అడవి సంపద మీద వ్యాపారం చేసుకునే వారికి ఎన్నో కోట్ల నష్టం జరుగుతోంది. అడవిలోని కలప ఇతర వస్తువులను వ్యాపారం చేసే వారు, అడవులలో కాంట్రాక్టు పనులు చేసే వారు అధికంగా నష్టపోయారు. ప్రభుత్వం మీద వాతావరణ సంరక్షణకై ఈ వ్యాపారస్తులు కాంట్రాక్టర్లు ఇప్పుడు పత్తిడి తీసుకొస్తున్నారు.

మన సమాజంలో ఒక వైచిత్ర్యాన్ని చూపడానికి ఈ అడవి దహనాలు చక్కటి ఉదాహరణ. లాభాల వెనుగులాటలో ముందూ వెనక చూసుకోకుండా, పెట్టుబడే సర్వస్వం అయి రాజ్యమేలితే, అటు ప్రజల శ్రేయస్సు ఇటు ప్రకృతి శ్రేయస్సు అన్నీ నాశనం అవుతాయి. కాని వుండి వుండి అవే తిరగబడితే అప్పుడు అసలైన కంగారు మొదలవుతుంది. ప్రజలుగాని, ప్రకృతిగాని తిరగబడి దావానలమై చుట్టేసినప్పుడు పెట్టుబడి పునాదులు కదులుతాయి. అప్పుడిక చేసిన పొరపాట్లు గుర్తుకొస్తాయి. అందుకే కాలం చేయి దాటిపోక ముందే పెట్టుబడిదార్ల దాహం నుండి ప్రకృతిని రక్షించుకోవాలి, మనల్ని మనం కాపాడుకోవాలి.

- కె. అనూరాధ

రాజీనామాలే ఉత్తమం

రాష్ట్ర పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు డా. మర్రి చెన్నారెడ్డి వ్యవహార సరళిని నిరసిస్తూ, మాజీమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) సీనియర్ నాయకుడు శ్రీ కె. కేశవరావు పార్టీ పదవికి రాజీనామా చేయటం సముచితంగా వుంది. చెన్నారెడ్డిగారి నాయకత్వంలో బలహీనవర్గాలకు, మైనారిటీలకు గుర్తింపు గాని, గౌరవంగానీ లేవని గతంలో ఆయన ముఖ్యమంత్రిగా వుండగానే రుజువయింది. ఆత్మగౌరవం గల వారెవరూ, ఆయన నాయకత్వం క్రింద పనిచేయలేరని రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన విషయమే. బలహీనవర్గాల నాయకుడని చెప్పుకుంటున్న రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి ఒకరు తన కుటుంబ సభ్యులకే పదవులు వచ్చేలా చూసుకుంటూ బలహీనవర్గాలవారికి అన్యాయం జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు మౌనం వహించటం కూడా గమనార్హం.

-జి. ఆర్కె
హైదరాబాద్

రెంటచింతల 'సైదమ్మ' !

రాజకీయ (వి) నాయకుల అండదండలతో నేడు రెంటచింతల్లాంటి (అ) భక్షక భట నిలయాల్లో క్షణం, క్షణం-నిమిషం, నిమిషం... గంగారామ్ లాంటి భక్షక భటుడు క్రూరుడుగా, హీనుడుగా మారుతున్నాడు! సైదమ్మ ల్లాంటి ఆడపడుచుల మాన ప్రాణాలు మింగుతున్నాడు- పూజ్య బాపూ పుట్టిన్రోజు సాక్షి! వేకువచీల్కుకు ఉదయించే మార్నుడు సాక్షి!

కిరాయి గుండాల చేతుల్లో, కాల్చుల్లో మానం కోల్పోయినది- మన చెల్లి ప్రాణాలు బలిపెట్టినది- జాతి మాణిక్యాలు!!

రాజకీయ నాయకులూ -
పోలీసు అధికారులూ -
నైతిక బాధ్యత మీదండి!
సిగ్గున తలలొంచండి!

-షేక్ సలీంజానీ
చేబ్రోలు

కోర్టు తీర్పులపై ఎంత ప్రేమో...!?

ఈమధ్య దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలవారికి మన కోర్టులపైన ఎనలేని విశ్వాసం ఏర్పడినట్లు కనిపిస్తోంది. అయోధ్యలోని రామజన్మభూమి స్థలం వివాదంగా కోర్టు పరిశీలనలో ఉంది కనుక, విశ్వ హిందూ పరిషత్ తదితర సంస్థలు నవంబర్ 9న రామజన్మభూమిలో రామ మందిర శంకుస్థాపన విరమించుకోవాలనీ, కోర్టు తీర్పు వచ్చేవరకూ ఆగి, ఆ తర్వాత కోర్టు తీర్పుమేరకు నడచుకోవాలని వారు సూచిస్తున్నారు. రామజన్మభూమి గురించి కోర్టులు తీర్పు ఇవ్వజాలవనీ, అది కోర్టుల పరిధికి మించిన విషయమనీ పేర్కొంటూ, విశ్వహిందూ పరిషత్ శంకుస్థాపన జరిగితీరుతుందని ప్రకటించింది. కోర్టు తీర్పులను అంగీకరించకపోవటం ప్రజాస్వామ్య విరుద్ధమని వామపక్షవాదులు, కాంగ్రెస్, జనతాదళ్ తదితర సంస్థల నాయకులు చెబుతూ విశ్వహిందూ పరిషత్‌ను దుయ్యబడుతున్నారు.

కోర్టులపట్ల ఇంతటి ప్రేమ పిరికి రామజన్మభూమి వ్యవహారంలోనే రావడం గమనార్హం. ఖురాన్‌పై కోర్టులు తీర్పు ఇవ్వజాలవని రాజీవ్‌గాంధి ఒత్తిడి తెచ్చి కోర్టులో ఖురాన్‌పై కేసు ఎత్తివేయించినపుడు, షాబానో కేసు విషయంలో సుప్రీంకోర్టు తీర్పునే ప్రత్యేక శాసనం ద్వారా రద్దు చేయించినపుడు కోర్టులు గుర్తుకు రాలేదా వీరికి?

రేపు, రామజన్మభూమి కేసులో కోర్టు తీర్పు హిందువులకు అనుకూలంగా వస్తే.. కోర్టు తీర్పుకు ముస్లింలు నిబద్ధులు అయ్యేట్లుగా చూడగలరా వీరు?. అది అసంభవం!

-వి. కల్యాణశేఖర్
కాకినాడ

ఎక్కడ రాజీవ్ వైఫల్యం ?

విదేశాంగ విధానంలో రాజీవ్ గాంధి ప్రభుత్వం విఫలమైనదని కొన్ని రాజకీయపక్షాలు విమర్శించటం తప్పు. ఒడిదుడుకులు ఎదురయినా పాకిస్తాన్, నేపాల్, శ్రీలంక దేశాలతో సంబంధాలు ఏమీ చెడలేదు. అత్యంత క్లిష్టమైన తరుణంలో గద్దె ఎక్కిన రాజీవ్ తన శక్తిమేరకు చక్కగా సమస్యలను పరిష్కరించారు.

పొన్నలూరి జానకిరాం
గుంటూరు

నిడదవోలులో రాణావీధి సమస్య

మా ఊరు రాణావీధి మెయిన్‌రోడ్‌తో కలియుచోట డ్రైన్‌పైన కాంక్రీటు దిమ్మలుండేవి. వాటిలో ఒకటి బాగా పాడైపోయి తొలగించబడినది. మిగిలినవి పాక్షికంగా దెబ్బతిని మధ్యన ఖాళీలు వచ్చేశాయి. ఈ పరిస్థితి వాహనాల రాకపోకలకు అత్యంత ప్రమాదకరంగా తయారైనవి. కావున మున్సిపాలిటి వెంటనే తగు చర్యలు తీసుకొని పరిస్థితిని చక్కదిద్దాలి !

పి. మాధవి
నిడదవోలు

అక్కిలేరు ఆక్విడక్టు పునర్నిర్మించాలి!

వెదురుమూడి-నల్లూరు గ్రామాల నరిహద్దులో కేకి డ్రైన్‌పైగల అక్కిలేరు (అక్విడక్టు) బ్రిటిష్ కాలంనాటిది. దీని తూములు యిరుకైనందున, ఏటా వర్షాకాలంలో వెదురుమూడి, నల్లూరు గ్రామాలకు చెందిన వేలాది యకరాలు వరద ముంపునకు గురై రైతులకు విపరీతంగా నష్టం వాటిల్లుతున్నది. అంతేగాక, వెదురుమూడిలో గంగిరెడ్డుల వారికి నిర్మించిన యిండ్లు వల్లంలో నిర్మించినందున ఏటా కేకి డ్రైన్‌కు వచ్చు వరద వలన గొంతులోతు నీటిలో మునిగిపోతున్నవి.

కావున బ్రిటిష్ కాలంనాటి అక్కిలేరు ఆక్విడక్టును నిర్మూలించి తూములు వెడల్పుగా కట్టి కేకి డ్రైన్‌ను వెడల్పు, లోతుకూడా చేయవలసిన ఆవశ్యకత వున్నది. పైన కోరంగి కాల్వ, క్రింద కేకి డ్రైన్ ప్రవహించే ఈ అక్కిలేరు వలన, ఏటా కేకి డ్రైన్‌కు వరద వచ్చివేలాది యకరాలు వరద ముంపుకు గురౌతున్నవి. రైతుల వద్ద ఏటా డ్రైనేజి పన్ను వసూలు చేసే ప్రభుత్వం సంబంధిత అధికార్లు యీ విషయం పరిశీలించి యుద్ధప్రాతిదికపై అక్కిలేరు ఆక్విడక్టును పునర్నిర్మించగలందులకు కోరుతున్నాను.

మోహన్రావు, సి.వి.ఆర్.
గ్రామపంచాయితీసభ్యుడు,
వెదురుమూడి

అనపర్తిలో ఈస్ట్‌కోస్ట్ ఆపాలి

నెం. 46 హైద్రాబాద్ టు పూరా

ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అనపర్తిలో హాల్టు ఇవ్వాలి. ఇటీవల నెం. 979 పూరాటు తిరుపతి హాల్టు ఇచ్చారు గత సం. మే నెలనుండీ అయితే ఇది రాత్రి 1-18 ని.లకు అప్ డౌన్, కూడా అదే సమయానికి అనపర్తిలో ఆగుచున్నాయి. దీనివల్ల ప్రజలకు సౌకర్యం అంతగా లేదు, అయితే ఈస్ట్‌కోస్ట్ వల్ల రాజమండ్రిలో ఉద్యోగం చేసేవారికి, విద్యార్థులకు, వ్యాపారస్తులకు అనేకమందికి సౌకర్యంగా ఉంటుంది.

-విద్యార్థి యూనియన్
వి.టి. కాలేజి, రాజమండ్రి

మింగ మెతుకులేదు చేనేతకు పవర్‌లూమ్సు?!

ప్రస్తుతము చేనేత పరిశ్రమదుస్థితి చెప్పనవసరికాదు. నూలుధరలు విపరీతంగా పెరిగిపోవుచున్నవి వాటిని అదుపుచేసే నాధుడేడి? గాంధీగారి నినాదం తిండి- గుడ్డ-గూడు! అంటే యీ దేశంలో ప్రధానమైనది కూడు తరువాత గుడ్డ అని గాంధీగారి ఉద్దేశ్యం. ఆ ఉద్దేశ్యంతోనే జండాకి మధ్యలో రాట్నం వుంచారు. జండా అదేగాని యిటీవల మధ్యలో గుర్రులు అనేకం మారినవి! యిటీవల ప్రధాని రాజీవ్ గాంధి రోటి-మకాన్-అవుర్ కపడా అన్నారు. అంటే మన గుడ్డ రాను రాను ఆసియా గేమ్సులోలాగా ప్రథమ స్థానం నుండి ద్వితీయ స్థానం, ద్వితీయ స్థానంనుండి తృతీయ స్థానంకు గుడ్డ దిగజారిపోయినది అన్నమాట! చేనేత బట్టలు తయారీపై మిల్లర్సు స్టేతెస్తే యింత వరకు దానిని గురించి పట్టించుకున్న నాధుడులేడు. అదేమంటే ప్రధానిగారు కంప్యూటర్ యుగంలో కూడా యింకా ఏమి కష్టపడతారు పవరులూమ్సు మీద తయారుచేయండి అని ఒక ఉచిత సలహా మాత్రం ఇచ్చినాడు ! పేద చేనేత కార్మికులు ఎంతమంది పవర్ లూమ్సు పెట్టగలరు? ఏ దేశమైన కుటీర పరిశ్రమలు అధికంగా ఉంటే పదిమందికి పని దొరుకుతుంది అన్న సంగతి ప్రధానిగార్కి తెలియకపోవటం శోచనీయం.

-ఉద్దంటి రాజమురళి
బలివరం, రేపల్లెతాలూకా.

ఒకేసారి ఎన్నికలే నయం

శాసనసభకు, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరగాలని రాష్ట్రంలోని రాజకీయ

యువజనకాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

జోగిపేట, అక్టోబర్ 14: మెదక్ జిల్లా జోగిపేటలో గత మంగళవారంనాడు అందోలుమండల యువజన కాంగ్రెస్(ఐ) కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మండల యువజన కాంగ్రెస్(ఐ) కమిటీ అధ్యక్షుడు శ్రీ డి.లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ ఇటీవల ఈ మండలంలోని గ్రామాలలో పర్యటించగా కొన్ని ఆసక్తికరమైన సంఘటనలు నాదృష్టికి వచ్చాయని, వాటిని ఎదుర్కోవడానికి యువకులందరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

గ్రామీణప్రాంతాలలో అభివృద్ధిచేయడం అటుంచి కాంగ్రెస్, యువజనకాంగ్రెస్ కార్యకర్తలపై తెలుగుదేశం, తెలుగుయువత కార్యకర్తలు లేనిపోని అభాండాలుపేస్తూ దాడులు చేస్తున్నారని శ్రీ లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తంచేశారు. రోడ్డుసౌకర్యంలేదు, మురికికాలువలులేవు. మంచినీటి కొరతనివారణవంటి కనీసవసరాలు కూడ చేపట్టలేదని ఆయన అన్నారు. కొన్ని గ్రామాలలో యువజన కాంగ్రెస్(ఐ) పార్టీకార్యకర్తల "శ్రమదానం"తో కొన్ని అభివృద్ధికార్యక్రమాలు చేపట్టనున్నట్లు శ్రీ డి.లక్ష్మీనారాయణ ప్రకటించారు. ఈ మండలంలోని ప్రతి గ్రామంలో యువజనకాంగ్రెస్(ఐ) గ్రామ శాఖలు ఏర్పాటుచేయనున్నట్లు ఆయన చెల్లడించారు.

కేంద్రప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన "జవహర్ రోజ్‌గార్ యోజన" వంటి వివిధపథకాల గురించి ప్రజలకు వివరించాలని తీర్మానించారు.

ఈ మండలంలోని యువజనులందరిని యువజనకాంగ్రెస్(ఐ)లో చేర్చుకోవాలని, అన్నివిధాల సహాయసహకారాలు అందిస్తున్న జిల్లాయువజనకాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ జి.రాంచెందర్‌గౌడుకు ధన్యవాదాలు తెలుపుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు.(కం)

'కళ'కు ప్రశంసలు

రేగిడి, అక్టోబరు 14(నవవార్త): తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన శ్రీ కిమిడి కళావెంకట్రావుకు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డు వైస్‌చైర్మన్ పదవి వరించడంపట్ల పలువురు హర్షం వెలిబుచ్చారు.

సుజలస్రవంతిమరోవాగ్దానఎండమావి

అళ్లగడ్డ, అక్టోబర్ 13: ఎన్నికలు దగ్గరపడేకొలది ఎండమావుల్లాంటి వాగ్దానాలు ప్రజలకివ్వడంలో శ్రీ ఎన్.టి. రామారావుది అందెవేసిన చెయ్యి. ఈ పరంపరలోదే ముఖ్యమంత్రి రాయలసీమప్రజలకిచ్చిన హంద్రీ-నీవా సుజలస్రవంతి. ఎండమావుల్లో ఎంతనీరుంటుందో హంద్రీనది అంతే నీరుంటుందని "సామ్యొక్కడిది సోకొకడిది" అన్నట్టు గత ఏడేండ్లుగా శ్రీ ఎన్.టి.రామారావు విశేషంగా ప్రచారంచేసుకుంటున్న తెలుగుగంగకాలువకే ఇంతవరకు నికరజలాలకు రికానాలేదని, ఎన్నికలు సమీపిస్తున్నాయన్న దురాలోచన, రాయలసీమప్రజల ఓట్లు మరోకసారి కొల్లగొట్టేందుకు నీళ్లులేని గాలేరు-నగరి కాలువ ప్రకటించడం, రేపో మాపో ఎన్నికలనగా హంద్రీ-నీవా సుజలస్రవంతి పథకం ప్రకటించడం వట్టిబూటకమని రాయలసీమ రైతుసంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్.నంజీవరెడ్డి అన్నారు.

మెకంజీదొర, కాటన్‌మహాశయుడు ఆ తరువాత ఎందరో నిపుణులైన ఆంధ్ర ఇంజనీర్లు రూపొందించిన కుడికాలువ మార్గాన్ని మార్చివేసి కోవెలకుంట్ల-బనగానపల్లి అసెంబ్లీనియోజకవర్గాల్లో వేలాది ఎకరాలకు సాగునీరు లభించకుండా చేయడం అన్యాయమని కుడికాలువకు పూర్వపు డిజైనును మార్చడంవలన ఇంకా ఎన్నోనష్టాలు రాయలసీమ రైతులకు జరుగనున్నాయని ఆయన అన్నారు.

దక్షిణమధ్యరైల్వే

టెండరు నోటీసు

No.G.SC.36/80 తేది.29.9.89.

ఈ క్రిందచూపినపనినిచేయుటకై డివిజనల్‌సిగ్నల్ అండ్ టెలికమ్ ఇంజనీర్ (బిజి) సికింద్రాబాద్ - 500 371 చే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనివివరణ	పనిచిల్లున రూ.	చెల్లింపునకుసిన ధరావత్తుసొమ్ము రూ.
1.	సికింద్రాబాద్-భాజీపేట-విజయవాడ సెక్షన్‌పై 21వ లెవెల్ క్రాసింగ్ గేట్లవద్ద బూమ్‌లాకింగ్ డివైస్Boom Locking Deviceలనుఏర్పాటుచేయుట	3,18,885/-	7,972/-

ఈ క్రిందతెలిపిన విధంగా ఖరీదును డివిజనల్ క్యాషియర్ (పే)/ది చీఫ్ క్యాషియర్, దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్ వారికి లేదా భారతీయరైల్వేలయొక్క ఏదైనా స్టేషన్‌మాస్టరునకుగాని చెల్లించి ఆ మీదట పొందిన నగదురసీదును అందజేసి పైన చెప్పిన కార్యాలయంనుండి టెండరుఫారములను స్వయంగాగాని లేదా పోస్టుద్వారాగాని పొందవచ్చును.

టెండరుఫారంఖరీదు:-

స్వయంగా రూ. 30/- + రూ. 1.95 (ఏ.పి.జి.ఎస్.టి.) పోస్టుద్వారా రూ.50/- +రూ. 3.25 (ఏ.పి.జి.ఎస్.టి.) స్వయంగా వచ్చిన వారికి టెండరుఫారములను జారీచేయలకు 6-11-89నాడు సా. 5-45 గం.లకూ, పోస్టుద్వారా పంపడం 30-10-89నకు ముగించబడును.

టెండర్లు 7-11-89నాడు మ. 3 గం.లవరకు అందుకోబడి, అదే రోజు మ. 3.30గం. లకు తెరువబడును.

టెండరుతెరుచునసమయంలో టెండరుదారులు/ వారి ప్రతినిధులు హాజరుకావచ్చును.

డివిజనల్ సిగ్నల్ అండ్ టెలికమ్ ఇంజనీరు(బిజి)
3వ అంతస్తు, సంచాలన్‌భవన్,
PDM 434/89-90 ద.మ.రైల్వే, సికింద్రాబాదు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరునోటీసుNo.18/89-90/Const.

హైదరాబాదు(ఎమ్.జి.) డివిజన్‌మరియు హెడ్ క్వార్టర్సు ప్రాంతంలో క్రొత్తగా నిర్మించబడిన ఉద్యోగుల క్వార్టర్లు టైప్-I-132, టైప్-II-4, టైప్III-4, టైప్IV-14, మరియు టైప్V-7యూనిట్లకు ఎల్.టి. పవర్ సప్లై ఏర్పాటు మరియు లోపలి ఎలక్ట్రిఫికేషన్‌నకుగాను అనుభవంకలిగిన కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1) అంచనాఖరీదు : రూ. 4,93,500/-
2) డిపాజిట్లు చేయవలసిన ఆఖరితేది : రూ. 10,000/-
3) టెండరు డాక్యుమెంట్లఖరీదు : రూ.55/- (టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 51.85 +ఎస్.టి. 5 1/2 % వంతున రు. 2.85 +ఎస్.టి.పై 10% వంతున సర్‌చార్జి రూ., 0.30 + రూ. 10 డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపవలసిన క్షణంలో.
4) టెండరు అందుకొను ఆఖరుతేది మరియు సమయం: 17-11-89 నాడు మ.3-00 గం.
5) టెండరుతెరచు తేది మరియుసమయము: 17-11-89 నాడు మ.3-15గం.
6) పనిపూర్తి కాలం: అంగీకార ఉత్తర్వు అందుకొన్న తేది నుండి ఆరు నెలలు.

1) టెండరు డాక్యుమెంట్లను నిర్ణయించిన ఖరీదును డివిజనల్ క్యాషియర్(పే) దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్ వారికి లేదా సంబంధిత స్టేషన్‌మాస్టర్‌కుగాని చెల్లించి ఆ మీదట పొందిన నగదు రసీదును దాఖలుపర్చి డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) /సికింద్రాబాద్, డివిజనల్ రైల్వే మేనేజర్ వారి కాంపౌండు, దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్-500371 కార్యాలయంనుండి 1-11-89 నుండి 16-11-89 వరకు ఏ పనిరోజునైనా ఉ. 10 గం. మరియు మ. 1 గం.ల మధ్య టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.
2) నర్లిత ధరావత్తు సొమ్మును సీనియర్ డివిజనల్ అకౌంట్సు ఆఫీసర్/ఎం.జి., హైద్రాబాద్ వారిపేర్న ఒక షెడ్యూల్డు బ్యాంకునుండి పొందిన డి.డి. రూపంలో డిపాజిట్ చేయవలెను. లేదా డివిజనల్ క్యాషియర్, ద.మ. రైల్వే, సికింద్రాబాద్ వారికి చెల్లించి ఆ మీదట పొందిన నగదు రసీదును కొటేషన్లతోపాటు సంపవలెను.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)
PUB 438/89-90. సికింద్రాబాద్.

మహాభారతం

ద్రౌపదిని అవహరించబోయి భీముడిచేత శిరోముండనం గావించుకున్న సైంధవుడు పరాభవాగ్నిలో మండిపోతూ పాండవులమీద విపరీతమైన ద్వేషాన్ని పెంచుకున్నాడు. అతడు తనకు జరిగిన పరాభవాన్ని గురించి చెప్పటానికి అటు సింధుదేశానికిగానీ, ఇటు హస్తినాపురానికిగానీ వెళ్ళలేకపోయాడు. అతడు పాండవులందర్నీ చంపే వరాన్ని పొందటంకోసం అదే అడవిలో ఘోరంగా తపస్సుచేయసాగాడు.

హస్తినాపురానికి వస్తానని వర్తమానంపంపినా సైంధవుడు ఎంతకూ రాకపోవడంచూసి సైంధవుడి పత్ని దుశ్శల దిగులుపడిపోయింది. సైంధవుడు ఏమైపోయాడో ఎవరికీ తెలియలేదు. అప్పుడు సైంధవుణ్ణి వెదక్కుంటూ దుర్యోధనుడే స్వయంగా బయలుదేరి రథంలో అడవులవెంట ప్రయాణిస్తుండగా ముండిత శిరస్సుతో తపస్సు చేస్తున్న సైంధవుడు అతడికి కనిపించాడు.

తన బావ దుస్థితిచూసి దుర్యోధనుడు కొయ్యబారిపోయాడు. తరువాత సైంధవుడి ద్వారా జరిగింది తెలుసుకుని పాండవులమీద మరింత ద్వేషాన్ని పెంచుకున్నాడు. దుర్యోధనుడు ఎంత బతిమాలినా సైంధవుడు తపస్సును విరమించుకుని హస్తినాపురానికి రావడానికి అంగీకరించలేదు.

రోజురోజుకీ భయంకరరూపం దాలుస్తున్న సైంధవుడి తపస్సుచూసి శివుడు సందిగ్ధంలో పడిపోయాడు. సైంధవుడు తననుంచి ఏ వరాన్ని కోరబోతున్నాడో అయనకు తెలుసు. శివుడు తన భక్తులకు వరాన్ని ఇవ్వకుండా ఉండలేడు. అలా అని ధర్మమూర్తులైన పాండవులను చంపే వరాన్ని సైంధవుడివంటి దుష్టుడికి ఇవ్వలేడు. సైంధవుడికి వరమిచ్చినట్టూ ఉండాలి కాని ఆ వరంవల్ల పాండవులకు ఏవిధమైన హానిజరగకూడదు. అటువంటి ఉపాయం ఏముందా అని ఆలోచనలో మునిగిపోయాడు శివుడు.

* * * * *

ఆరోజుతో పాండవుల అరణ్యవాసం పూర్తికావచ్చింది. అజ్ఞాతవాసంగురించి ఆలోచించుకుంటూ పాండవులు ద్రౌపదీసమేతులై భీకరమైన అరణ్యాలవెంట కాలినడకన బయలుదేరారు. అప్పటికే దుర్యోధనుడి గూఢచారులు తమను వెదుక్కుంటూ వేటకుక్కల్లా బయలుదేరి ఉంటారని వాళ్ళకు తెలుసు. దుర్యోధనుడి గూఢచారులు తమవరకు చేరకముందే తామందరూ అజ్ఞాతవాసంలోనికి వెళ్ళిపోవాలి. అయితే అప్పటికే ద్రౌపది పూర్తిగా అలసిపోయింది. ఆమె నడవలేకపోయింది. అప్పుడు ధర్మరాజు ద్రౌపది అలసట తీరేంతవరకు ఒకచోట విశ్రాంతి తీసుకుందామని నిర్ణయించారు.

పాండవులు ఒక గుబురుగా పెరిగిఉన్న వృక్షంక్రింద కూర్చున్నారు. ద్రౌపదికి విపరీతంగా దాహంగాఉంది. ఆమె మంచినీళ్ళు కావాలని అడిగింది. ధర్మరాజు దగ్గరలో మంచినీళ్ళు దొరికితే తీసుకునిరమ్మని సహదేవుణ్ణి పంపించాడు. సహదేవుడు అడవిలో కొంతదూరం నడిచి ఒకచోట సరోవరాన్ని కనుగొని పరుగున వెళ్ళి అందులో నీళ్ళు దోసిళ్ళనిండుగా తీసుకుని తాగబోయాడు. కానీ అంతలో అతడికి ఒక అజ్ఞాతస్వరం వినిపించింది. ఆ సరోవరంలో నీళ్ళుతాగేముందు తన ప్రశ్నలకు సమాధానంచెప్పమని, అలాకాని పక్షంలో ఆ నీళ్ళుతాగిన వెంటనే అతడు చనిపోతాడని ఆ అజ్ఞాతస్వరం హెచ్చరించింది.

అయితే సహదేవుడు ఆ హెచ్చరికను పట్టించుకోకుండా నీళ్ళుతాగి వెంటనే ప్రాణాలు పోగొట్టుకుని సరోవరంతీరాన నేలకూలిపోయాడు. నీళ్ళకోసం వెళ్ళిన సహదేవుడు ఎంతకూ రాకపోవడంచూసి అతన్ని వెదుక్కుంటూ నకులుడు బయలుదేరి సరోవరం దగ్గరకువచ్చి అతడుకూడా ఆ స్వరం హెచ్చరికను వినకుండా ప్రాణాలుకోల్పోయాడు. అతరువాత నకులసహదేవులను వెదుక్కుంటూవచ్చిన భీమార్జునులకు కూడా అదేవిధమైన గతి పట్టింది.

యక్షప్రశ్నలకు యుధిష్ఠిరుడి సమాధానం

చివరకు ధర్మరాజు తమ్ముళ్ళను వెదుక్కుంటూ సరోవరం దగ్గరకువచ్చి చచ్చి పడివున్న భీమార్జున, నకులసహదేవులను చూసి దుఃఖంలో మునిగిపోయాడు.

అందులో అతడికికూడా ఆ అజ్ఞాతస్వరం వినిపించింది. అది విని ధర్మరాజు వెంటనే అజ్ఞాతంగా మాట్లాడుతున్న ఆ వ్యక్తిని తన నిజస్వరూపం బహిర్గంచేసుకుని ప్రార్థించాడు. అప్పుడు సరోవరంలోని నీటిమీద ఒక యక్షుడు ప్రత్యక్షమయ్యాడు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పిన తరువాత మాత్రమే సరోవరంలోని నీళ్ళు తాగమని ఎంతగా హెచ్చరించినా వినకుండా భీమార్జున, నకులసహదేవులు తమ ప్రాణాలుకోల్పోయారని యక్షుడు చెప్పాడు. అప్పుడు ధర్మరాజు యక్షుడి ప్రశ్నలన్నింటికీ సమాధానమిచ్చాడు.

ధర్మరాజు సమాధానాలు విని యక్షుడు పరమానందభరితుడై నలుగురుతమ్ముళ్ళలో ఒకరికి తిరిగి ప్రాణదానం చేస్తానని, నలుగురిలో ఎవ్వరు తిరిగి జీవించాలనుకుంటున్నారో చెప్పమని ధర్మరాజును అడుగుతాడు. ధర్మరాజు తన చిన్న తమ్ముడు సహదేవుడిని బతికించమని యక్షుణ్ణి వేడుకుంటాడు.

అది విని యక్షుడు ఆశ్చర్యపోతాడు. భీమార్జునులు ఇద్దరు ధర్మరాజుకు స్వంత తమ్ముళ్ళు పైగా మహావీరులు. సహదేవుడు సవతితల్లి కుమారుడు అయినా ధర్మరాజు అతని ప్రాణాలనే కోరుకున్నాడు. అప్పుడు యక్షుడు ధర్మరాజుతో తను మరొకరికి జీవనదానం చేయగలనని అప్పుడు ఎవరిని కోరుకుంటావని అడుగుతాడు. ధర్మరాజు వెంటనే నకులుడు తిరిగి జీవించాలని కోరుకుంటాడు. అది విని యక్షుడు మరింత ఆశ్చర్యపోతాడు.

అప్పుడు ధర్మరాజు తను కుంతి పుత్రుడే అయినప్పటికీ తనకు కుంతీ, మాద్రి ఇద్దరూ ఒకటేనని తను తనతమ్ముళ్ళైన భీమార్జునుల ప్రాణాలుకోరుకుంటే మాద్రి ఆత్మ క్షోభిస్తుందని దాన్ని తను భరించలేనని అందుకే తను నకులసహదేవుల ప్రాణాలను కోరుకున్నానని అదే ధర్మమని ధర్మరాజు అంటాడు. ధర్మరాజు ప్రదర్శించిన న్యాయదృష్టి, ధర్మనిరతిచూసి యక్షుడు ముగ్ధుడై భీమార్జున, నకులసహదేవులు నలుగురికీ ప్రాణదానంచేసి తన నిజరూపంతో ప్రత్యక్షమవుతాడు. యక్షుడి రూపంలో వచ్చిన యమధర్మరాజుని చూసి ధర్మరాజు ఆనందంతో మొక్కుతాడు.

పాండవులందరూ ద్రౌపది ఉన్న ప్రదేశానికి తిరిగి బయలుదేరతారు. అంతలో ద్రౌపది కంగారుగా పరుగెత్తుకుంటూ వాళ్ళదగ్గరకు వచ్చి దుర్యోధనుడి గూఢచారులు అటుగా వస్తున్నారని చెపుతుంది. అప్పుడు అర్జునుడు తన గాండీవాన్ని అందుకుని ఒక బాణాన్ని ఆకాశంలోనికి సంధిస్తాడు. ఆ మరుక్షణం వాళ్ళు చుట్టూ గాఢమైన పొగ నిండిపోయి వాళ్ళందరూ ఎవరికీ కనిపించకుండా విస్తరిస్తుంది. ఆ నిముషంతో పాండవుల అజ్ఞాతవాసం ప్రారంభమవుతుంది. వాళ్ళు ఏదో ఒక రాజ్యంలోనికి ప్రవేశించి ధర్మరాజు ఒక సభానాదుడిగా, భీముడు వంటవాడిగా, అర్జునుడు నాట్యాచారుడిగా, ద్రౌపది సైరంధ్రిగా, నకులుడు అశ్వతాలలోనూ, సహదేవుడు గోశాలలోనూ ఉద్యోగాలు సంపాదించుకోవాలని నిర్ణయించుకుంటారు.

ఇలా ఉండగా ద్వారకలో కృష్ణుడు అభిమన్యుడికి అస్త్ర, శస్త్ర శిక్షణలు అత్యంత ప్రవీణుడిగా తీర్చిదిద్దుతుంటాడు. అభిమన్యుడు ముల్లోకాలలోని మహావీరులు, మహారథులు అందరూ గౌరవంతో శిరస్సు వంచి నమస్కరించేటంతటి మహావీరుడౌతాడని సుభద్రతో చెపుతాడు. అది విని సుభద్ర పరమానందభరితురాలవుతుంది. ద్వారకలో అభిమన్యుడు, అజ్ఞాతవాసంలో పాండవులు యుద్ధానికి సన్నద్ధులవుతుండగా హస్తినాపురంలో యుద్ధాన్ని గురించి తలచుకుంటూ భీష్ముడు, విదురుడు ఆందోళనపడుతుంటారు.

గ్రామాలు అభివృద్ధిచెందలేదు: సర్పంచ్‌ల ఆవేదన

కోగిపేట, అక్టోబర్ 14: మనకు స్వాతంత్ర్యంవచ్చి 40 సంవత్సరాలు దాటినా, ఎన్నో ప్రభుత్వాలుమారి ఎన్నో పథకాలు ప్రవేశపెడ్తున్నా నేటికీ గ్రామీణప్రాంతాలు అభివృద్ధి చెందలేదన దానికి నిదర్శనంగా మెదక్ జిల్లా ఖాదిరాబాద్ గ్రామపాఠశాలలో ఎలాంటి ఫర్నిచర్‌లేదని, కనీసం ఉపాధ్యాయులు కూర్చునేందుకు కుర్చీలు కూడలేక, కిందకూర్చొని విద్యాబోధన చేస్తున్నారని, కిటికీలు ,తలుపులు కూడా లేవని టి.వి. ఎలా భద్రపరచాలని ఈ పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్ సరఫరా చేయాలని ఆ గ్రామసర్పంచ్ శ్రీ ప్రతాప్‌నురెడ్డికు మార్‌జోషి గత శనివారంనాడు జరిగిన రేగోడ్‌మండల ప్రజాపరిషత్ సర్వసభ్యసమావేశంలో డిమాండ్‌చేశారు.

గ్రామీణప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని తెలుగుదేశం ప్రభుత్వం ఆశించి మాండలికవ్యవస్థ ప్రవేశపెట్టినా ప్రభుతవం ఆశించినట్లు అభివృద్ధి జరుగలేదని ఏ గ్రామానికి వెళ్ళినా రోడ్డుసౌకర్యంలేదు. బస్సుసౌకర్యంలేదు. మంచినీటికి కటకట, విద్యుత్‌సౌకర్యం అంత మాత్రమే ఇలా అభివృద్ధికి ఆమడదూరంలో గ్రామాలున్నాయని ఈ సమస్యలు రూపుమాపడానికి సర్పంచ్‌లు, మండలాధ్యక్షుడు ఉత్సాహంతో ఉన్నా జిల్లాప్రజాపరిషత్ నిధులు విడుదలచేయడంలో విపక్షమూపుతుందని శ్రీ జోషి ఆరోపించారు.

బ్యాంకు అధికారులు మండల- సమావేశాలకు ఎందుకురావటంలేదని అధికభాగం రుణాలగురించి చర్చించాల్సి ఉంటుంది కనుక వారు తప్పక హాజరయ్యేలా చూడాలని రేగోడ్ గ్రామసర్పంచ్ శ్రీ చెన్నయ్యగారి నర్సింలు కోరారు. బ్యాంకు అధికారులు గైర్‌హాజరు అవటంపట్ల పలువురు సర్పంచ్‌లు లేచి నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎం.పి.పి. అధ్యక్షుడు శ్రీ ప్రతాప్ రాజే శ్వర్‌జోషి మాట్లాడుతూ సమావేశమున్నట్లు బ్యాంకు అధికారులకు ప్రతిసారి తెలుపుతున్నామని వచ్చేసమావేశంనుండి హాజరయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. నిర్‌జన్ల సర్పంచ్ శ్రీ రాంరెడ్డి మాట్లాడుతూ గతనెలలో కార్డుకు 18 కిలోలబియ్యం మాత్రమే ఇచ్చారని అలా ఎందుకు జరిగిందని ప్రశ్నించారు. మండలంనుంచి తక్కువకోటా మంజూరైనందున అలా ఇవ్వవలసివచ్చిందని డీలర్ తెలిపారు. తమ గ్రామంలో కిరోసిన్ సంపిణీచెయ్యడంలేదని సర్పంచ్ శ్రీరాంరెడ్డి ఆరోపించగా, ఇకముందు డీలర్లు సర్పంచ్‌లవద్ద సర్టిఫికెట్లు తీసుకువస్తేనే అలాట్‌మెంటు ఇస్తానని ఎం.ఆర్.ఓ. హామీ ఇచ్చారు. డీలర్ డి.డి. చెల్లించని పక్షంలో నేరుగా సర్పంచ్ డి.డి. చెల్లించి కోటా సంపిణీబాధ్యత చేపట్టవచ్చునని ఆయన సూచించారు. 1988-89 సంవత్సరానికిగాను 279 మంది లబ్ధిదారులను ఎంపికచేసి ఇంతవరకు 180 యూనిట్లు పూర్తిచేశారని ఎం.డి.ఓ. శ్రీ గంగాకిషన్ తెలిపారు.

మిగిలిన 99 యూనిట్లు కూడ గ్రాంటు చేయాల్సిందిగా బ్యాంకు అధికారులను కోరుతున్నట్లు ఆయన చెప్పారు. గజవాడ గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆ గ్రామంలోని చెరువు మరమ్మతుకోసం మండల ప్రజాపరిషత్ నిధులనుంచి పదివేల రూపాయలు మంజూరుచేయాలని ఆ గ్రామసర్పంచ్ కోరారు. "రోజ్‌గార్" నిధులనుంచి అయిదువేల రూపాయలవరకు వాడుకోవచ్చునని సంబంధిత అధికారి సూచించారు. 1989-90 సంవత్సరంలో మండలానికి డి.ఆర్.డి.ఎ.పథకంక్రింద 170 యూనిట్లు కేటాయించగా 47 మంది అర్హులైన లబ్ధిదారులను ఎంపికచేసినట్లు ఎం.డి.ఓ. వివరించారు. ప్లాస్మా పథకం కింద 25 యూనిట్లు మంజూరయ్యాయని, అన్నింటిని అయిదు ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు మంజూరు చేశామని ఆయన తెలిపారు. డాక్రావథకం కింద ప్యాపారం గ్రామానికి చెందిన 15 మంది స్త్రీలకు బట్టలు కుట్టుకొనేందుకు, భూత్కూర్ గ్రామంలో 15 మంది స్త్రీలకు చావలు అల్లుకొనేందుకు రుణాలు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. మేడికుంద గ్రామంలో రెండేళ్ళనుంచి 16 వేలరూపాయల అభివృద్ధిపని పూర్తిచేయనందుకు ఆ గ్రామసర్పంచ్ శ్రీ బి.లక్ష్మణ్‌పై ఎం.పి.పి. అధ్యక్షుడు అసంతృప్తి వ్యక్తంచేశారు. ఎన్నిరోజులలో ఆ పనిపూర్తిచేయగలరో రాసిఇవ్వాలని ఆయన సర్పంచ్‌ను కోరారు. సర్పంచ్‌లు సమర్థవంతంగా పనిచేసిననాడే గ్రామీణప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని మండలాధ్యక్షుడు శ్రీ రాజేశ్వర్‌జోషి సర్పంచ్‌లనుద్దేశించి అన్నారు.

టి.లింగంపల్లి గ్రామంలో బి.సి.లకు ఒక్కో ఇంటికీ ఎనిమిదివేల రూపాయలచొప్పున 64 ఇళ్ళు మంజూరయినట్లు ఎం.డి.ఓ. తెలిపారు. భారీవర్షాలవల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు ఒకసంచి యూరియా సంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించగా రేగోడ్‌మండలంలో ఒక గుంట భూమికి 1 1/4 కిలోల యూరియా ఇస్తునారన్న రైతుల విమర్శను ప్రస్తావించగా ప్రభుత్వాదేశాలమేరకే అలా చేస్తున్నామని కర్షకపరిషత్ అధికారి తెలిపారు. కొన్నిమండలాల్లో ఒక్కగుంట భూమి ఉన్నవారికి పైతం ఒకసంచి యూరియా ఉచితంగా ఇస్తున్నారు కదా అని ప్రశ్నించగా తగిన సమాధానం లభించలేదు. రేగోడ్ మండల పరిధిలోని ప్యాపారం గ్రామరోడ్డువని ప్రారంభించారని, మరి 20 రోజుల్లో పూర్తవుతుందని ఎం.డి.ఓ. తెలిపారు. లాక్యానాయక్‌తాండ చుట్టూ బ్రేంచ్ కటింగ్‌పని పూర్తయిందని బిల్లులుకూడ మంజూరు చేశామని, పెద్దతాండాలో మోరీ పని పూర్తిచేసినట్లు ఆయన చెప్పారు.(కం)

రేసుల ఎంపికలు

హైదరాబాద్, అక్టోబర్ 14: ఆదివారం (15-10-89) నాడు జరిగే హైదరాబాద్ రేసుల ఎంపికలు.

1వరేసు: 1.రెడ్ స్క్వేర్ 2.డెనిమ్
2వరేసు: 1.దట్ ఈజ్ రైట్ 2.దిడాజ్లర్
3వరేసు: 1.జీనియస్‌పిన్నెస్ 2.అన్‌డాంటెడ్ 3.ఆర్డెంట్‌అన్నే
4వరేసు: 1.డివైన్‌టచ్ 2.సైనల్‌మూన్
5వరేసు: 1.నేచురల్‌గ్రోవ్ 2.ప్లాటినమ్‌పాయింట్ 3.అష్టలక్ష్మి
6వరేసు: 1.ఒలింపిక్‌ఫ్లేమ్ 2.ఆల్పిన్‌గరల్ 3.రివర్‌బెండ్

డేస్‌బెస్ట్:రెడ్ స్క్వేర్
జాక్‌పాట్: 2,3,4,5,6
ట్రిబుల్: 4,5,6
తనాలా: 3,5,6

ధిగ్భ్రాంతికలిగించిన 'రామ్'వాస్తవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 14: బోఫోర్స్ కుంభకోణంపై హిందూపత్రిక అసోసియేట్ ఎడిటర్ శ్రీ రామ్ వెల్లడించిన వాస్తవిక విషయాలు దేశప్రజలను తీవ్రదిగ్భ్రాంతికి గురిచేశాయని రాష్ట్రశాఖ బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

నిజాలను కప్పిపుచ్చేందుకు ప్రధాని, ఆయన అనుచర బృందం ఎంతటినీచానికైనా దిగజారుతున్నారని ఆయన చెప్పారు. ఉన్నత విలువలకు కట్టుబడివున్న శ్రీ రామ్‌ను దేశప్రజలు అభినందించాలని ఆయన అన్నారు.

దేశప్రజలను తప్పుదారి పట్టించడంలో ప్రధాని, ఆయన అనుచరులు బోఫోర్స్ భోక్తలను దాచేందుకు బోగస్‌కంపెనీలను సృష్టించి ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఊహించనివిధంగా రాజీవ్ ప్రభుత్వం తయారయిందని శ్రీ నాయుడు విమర్శించారు.

విదేశీయకంపెనీలు ప్రధాని శ్రీ గాంధీని బ్లాక్‌మెయిల్‌చేసి దేశభద్రతకు ముప్పుకలిగించేవిధంగా ప్రవర్తిస్తున్నాయని అన్నారు. కాగా ప్రధాని శ్రీ గాంధీ వ్యవసాయరంగంపై చేసిన ప్రకటనలన్నీ కంటితుడుపు చర్యలనీ, ఎన్నికలను దృష్టిలోవుంచుకుని చేసిన ఉదారవాగ్దానాలని బి.జె.పి. నాయకుడన్నారు.

గతంలో కాశ్మీరు, బెంగాల్, హర్యానా అస్సాం ఎన్నికల సందర్భంలోకూడా ప్రధాని ప్రకటించిన వరాలు ఏవీ అమలు కాలేదని శ్రీ వెంకయ్యనాయుడు విమర్శించారు.

అప్పుల మాఫీయే రైతాంగసమస్యలకు శాశ్వత పరిష్కారమార్గం అని ఆయన చెప్పారు.

యువజనసంఘ కార్యవర్గాలు

జోగిపేట, అక్టోబర్ 14: మెదక్‌జిల్లా అందోలుమండలంలోని నెరడిగుంట గ్రామంలో గతశనివారంనాడు మండల యువజనకాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ డాకూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నెరడిగుంట సర్పంచ్ శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి, అన్నాసాగర్ సర్పంచ్ శ్రీ రాంరెడ్డి, యువజనకాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి శ్రీ సురేందర్‌లు పాల్గొన్నారు. తదనంతరం యువజనకాంగ్రెస్(ఐ) నెరడిగుంట గ్రామశాఖ కార్యవర్గసభ్యులుగా ఈ క్రిందివారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: బాపురెడ్డి, ఉపాధ్యక్షుడు: వి.నర్సింలు, ప్రధానకార్యదర్శి: వి.శ్రీశైలం, సహాయకార్యదర్శులు: జి. శ్రీనివాస్, ఎం.రవీందర్ రెడ్డి, కె.గంగయ్య, కోశాధికారి: పి.వీరప్ప.

కనుసానిపల్లిగ్రామశాఖ

అధ్యక్షుడు: టి.పి. సంగమేశ్వరగౌడ్, ఉపాధ్యక్షులు: జయరామ్, కె.చెన్నయ్య, ప్రధానకార్యదర్శి: యన్.మానిక్‌రెడ్డి, సహాయకార్యదర్శులు: వడ్లపేరయ్య, న్యాత సుభాష్. కోశాధికారి: అశిరెడ్డిగారి ముత్యంరెడ్డి, సలహాదారులు: మల్లేశం, అంజిగౌడ్, బ్యాగరివిజయరావు, ఎల్లయ్య, అడివయ్య, శంకరయ్య.(కం)

హైదరాబాద్ కెమికల్స్

హైదరాబాద్, అక్టోబర్ 14: హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయీస్ యూనియన్‌కు చెందిన 72 మంది పేతనచెల్లింపు చట్టంక్రింద ఒక దావాను అర్హతగల అథారిటీ ఎదుట దాఖలుచేశారు. కార్మికులకు రు.9,08,803 చెల్లించాలని న్యాయమూర్తి తీర్పునిచ్చారు. దానిపై యాజమాన్యం హైకోర్టులో అపీలు చేసింది.

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వెంకట్రామిరెడ్డి రు.3 లక్షలు డిపాజిట్ చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు.. పూర్తివివరాలకు యూనియ

27 నుండి ప్రజాతంత్ర సభలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబర్ 14:
భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య 6వ రాష్ట్ర మహాసభలు ఈనెల 27వ తేదీనుండి 30వ తేదీవరకు నల్గొండజిల్లా మిర్యాలగూడ పట్టణంలో జరుగుతాయని సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి శ్రీ వి. శ్రీనివాసరావు తెలిపారు.

శనివారంనాడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ మహాసభలకుముందు యువజన ఉత్సవాలను, విజ్ఞానిక ప్రదర్శనలను, సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. అక్టోబర్ 27న పదివేలమంది కార్యకర్తలు ఎర్రచొక్కాలుధరించి కవాతు నిర్వహిస్తారనీ, ఆతర్వాత నాగార్జునసాగర్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు, ఎలువురు నాయకులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

19వ తేదీన యువజనోత్సవాలను ప్రముఖ అథ్లెట్ శ్రీ కె. రామిరెడ్డి ప్రారంభిస్తారనీ, ఈ పోటీల్లో జిల్లాలోని అందరూ పాల్గొనవచ్చునని ఆయన చెప్పారు. 24వ తేదీన సాంస్కృతిక ఉత్సవాలను జననాట్యమండ్ కళాకారిణి శ్రీమతి మలయశ్రీహస్మీ ప్రారంభిస్తారనీ, 26న వైజ్ఞానిక ప్రదర్శన, సామాజిక, ఆర్థిక రాజకీయాలపై ప్రదర్శన నిర్వహిస్తామని శ్రీ శ్రీనివాసరావు చెప్పారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి ఉద్దేశించిన ఆడియో, విడియో కాసెట్ల విడుదల సందర్భంగా గాంధిభవన్‌లో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి శ్రీ జలగం వెంగళరావు. వేదికపై శ్రీయుతులు చెన్నారెడ్డి, మదన్‌మోహన్, బాలాగౌడ్, కోనప్రభాకరరావులు వున్నారు.

మా 'బిల్లు'లు మహాబాగుంటాయి

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:
జాతీయఫ్రంట్ అధికారంలోకివస్తే పార్లమెంటులో కొత్త పంచాయతీరాజ్, నగరపాలిక బిల్లులను ప్రవేశపెడుతుందని ఫ్రంట్ కన్వీనర్ శ్రీ వి.పి. సింగ్ ప్రకటించారు.

ఫ్రంట్ ప్రవేశపెట్టే బిల్లులు ప్రస్తుత బిల్లులకన్నా మెరుగుగావుంటాయని, నిజమైన అధికార వికేంద్రీకరణను చేస్తామని ఆయన శనివారంనాడు విలేఖరులకు చెప్పారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన 64, 65వ రాజ్యాంగసవరణ బిల్లులు రాజ్యసభలో పరాజయంపొందటంపై వ్యాఖ్యానిస్తూ "ఆ బిల్లులు పంచాయతీరాజ్ వ్యవస్థ మౌళికసూత్రాలకు వ్యతిరేకంగావున్నందునే తిరస్కారానికి గురయ్యాయ"ని శ్రీ సింగ్ అన్నారు.

తాము ప్రవేశపెట్టనున్న బిల్లులు దేశవ్యాప్తంగా ప్రశంసలుపొందిన కర్నాటక పంచాయతీరాజ్‌వ్యవస్థ విధానంలోవుంటాయని ఆయన వివరించారు.

పంచాయతీలకు మరిన్ని అధికారాలు యివ్వటానికే జాతీయఫ్రంట్ కట్టుబడివుందని, అయితే కాంగ్రెస్ బిల్లులు 'అధికార కేంద్రీకరణ'కు దారితీసేవిగా వున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ బిల్లులపై ఓటింగ్‌లో పాల్గొనరాదని బి.జె.పి. పార్లమెంట్ సభ్యులు భావించారనీ, అయితే యీ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు చేయవలసిందిగా వారిని ప్రోత్సహించామని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ (ఐ)ని 'ఏకాకి'చేసే ప్రయత్నంలో ఏవిధమైన రాజీకి తావులే దనికూడా ఆయన స్పష్టంచేశారు. కాంగ్రెస్ (ఐ)నుండి అధికారాన్ని చేజిక్కించుకోవటం జాతీయఫ్రంట్ లక్ష్యం కాదని, దేశంలోని భావాత్మకసమైక్యతను పరిరక్షించటం కనులక్ష్యమని శ్రీ సింగ్ అన్నారు.

ఇటీవల తాను ఉభయ కమ్యూనిస్టుపార్టీలతో చర్చలు జరిపామని, ఆ చర్చలు ఫలవంతంగావున్నాయని ఆయన తెలిపారు.

అసెంబ్లీలరద్దు?

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 64, 65వ రాజ్యాంగ సవరణబిల్లులు పరాజయంపాలవటంవల్ల ప్రధాని శ్రీ రాజీవ్ లోక్‌సభను రద్దుచేయవచ్చునని శ్రీ సింగ్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా ప్రధాని కొందరు ముఖ్యమంత్రులకు భయపడుతున్నందువల్ల రాష్ట్రశాసనసభలనుకూడా రద్దుచేయవచ్చునని ఆయన హెచ్చరించారు.

లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల ఎన్నికలు ఒకేసారి జరిగే అవకాశంవుందని ఆయన అన్నారు.

దేశంలోను, ముఖ్యంగా కాంగ్రెస్ పాలితరాష్ట్రాలలోను మతపరమైన హింసాకాండకు కాంగ్రెస్ పార్టీయే బాధ్యతవహించాలని శ్రీ వి.పి. సింగ్ అన్నారు.

ముస్లిములు, బలహీనవర్గాల ప్రయోజనాలను కాంగ్రెస్‌మాత్రమే పరిరక్షించగలదనే అభిప్రాయాన్ని కల్పించి మైనారిటీల ఓట్లు రాబట్టుకొనటానికి ఆపార్టీ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఉర్దూకు న్యాయమైన భాగం యివ్వటానికి తమపార్టీ సిద్ధంగావుందని శ్రీ సింగ్ చెప్పారు.

రామశిలాపూజ వద్దు

వివిధప్రాంతాలలో సాగుతున్న రామశిలాపూజకు తాము వ్యతిరేకులమని శ్రీ సింగ్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంవల్ల యిబ్బందులు ఎదురవుతాయని ఆయన అన్నారు. "శిలాపూజవల్ల మా ఆందోళనను ఓ.టి.పి.కి యిబ్బందికలగకుండా తెలియజేశాం" అని ఆయన చెప్పారు.

బోఫోర్స్ విషయంలో దోషులను బయటకు లాగివేయటానికి ప్రభుత్వం ఎన్నడూ తీవ్రంగా ప్రయత్నించలేదని ఆయన ఆరోపించారు.

అంతేకాకుండా పార్లమెంట్‌నుండి, ప్రజలనుండి దాస్తవాలను దాచిపెట్టడానికే ప్రయత్నించారని శ్రీ సింగ్ విమర్శించారు.

తాను, తన కుమారుడు ఫైనాన్సు దనలను ఉల్లంఘించారనే ఆరోపణపై తమను ప్రాసిక్యూట్ చేయాలని శ్రీ సింగ్ సవాలుచేశారు. "దానికి సంబంధించిన పత్రాలను టెలివిజన్‌లో చూపేబదులు కోర్టులో ఎందుకు సమర్పించకూడదు?" అని సింగ్ ప్రశ్నించారు.

వి.పి.సింగ్

వేలం నోటీసు

ఈ క్రింద చూపిన స్వాధీన పరచుకోబడిన వస్తువులను 30-10-89 నాడు ఉ. 11గంటలకు కస్టమ్ హౌస్, టీచ్‌రోడ్, కొత్తపేట్ వద్ద బహిరంగ వేలంలో అమ్మబడును. ఆసక్తిగల వ్యక్తులు కస్టమ్స్ హౌస్, టీచ్‌రోడ్, కొత్తపేట్ వద్దవున్న సామగ్రిని తనిఖీ చేసికొనవచ్చును.

క్రమ సంఖ్య	అంశం	పరిమాణం
1)	ఫిల్మ్ ప్రొజెక్టర్, ఎం. సూపర్ కమింగ్ మార్క్	1 సం.
2)	యమాహ బెట్-డర్డ్ ఇంజన్‌రోగహా ఫూడి డోడియాన్ ఇన్‌ప్లాటబుల్ బోట్.	1 సం.
3)	ఆడియో క్యాసెట్లు(పాతవి మరియు పనియోగించినవి)	65 సం.లు
4)	చీర వస్త్రం	887.25మీటర్లు
5)	స్లైయిన్ క్లాత్	1251.25మీటర్లు

వేలం అమ్మకంనకు సంబంధించిన నియమ నిబంధనలను అసిస్టెంట్ కలెక్టర్, స్పెషల్ కస్టమ్స్ ప్రివెంటివ్ డివిజన్, కొత్తపేట్ నుండి పని రోజులలో ఎప్పుడైనా పొందవచ్చును.

(సం) యస్.సి. పాల్
అసిస్టెంట్ కలెక్టర్

davp 532 (122) 89

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తండ్రి పేరు : సుధాకర్‌రెడ్డి బెల్లంపల్లి వాస్తవ్యుడు అటవీ రక్షక భటుడు సేద్యాయి బీటు, ఉన్నాడు రేంజ్, ఆదిలాబాదు మండలము గారికి తెలియజేయునది.

మైన పేర్కొనబడిన అటవీ రక్షక భటుడు తేది : 14-11-1987 నుండి తన విధులకు అనధికారముగా గైరుహాజరు అయినట్లు గుర్తించబడినది ఆతనిని విధులకు హాజరు కావలసినదిగా ఈ క్రింద సుదహరించబడిన రెండు నోటీసుల ద్వారా కోరడమైనది.

1) అటవీ మండలాధికారి, ఆదిలాబాదు నోటీసు నెం. 7520/87/ఎస్.2, తేది : 28-1-89.

2) అటవీ మండలాధికారి, ఆదిలాబాదు నోటీసు నెం. 7520/87/ఎస్.2, తేది : 21-2-89.

3) అటవీ మండలాధికారి, ఆదిలాబాదు నోటీసు.3, నెం. 7520/87/ఎస్.2, తేది : 17-7-89.

4) అటవీ మండలాధికారి, ఆదిలాబాదు ఆఖరి నోటీసు నెం. 7520/87/ఎస్.2, 30-8-89.

పై నోటీసులు చిరునామాదారు లేనందువల్ల మా కార్యాలయమునకు తిప్పిపంపబడినవి. శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు ఎక్కడనున్నను, ఈ ప్రకటన వెలువడిన (15) రోజులలోగా అటవీ మండలాధికారి, ఆదిలాబాదు గారి వద్ద వ్యక్తిగతముగా హాజరు కావలెనని కోరడమైనది. ఈ విధముగా హాజరు కానియెడల పైన పేర్కొనబడిన శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదుపరి ఏ విధమైన నోటీసు లేకుండా ఉద్యోగం నుండి పట్టరీత్యా తొలగించడము జరుగునని తెలియజేయడమైనది.

అటవీ మండలాధికారి
ఆదిలాబాదు

తెలుగు సమానాంతరం : Ro. No. 799/AdI/C2/89

దక్షిణ మధ్య రైల్వే
బహిరంగ వేలం నోటీసు

అందజేయబడకుండా వున్నవి, క్లెయిమ్ చేయనివి, ఎవరికి చెందకుండా స్టేషన్ వద్దనున్న వస్తువులు భారత రాష్ట్రపతి తరపున 8-11-89 నాడు ఉ. 11గంటలకు వరంగల్ అక్షన్ సెంటర్ వద్ద బహిరంగముగా వేలం చేయబడును.

అమ్మబడిన వస్తువులు వేలం మరుసటి రోజున వాడుగించబడును. వేలం చేయబడే వస్తువులు నోటీసు చివర్లో నందు ప్రచురించబడినవి.

1) అమ్మకం సామాగ్రికు తెలిపిన అన్ని పరిణామాలు అవి బరువైనవా, కొలతైనవా, లేదా సంఖ్యమైనవా సూచిస్తూ మాత్రమే యివ్వబడింది. అయితే ఒక లాట్ క్రింద చేర్చిన పరిమాణము సంతలోని పాట మొత్తము చెల్లించి తీసుకొని పోవలెను.

2) వేలమునకు లక్ష్యంచిన వస్తువుల పరిమాణ వివరణకు, నాణ్యతకు, లేదా పరిమాణానకు అడ్మినిస్ట్రేషన్ ఎటువంటి బాధ్యతా వహించదు. మరియు ఏ కారణము చూపకనే వేలము నుండి ఏదైనా సామాగ్రిని వేలం నుండి ఉపసంహరించుటకు మరియు వేలము చేసిన ఆయుటమును నిలిపివేసి పోకుండా అప్పుడుకు అధికారం రిజర్వు చేసికొని వున్నది.

3) పాటను అంగీకరించు అధికారం వేలం నిర్వహించు ఆఫీసర్ అన్‌దానికి వుంది. దీని నిర్ణయం బద్ధమైనది, దీనికి పాటదారులు చట్టబద్ధంగా కట్టుబడి వుండవలెను.

4) విజయం పొందిన పాటదారుడు పూర్తి మొత్తాన్ని అక్కడికక్కడే చెల్లించి సామాగ్రిని వెంటనే తొలగించాలి.

5) ఎ.పి. సేల్సు టాక్సు చట్టం మరియు నిబంధనల క్రింద పన్ను విధించబడవలసిన వస్తువులకు వేలం మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లో గల ఎస్.టి రేట్లు ప్రకారం పన్ను విధించబడి రాబట్టుకోబడును.

6) వేలం ముగిసిన వెంటనే సామాగ్రి తీసికొనిపోని సందర్భంలో రైల్వే ఆవరణ నుండి సామాగ్రిని తీసికొనిపోవుటకై అనుమతించిన ఉచిత గడువు తేదీ దాటిన పిదప తీసుకొని పోనందులకు స్టేషన్ వద్ద వర్తించే విధంగా వార్వేజి చార్జీలు విధించబడును.

7) అమ్మకానికి వుద్దేశించిన వస్తువులు వరంగల్ అక్షన్ సెంటర్ వద్ద తనిఖీకి లభించును.

ఉత్తర్వులో
డివిజనల్ రైల్వే మేనేజరు
బి.టి.సికింద్రాబాదు

PUB 431/89-90

Printed and Published for Nageswara Rao, Estates Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-29. Editorial Adviser: S. Radhakrishna, Editor: C.V. Rajagopal Rao [Hyderabad], Phones: Business: 68092, Editorial: 68037

విచ్ఛిన్నానికికుట్ర

(1వ పేజీ తరువాయి)

చారు.

పత్రికలే కలియుగ నారదమునీంద్రులు

పత్రికలవారు నేడు రాజకీయ నారదమునీంద్రులవలె పనిచేస్తున్నారనీ, మనం ఒకమాటచెబితే వారు దానికి మరో మాట జోడుచేసి లేనిపోని రాతలు రాయడంవల్ల మనలో మనకు తగవులు, కొట్లాటలు సంభవిస్తున్నాయని శ్రీ వెంగళరావు చమత్కరించారు. పురాణాలలో 'నారదముని' అందరికీ తగవులు పెట్టినట్లుగానే పత్రికలు రాసేరాతలవల్ల తెల్లవారేసరికి మనలో మనకు తగాదాలు వస్తున్నాయనీ, అందువల్ల మీరెవ్వరూ రెచ్చిపోయి లేనిపోని పత్రికాప్రకటనలు చేయవద్దని, దానివల్ల మనకే ఇబ్బందని ఆయన సలహా ఇచ్చారు. మనం ఆవేశంతో ఏదీ సాధించలేమనీ, దానివల్ల మనకు అనర్థం మినహా ఏమీ మిగలదనీ శ్రీ జలగం కాంగ్రెస్‌వారికి హితవుచెప్పారు. ఆ తరువాత శ్రీ వెంగళరావు పత్రికలవారిని ఉద్దేశించి 'మిమ్మల్ని ఏమీ అనడంలేదు, మీరు మంచివారు, తప్పు అయితే క్షమించండి' అంటూ నవ్వుతూ చేతులు జోడించి సభలో ముందువరసలో కూర్చున్న విలేఖరులకు నమస్కరించారు.

అధికారంవచ్చాక కొట్టుకోండి

కాంగ్రెస్‌పార్టీలో మనలో మనకు ఏమైనా తగాదాలు ఉంటే వాటిని మనం కూర్చొని పరిష్కరించుకోవాలనీ, మనమంతా అన్నదమ్ములవలె కలిసిఉండాలనీ, ముందు రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చాక తీరుబడిగా కొట్టుకోండిగాని ఇలాంటి సమయంలో ఎవరూ ఎలాంటి తగాదాలకు పోరాదని శ్రీ జలగం సూచించారు.

మన తగాదాలు ఇతరులకు అవకాశాన్ని ఇస్తున్నాయనేవిషయం మరవకండి అని ఆయన హితవు చెప్పారు.

రాష్ట్రంనుంచి 25సీట్లు గ్యారంటీ

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి పార్లమెంట్‌కు కనీసం 25సీట్లు కాంగ్రెస్‌పార్టీ గెలుచుకోవడం ఖాయమని శ్రీ వెంగళరావు ధీమా వెలిబుచ్చారు.

ఆమేరకు ఎన్నికలను దృష్టిలోవుంచుకుని కార్యకర్తలంతా కృషిచెయ్యాలనీ, రాజకీయశిక్షణసంస్థ రూపొందించిన వీడియో, ఆడియోలను గ్రామాంతరాలకు తీసుకువెళ్ళి ప్రజలలో ప్రచార కార్యక్రమం చేపట్టాలని ఆయన కోరారు.

మామా అల్లుడూ! మీ పదజాలంతగ్గించండి

కాంగ్రెస్ పార్టీని, శ్రీ రాజీవ్‌గాంధీని తిట్టడంలో మామాగారితో (శ్రీ ఎన్.టి.ఆర్)పాటు అల్లుడుగారు (శ్రీ చంద్రబాబునాయుడు) ఇటీవలి కాలంలో మరీ మించిపోతున్నారనీ, దయచేసి మామాఅల్లుడు వారి భాషను, పదజాలాన్ని తగ్గించుకుంటే మంచిదనీ పి. సి.సి. (ఐ) అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేడు హెచ్చరించారు.

పదజాలాన్ని తగ్గించుకోకుంటే వారిద్దరు ఇదేవిధంగా తిడుతూపోతే కాంగ్రెస్‌పార్టీ క్షమించేదిలేదని, ఇది వారికి మా హెచ్చరికగా భావించాలని ఆయన అన్నారు.

కుట్రలుచేసి, క్రమశిక్షణలేకుండా వ్యవహరిస్తే తెలుగుదేశంపార్టీని రాష్ట్రప్రజలు క్షమించరనీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి త్యాగాలకైనా వెనుకాడేదిలేదని శ్రీ చెన్నారెడ్డి స్పష్టంచేశారు. మతతత్వ పార్టీలు దేశంలో హిందూ-ముస్లింల మధ్య విభేదాలు సృష్టించి, సమాజాన్ని రెండుగా చీల్చేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. శ్రీరామశిలాపూజ పేరుతో రాష్ట్రంలో అగ్నిజ్వాలలు సృష్టించేందుకు వారు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అనేకసభలలో ప్రసంగిస్తూ హిందూదేశం ఒక మతానికో, ఒక కులానికో, ఒకజాతికో చెందిందికాదని స్పష్టంచేస్తున్నారని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీరామశిలా పూజాకార్యక్రమాలలో ఏరకంగాను పాల్గొనరాదని ఆయన సూచించారు.

శ్రీ ఎన్.టి.ఆర్. సమస్యలను సృష్టిస్తున్నారనీ, లేచింది మొదలు నిద్రపోయేదాకా వాగ్దానాలుచేస్తుంటారని ఆయన విమర్శించారు. ఈ వీడియో, ఆడియోలద్వారా చేస్తున్న ప్రచార ఉద్యమం సూత్రప్రాయమైందనీ, అవసరమైతే మరిన్ని క్యాసెట్లను విడుదలచేసి ప్రజలలోకి వెళ్తామనీ ఆయన తెలిపారు.

ఎన్నికలను దృష్టిలోవుంచుకొని కాంగ్రెస్ కార్యకర్తలు తమ గురుతర బాధ్యతలను నిర్వహించాలన్నారు. శ్రీ కె. రోశయ్య వందన సమర్పణచేశారు.

'టాస్క్‌ఫోర్స్'పట్టుకున్న నకిలీ శీతలపానీయాలు, వాటి తయారీదారులు, ఎడమ వైపున డి.సి.పి.ని కూడాచూడొచ్చు.

నకిలీ 'కూల్' కు పోలీస్ 'సెల్'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 14:
థమ్సప్, లిమ్కా, బిస్లరిసోడా, బాగ్ పైపర్‌సోడా, బ్రాండ్లను వాడుకుని ఆయా సీసాల్లో నకిలీ పానీయాలు నింపి అసలు సిసలైన కూలడ్రింక్స్‌గా మార్కెట్‌లో చెలామణిచేసి సొమ్ముచేసుకుంటున్న ఘరానా ఇద్దరు మోసగాళ్లను నగర స్పెషల్ టాస్క్‌ఫోర్సు అడిషనల్ డిసిపి శ్రీ యం.వున్నారావు పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టుచేసి 30 వేలరూపాయల విలువచేసే యంత్రసామాగ్రి 740 సీసాలను స్వాధీనపర్చుకున్నారు.

నగరంలో కాచిగూడ రైల్వేస్టేషన్ వెనుకవున్న క్వార్టర్స్‌లో "వశిష్టబాటిలింగ్ కంపెని" పేరుతో కూల్‌డ్రింక్స్ తయారు చేస్తున్నారని అడిషనల్ డిసిపి శ్రీ యం.వున్నారావు తెలిపారు. ఈ కంపెనీ యజమానులు వేణుగోపాల్(35) ఆర్. లక్ష్మారెడ్డిలను అరెస్టుచేసి కూల్‌డ్రింక్స్ తయారు చేసేందుకు ఉపయోగించే శాకరిన్, రంగుపొడి, సుగంధాలను వాటి పరికరాలను సీసాలను వాటి మూతలను స్వాధీనపర్చుకున్నట్టు టాస్క్‌ఫోర్స్ ఎసిపి శ్రీ రాధాకృష్ణరావు తెలిపారు.

కాచిగూడ ప్రాంతంలో నకిలీ కూల్‌డ్రింక్స్ తయారుచేస్తున్నారన్న సమాచారం అందిన వెంటనే టాస్క్‌ఫోర్సు అడిషనల్ డిసిపి. శ్రీ ఎం.వున్నారావు పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్లు శ్రీ బి.వి.రాజు శ్రీ ఎస్.శ్రీధర్‌రావు సబ్-ఇన్‌స్పెక్టర్లు శ్రీ రామకృష్ణయ్య, శ్రీ మోహన్‌రెడ్డి తమ సిబ్బంది వెళ్లికంపెనిపై దాడిచేసి పరికరాలను స్వాధీనపర్చుకున్నారు.

ఈ కంపెనీ జూలై ఒకటవ తేదీన ప్రారంభించినట్టు పోలీసులు తెలిపారు. రోజుకు 720 సీసాల కూల్‌డ్రింక్స్‌ను తయారు చేస్తారని వీటిని నగరంలోగల వివిధ బారులకు సారాయి దుకాణాలకు అమ్ముతుంటారని పోలీసులు తెలిపారు. చూసేందుకు అసలు సిసలైన కూల్‌డ్రింక్స్‌లాగానే కన్పిస్తాయి. అసలైన థమ్సప్ ఖరీదు 24 సీలాలకు 56 రూపాయల 40 పైసలువుంటే నకిలీ సీసాలను 36 రూపాయలకు అమ్ముతున్నారని డిసిపి శ్రీ వున్నారావు తెలిపారు. వీటిరుచిలో కూడా ఎలాంటి మార్పు కన్పించదని ఆయన అన్నారు. వీటిని తయారుచేసే విధానం మొదట సీళ్లను బాగా మరగకాచి దానికి శాకరిన్‌ను కలుపుతారు. ఆ తర్వాత దానికి మరలా కోలా, లెమన్, రంగు సుగంధాలను కలిపి బాగా మరగకాచి ఆ తర్వాత 24 గంటలు చల్లారుస్తారు. చాల్లారిన తర్వాత దీన్ని ఒక్కొ బాటిల్‌లో 40 మిల్లీగ్రాములు తీసుకుని దానికి 160 మిల్లిగ్రాముల నీటిని కలిపి గ్యాస్‌నింపి కార్కు బిగిస్తారని డిసిపి శ్రీ వున్నారావు తెలిపారు.

అతి సూక్ష్మంగా పరిశీలిస్తే తప్ప దీనిని నకిలీ అని కనుగొనడం సాధ్యపడదని ఆయన అన్నారు. గతంలోకూడా నకిలీ విస్కీ మత్తుపానీయాలను టాస్క్‌ఫోర్సు పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. అయితే ఈ సారి నకిలీకూల్‌డ్రింక్స్‌తో పాటు అవి తయారుచేసే కర్మాగారాన్ని కూడా స్వాధీనపర్చడం నగరంలో మొదటిసారి.

సర్పంచ్ దారుణహత్య

జగిత్యాల,అక్టోబర్14:(నవవార్త)
కరీంనగర్ జిల్లా మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామసర్పంచ్ శ్రీ చితికింది నర్సయ్యను ఈ నెల 7న రాత్రి ఒంటిగంట ప్రాంతంలో కాల్చిచంపారు.

8 మంది తీవ్రవాదులు సర్పంచి ఇంటికి వెళ్ళి తాము పోలీసులమనీ, భీమారం వెళుతుంటే జీపు చెడిపోయిందనీ, ఈ రాత్రికి ఆతిథ్యం ఇవ్వమని బయటినుండి కోరారు. వారిని బయటినుంచే పంపేందుకు సర్పంచ్ ప్రయత్నించారు. కానీ వొత్తిడికి తలవుతీశారు. వెంటనే లోపలికి ప్రవేశించిన ఇద్దరు నక్సలైట్లు సర్పంచ్‌ను ఇంటిమధ్యలోఉన్న గుండకుంటకట్టే కాల్చడానికి ప్రయత్నించగా ఇతరనక్సలైట్ల సూచననమేరకు గ్రామపంచాయతీకార్యాలయంవరకు గుండుతెళ్ళి కూడలివద్ద కాల్చివంపారు. నక్సలైట్లకు అడ్డువచ్చిన సర్పంచ్ భార్య కళావతిని ఇంట్లోపెట్టి గొళ్ళెంవేశారు. సర్పంచిని హత్యచేసిన తరువాత నక్సలైట్లు నినాదాలు చేసుకుంటూ వెళ్ళిపోయారు.

1985లో కొండాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌కు ప్రతీకారంగా ఈ హత్యకు పాల్పడినట్లు మృతుని జేబులో పెట్టిన లేఖలో నక్సలైట్లు పేర్కొన్నారు. ఈ హత్యకు గతంలో అనేకసార్లు ప్రయత్నించి నక్సలైట్లు విఫలులయ్యారు. కానీ శనివారం కృతకృత్యులయ్యారు.

మృతుడు నర్సయ్య ఈ ప్రాంతపు మరుగైన సి.పి.ఐ. నాయకుడు. గత పంచాయతీ ఎన్నికలలో సమానంగా ఓట్లు తెచ్చుకుని టాస్‌పై గెలిచాడు. సర్పంచ్ హత్యతో కోరుట్ల, మేడిపల్లి మండలాల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. హత్యాస్థలాన్ని డి.ఎస్.పి. శ్రీ వి.వి.గోపాలకృష్ణ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. మృతునికి ప్రజలు నివాళులర్పించారు. తీవ్రవాదుల చర్యను గ్రామస్థులు ఖండించారు. బిచ్చం అడుక్కోవలసిన పరిస్థితి దాపురించిందని సర్పంచ్ భార్య శ్రీమతి కళావతి రోదిస్తోంది.

ఐదుగురు హతం

చండీగర్, అక్టోబర్ 14:
పంజాబ్‌లో వేరువేరు చోట్ల జరిపిన కాల్పులలో అయిదుగురు చనిపోయారు. అమృతసర్ జిల్లాలో దక్షిణదళాలు జరిపిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు టెర్రరిస్టులు చనిపోయారు. ఒక టెర్రరిస్ట్ పారిపోయాడు. మజిత పోలీసుస్టేషన్ పరిధిలోని మంగ్లానికోట్ గ్రామంలో గుర్తు తెలియని అయిదుగురు వ్యక్తులు నలుగురు గ్రామస్థులను బలవంతంగా ఊరిబయటి కాల్వ దగ్గరకు తీసుకెళ్లి కాల్చిచంపారు.

స్కూల్ ఆఫ్ కర్సస్పాండెన్స్ కోర్సెస్
ఆంధ్ర యూనివర్సిటి విశాఖపట్నం

ప్రవేశ ప్రకటన: గడువుతేదీ పొడిగింపు

ప్రవేశ ప్రకటన: గడువుతేదీ పొడిగింపు

1989-90 విద్యా సంవత్సరంలో దిగువ తెలిపిన కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తు ఫారాలు ఆయా కోర్సుల ప్రాస్పెక్టస్ అమ్మకం, పూర్తి చేసిన దరఖాస్తులు సమర్పించే గడువును 2-11-1989 వరకు పొడిగించడమైనది.

1) బి.ఎ.; 2) బి.కాం.; 3) బి.యస్సీ.; 4) ఎం.ఏ. ఇంగ్లీషు; 5) ఎం.ఏ. హిందీ; 6) ఎం.ఏ. తెలుగు; 7) ఎం.ఏ. ఎకనామిక్స్, 8) ఎం.ఏ. హిస్టరీ; 9) ఎం.ఏ. పాలిటిక్స్; 10) ఎం.ఏ. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్; 11) ఎం.ఏ. సోషియాలజీ; 12) ఎం.కాం.; 13) పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ కోఆపరేషన్ అండ్ రూరల్ స్టడీస్ మరియు 14) ఇంటర్డక్టరీ కోర్సు. అన్ని పి.జి. కోర్సులకు మరియు బి.యస్సీ కోర్సులకు బోధన ఆంగ్లంలోనే ఉంటుంది.

ఆసక్తిగల అభ్యర్థులు దిగువ సంతకందారునకు పోదాలో ఉత్తరం రాసి డైరెక్టర్, స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు-530 003 పేరిట క్రాస్ చేసిన 10 రూపాయల విలువగల డిమాండ్ డ్రాఫ్ట్ గానీ, మనీఆర్డర్ గానీ పంపి దరఖాస్తు తెప్పించుకోవచ్చు. అభ్యర్థులు తాము పంపే డి.డి. వెనుకగానీ, మనీఆర్డర్ కూపన్‌లోగానీ తమ పేరు, ప్రాస్పెక్టస్ కావలసిన కోర్సు పేరు స్పష్టంగా రాయాలి. స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ క్యాష్ కౌంటర్‌లో 10 రూపాయల నగదు చెల్లించి కూడా దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టస్ పొందవచ్చు. పోస్టల్ ఆర్డర్లు, చెక్కులు స్వీకరించబడవు.

దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టస్ న్యూఢిల్లీలో దిగువ తెల్పిన రెండు చోట్లలో, రాష్ట్రంలోని 16 అధ్యయన కేంద్రాలలో డైరెక్టర్, స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్, ఆంధ్రాయూనివర్సిటీ, వాల్తేరు-530 003 పేరిట క్రాస్ చేసిన 10 రూపాయల డి.డి. చెల్లించి కూడా దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టస్ పొందవచ్చు.

దరఖాస్తులు అమ్మే చోట్లు:
(ఎ) న్యూఢిల్లీలో: 1) సేల్స్ కౌంటర్, అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్, ఎ.ఐ.యు. హౌస్, 16 కోట్ల మార్గ్; 2) సేల్స్ కౌంటర్, ఆంధ్రప్రదేశ్ భవన్, 1, అశోక రోడ్.
(బి) అధ్యయన కేంద్రాలు: 1. గవర్నమెంట్ కాలేజి, శ్రీకాకుళం; 2. ఎం.ఆర్.కాలేజి, విజయనగరం; 3. ఏ.సెస్ ఏ.వి.ఎన్. కాలేజి, విశాఖపట్నం; 4. గవర్నమెంట్ కాలేజి, రాజమండ్రి; 5. పి.ఆర్.గవర్నమెంట్ కాలేజి, కాకినాడ; 6. వి.ఆర్.సి.ఆర్.రెడ్డి కాలేజి, ఏలూరు; 7. ఎన్.ఆర్.ఆర్. అండ్ పి.వి.ఆర్. గవర్నమెంట్ కాలేజి, విజయవాడ; 8. ఏ.పి.కాలేజి, గుంటూరు; 9. డి.ఎన్.ఆర్.కాలేజి, భీమవరం; 10. ఏ.బి.ఎం. కాలేజి, ఒంగోలు; 11. సిల్వర్ జూబ్లీ కాలేజి, కర్నూలు; 12. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజమెంట్ అండ్ కామర్స్, హైదరాబాద్; 13. ఎ.ఎస్.ఎ.ఎల్. కాలేజి, అనకాపల్లి; 14. ఆర్.ఎస్.ఆర్.కె.ఆర్.ఆర్. కాలేజి, బొబ్బిలి; 15. నోబుల్ కాలేజి, మచిలీపట్నం; 16. వి.ఎస్.ఆర్. అండ్ ఎన్.వి.ఆర్. కాలేజి, తెనాలి.

వాల్తేరు
2-10-89.

ప్రొఫెసర్ వి.అబ్రహాం
డైరెక్టర్.

పన్ను ఎగవేత ఒక నేరము

మీ వద్ద పన్ను చెల్లింపవలసి

చిత్రసమీక్ష

1990 కలియుగవిశ్వామిత్ర

రాజకీయనాయకులను, ఉన్నత పదవులలో వున్నవారిని వేషభాషలలో అనుకరిస్తూ ప్రేక్షకులచే చప్పట్లు కొట్టించుకునే ఆకర్షణంతో ఎన్నో సినిమాలు వస్తున్నాయి. వాటిలో కథాబలంవుండదు. కేవలం కథాగమనంపై చిత్రవిజయం ఆధారపడివుంటుంది.

శక్తి క్రియేషన్స్ తీసిన '1990 కలియుగ విశ్వామిత్ర' మనందరకూ సుపరిచితమయిన ఒక ప్రముఖవ్యక్తి గురించిన వ్యంగచిత్రణ. త్రిలింగదేశం ముఖ్యమంత్రి బూడిద భీమారావు అతని హోంమంత్రి, పాలకపక్షం కార్యదర్శి యిందులో ముఖ్యపాత్రలు. భీమారావును అడవులలో వుండే తీవ్రవాదులు కిడ్నాప్‌చేస్తారు. జనాన్ని నమ్మించటానికి మంత్రి, పార్టీకార్యదర్శి ఒక నకిలీ భీమారావును రంగంలోకి వెంటనే దింపుతారు. అతను విశ్వామిత్ర చిత్రనిర్మాణంలో మునిగితేలుతాడు. మేనకతో సరససల్లాపాలు సాగిస్తాడు.

ఒక దశలో అతనికి విరాకు కలిగి మంత్రిని, కార్యదర్శిని బర్తరఫ్ చేస్తాడు. గవర్నరు ఆమోదం లభిస్తుంది. లాభంలేదని ఆ యిద్దరు యితనికి షాక్ ట్రీట్‌మెంట్ యిప్పించి మేనకవెంట పిచ్చిగా తిరిగేట్లు చేస్తారు. ఈలోగా అసలు ముఖ్యమంత్రిని తీవ్రవాదులు విడుదలచేసి గవర్నరు నివాసంవద్ద దింపుతారు. భీమారావు జరిగిందంతా గవర్నరుకు చెప్పి అసెంబ్లీని రద్దుచేయిస్తాడు. ఆ పిదప విచిత్రపరిణామాలు జరుగుతాయి.

విజయచందర్ ద్విపాత్రాభినయం ఒక ప్రత్యేకత. త్యాగరాజు, ప్రదీప్‌శక్తి, యితరముఖ్యపాత్రలు పోషించారు. కథ పూర్తిగా యిదే. 'వస్తున్నడు వస్తున్నాడు' పాట జనాన్ని ఆకట్టుకుంటుంది.

కథ,స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ప్రదీప్‌శక్తి, నిర్మాత యు.సూర్యనారాయణబాబు.

సంధ్య 35, మీరా, మేనకా, నవరంగ్, గోకుల్ థియేటర్లలో విడుదలయినది. (డి.కె.ఎం.)

బృహస్పతినుండి భూమికి

వనదేకా (కాలిఫోర్నియా), అక్టోబర్ 14:

సౌరమండలంలోని ఇతర గ్రహాలనుండి భూమికి అంతరిక్షనౌకను పంపే ప్రయత్నం మొదటిసారిగా జరుగుతోంది. అత్యంత ఆధునికంగా నిర్మితమవుతున్న గలీలెడ్ అంతరిక్షనౌక 1990, 92లలో భూమిని సందర్శిస్తుంది. బృహస్పతి (గురు) గ్రహంమీదకు ప్రయోగిస్తున్న ఈ అంతరిక్షనౌక తన దీర్ఘప్రయాణం ప్రారంభించేముందు భూగ్రహంపై రెండుసార్లు సంచరిస్తుంది.

"భూగ్రహానికి ఇటువంటి ప్రయోగం మేం ఇంతకుముందు చేయలేదు. ఈ భూగ్రహం ఎలా కనబడుతుందో చూడబోతున్నాం. ఇతర గ్రహవాసులకు ఈ భూగ్రహం ఎలా కనబడుతోందో ఇది ప్రజలకు చూపెడుతుంది" అని గలీలెడ్ మిషన్ శాస్త్రవేత్త టర్నెస్ జాన్సన్ అన్నారు.

ఈ ప్రయోగం ముందుగా అనుకొన్న ప్రకారం గురువారం జరగవలసివుంది. అయితే గలీలెడ్‌లో ఉన్న అణురియాక్టర్‌పై పర్యావరణవేత్తలు చట్టపరమైన అభ్యంతరాలు లేవనెత్తడంతో ప్రయోగం వాయిదావేసింది. ఫెడరల్ కార్టు ఈ అభ్యంతరాలను నిరాధారమైనవిగా మంగళవారం కొట్టివేయడంతో ప్రయోగానికి ఆటంకాలు తొలగినట్లయింది. దీనితోపాటు కంప్యూటర్‌బోర్డులో ఉన్నలోపాలు కూడా సరిఅయితే గలీలెడ్ ప్రయోగం సోమవారం జరగవచ్చని భావిస్తున్నారు.

గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్, అట్లాంటిక్ వద్ద ఏర్పడిన ఓజోన్ రంధ్రం గురించి పరిశోధనలు జరపడంతోపాటు 'ఎర్త్‌మూవీ' చిత్రాన్ని కూడా తీస్తుంది. ఈ చిత్రంలో భూమి పలుచని అర్ధచంద్రాకృతిలో కనబడుతుందని భావిస్తున్నారు. సూర్యోదయం జరిగే తూర్పునుండి ఈ చిత్రం తయారవనందున అటునుండి 5 రోజుల కాలపరిమితిలో భూమి ఏవిధంగా పరిభ్రమిస్తుందనే అంశాన్ని, భూవలయాన్ని నిశితంగా చిత్రీకరించగలుగుతుంది. భూమితో వేగంగా తిరుగుతున్న చంద్రుణ్ణి కూడా ఇది చిత్రిస్తుంది.

అంతరిక్షంలో అతిచిన్నగ్రహంపై ఉన్న మనవస్థితి గురించి ఈ చిత్రం మరింత వివరంగా చెప్పగలుగుతుందని కార్లసగన్ అనే శాస్త్రవేత్త తెలిపారు.

కర్నూలుబిర్లాఫాక్టరీనిమూసివేస్తారా?

కర్నూలు, అక్టోబరు 14:

కార్మికులకు ఒప్పందం ప్రకారం వేతనాలు ఇవ్వకుండా ఇవ్వవలసిన బోనస్‌లు ఇవ్వకుండా పథకం ప్రకారం తక్కువలాభాలు చూపుతూ కర్నూలు పట్టణంలో వనస్పతి తయారుచేసే తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఫాక్టరీ (బిర్లా యూజమాన్యం ఫ్యాక్టరీ) మూసివేయడిద్దమైంది. ఈ విషయమై సి.ఐ.టి.యు. అనుబంధసంస్థ, తుంగభద్ర ఇండస్ట్రీస్ లేబరు అండు స్టాఫ్ యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ కె.ఎన్.ఆర్.మూర్తి ఒక పత్రికాప్రకటన విడుదలచేస్తూ బిర్లా యాజమాన్యంను తీవ్రంగా విమర్శించారు. రాయలసీమ ముఖద్వారమైన కర్నూలు పట్టణంలో గత 42 సంవత్సరాలనుంచి తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్ పేరుతో బిర్లా యాజమాన్యం వనస్పతి తయారుచేసే ఫాక్టరీ నడుపుతున్నదని, ఈ ఫాక్టరీ గడించిన లాభాలతో హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో ఫాక్టరీలు నెలకొల్పడంతోపాటు మలేషియా, సింగపూర్ దేశాలలో సైతం ఈ కంపెనీ పేరుతో పరిశ్రమలు స్థాపించడం జరిగిందన్నారు. లాభార్జనయే ధ్యేయంగా ఉంచుకున్న బిర్లా యాజమాన్యం కార్మికుల సంగతి ఏమాత్రం పట్టించుకోవటంలేదని శ్రీ మూర్తి విమర్శించారు. లాభాలుతగ్గుతున్నాయన్న కుంటిసాకుతో ఫాక్టరీ నడుస్తున్న ఆయిల్ బిల్లు, సాల్వెంటు ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంటు, టిన్‌ప్లాంటు మూసివేయటం జరిగిందన్నారు. వేతన ఒప్పందం అమలు చేయలేదనే నెపంతో 1986లో లాకౌట్ చేయగా 20 రోజులు కార్మికవర్గం పోరాడి వేతనం ఒప్పందం చేసుకుని లాకౌటు ఎత్తివేయించుకోవటం జరిగినట్టు శ్రీ మూర్తి వివరించారు.

ఒక క్రమపద్ధతిలో యాజమాన్యం గత 3 సంవత్సరాలనుండి కార్మికులను వీధిపాలుచేయాలనే తలంపుతో వనస్పతి ఉత్పత్తి తగ్గిస్తూ వస్తున్నదని శ్రీ కె.ఎన్.ఆర్.మూర్తి ఆరోపించారు.

కేంద్రప్రభుత్వం సబ్సిడీ రేట్లతో ఆయిల్, వనస్పతి పరిశ్రమకు సరఫరాచేయగా పరిశ్రమ అధికరేట్లకు వనస్పతి అమ్ముతున్న విషయం అందరికి తెల్పిందేనన్నారు. 1973 ఆర్థిక సంవత్సరంలో ఎక్స్‌గ్రేషియా, బోనస్ రెండు నెలలోపుగానే ఇవ్వగా గతసంవత్సరం పథకంలో భాగంగా 8 నెలల తరువాత 20 శాతం మాత్రం బోనస్ ఇవ్వటమే జరిగిందన్నారు. అదికూడా యూనియన్ సుదీర్ఘపోరాటం తరువాతనేనని, ఈ సంవత్సరంలో 4 నెలలనుండి అసలు ఫాక్టరీలో ఉత్పత్తి లేకుండా చేసి కార్మికులందరిని భయభ్రాంతులని చేసి చివరకు జీతాలు కూడా ఇవ్వని కఠోరపరిస్థితులు ఏర్పరచిందని శ్రీ కె.ఎన్.ఆర్.మూర్తి విమర్శించారు. గత మాసం జీతంఇచ్చి ఈ మాసం ఇవ్వలేదన్నారు. ప్రతిసంవత్సరం ఆనవాయితీగా ఇచ్చే దసరా పండుగ అడ్వాన్సు కూడా ఈసారి ఇవ్వలేదన్నారు. ఏదో ఒకవిధమైన సాకులతో కార్మికులను భయభ్రాంతులను చేసి వీధిపాలుచేయాలన్నదే యాజమాన్యం ముఖ్యఉద్దేశ్యమని ఆయన అన్నారు.

యాజమాన్యం మొండివైఖరి విడనాడి యూనియన్‌తో ఒప్పందంచేసికుని మామూలుగా ప్రతి సంవత్సరం చెల్లించే బోనస్ చెల్లించాలని ఆయన డిమాండ్‌చేశారు. బిర్లా ఫాక్టరీ మూసివేయకుండా, కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం కోర్యంచేసుకోవాలని ఆయన కోరారు.

ముషీరాబాద్ అసెంబ్లీస్థానానికి జనతాదళ్ బి.సి. అభ్యర్థి?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 14:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనతాదళ్ ముషీరాబాదు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం శ్రీ జి. సూర్యనారాయణ అధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగింది.

చర్చలో వారు ప్రధానంగా రానున్న ఎన్నికల్లో జనతాదళ్ సీటును వెనుకబడినకులాల ప్రతినిధికి యివ్వాలని తీర్మానించారు. నియోజకవర్గంలోని ఓటర్లలో అధికసంఖ్యాకులు వెనుకబడినవారు కావడంవల్ల వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఈ సమావేశంలో శ్రీ కె. కృష్ణను నియోజకవర్గం అధ్యక్షునిగాను, శ్రీ మారుతి నర్సింగరావును ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లుగా ప్రకటనలో పేర్కొన్నారు.

పోలీసులపై రాళ్ళవర్షం

బొంబాయి, అక్టోబర్ 14:

అల్లర్లు జరిగిన వెంబూర్ ప్రాంతంలో శుక్రవారంరాత్రి కొందరు దుండగులు రాళ్ళు రువ్వడంతో ముగ్గురు పోలీసులు గాయపడినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

శుక్రవారం జరిగిన పోలీసుకాల్పుల్లో ఒక వ్యక్తి మరణించిన కుర్లా ప్రాంతంలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నప్పటికీ అదుపులోనే ఉందని వారు పేర్కొన్నారు.

జస్టిస్‌రామస్వామికి సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 14:

వేదప్రజలకు న్యాయసహాయం అందచేయడంలో సర్వసేవలా అందుబాటులో ఉంటానని, ప్రజాసేవకే నా వృత్తి అంకితమవుతుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. రామస్వామి అన్నారు.

శుక్రవారం సాయంత్రం వైశ్యా అసోసర్స్ క్లబ్‌లో శాంతిచక్ర క్లబ్ జస్టిస్ కె. రామస్వామి దంపతులను సన్మానించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. నగరంలోని ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్ అధికారులు, వివిధశాఖలకు చెందిన ఉన్నతాధికారులు కుటుంబసమేతంగా విచ్చేసి శ్రీ రామస్వామి దంపతులకు పూలమాలలు సమర్పించారు. శాంతిచక్ర క్లబ్ గౌరవఅధ్యక్షులు శ్రీ డి.ముదలికృష్ణ జస్టిస్ కె. రామస్వామిని శాలువతో సన్మానించి సన్మానపత్రాన్ని అందజేశారు.

కంప్యూటర్స్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ మల్లెల బాబూరావు శ్రీ రామస్వామికి జ్ఞాపికను బహూకరించారు. సంస్థ అధ్యక్షులు శ్రీ శ్యామ్‌లాల్ నివేదిక సమర్పిస్తూ శాంతిచక్ర క్లబ్‌లో నగరంలోని ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లు 500 మంది సభ్యులు ఉన్నారనీ, వేదప్రజలకు ఉచితంగా మెడికల్, లీగల్, టెక్నికల్ సర్వీసులు అందచేస్తామని అన్నారు. త్వరలో వివిధ జిల్లా ముఖ్య కేంద్రాలలో 10 శాఖలు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

సమావేశానికి తొలుత శ్రీ కె.కె. రాజా స్వాగతం పలికారు. సంస్థ సహాయకార్యదర్శి శ్రీ లక్ష్మణదాస్ వందన సమర్పణచేశారు.

ప్రతిపక్షనేతలు చరిత్రహీనులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 14:

ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన పంచాయితీరాజ్, నగరపాలిక రాజ్యాంగ సవరణబిల్లులను రాజ్యసభలో తిరస్కరించడం ద్వారా ప్రతిపక్షాలవారు చరిత్రహీనులుగా అయ్యారని విమర్శిస్తూ కాంగ్రెస్ మాజీ మంత్రులు శ్రీ కె.పాపయ్య, శ్రీ జి. మోహన్ రెడ్డి, మాజీ ఎం.ఎల్.ఎలు శ్రీయుతులు విజయశిఖామణి, బి.గోపాల్, బి.రాజ్యం, సైపూల్లాబేగ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

చండీయాగం

హైదరాబాద్, అక్టోబర్ 14:

శ్రీ శివభక్త మండలివారు ఈనెల 5 నుండి 9 వరకు స్థానిక హెచ్.ఎ.ఎల్. కాలనీలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానమందుద్వితీయ వార్షిక శతరుద్రీయ చండీయాగ మహోత్సవాలను నిర్వహించారు.

కృష్ణా జిల్లా వాస్తవ్యులు శ్రీ అయ్యపు కృష్ణమూర్తి, శ్రీ మారుతి సత్యాదిత్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి శ్రీ శివరామప్రసాద్, శ్రీహరేరావ్, శ్రీ శ్రీనివాస్ శర్మలు తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్రఇండస్ట్రీస్‌లో నిరవధికసమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 14:

బిర్లాయాజమాన్యం నిర్వహణలోవున్న "తుంగభద్రఇండస్ట్రీస్ లిమిటెడ్" లోని 400 మంది కార్మికులు నిరవధికసమ్మె ప్రారంభించారని పేర్కొంటూ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ డి.జి. నర్సింహారావు విలేకరులసమావేశంలో పేర్కొన్నారు.

1986 సంవత్సరంలో జరిగిన వేతనఒప్పందం 1988 డిశంబర్‌తో ముగిసిందని కాగా 1989 జనవరినుంచి "నూతనవేతనఒప్పందం" అమలుచెయ్యాలని తమ ప్రధాన డిమాండ్‌ను శ్రీ నర్సింహారావు చెప్పారు.

కార్మికులడిమాండ్లను వివరిస్తూ ఎన్నిసార్లు యాజమాన్యానికి విజ్ఞప్తిచేసిన ఫలితంలేదని ఆయన అన్నారు. ఎన్నివిజ్ఞప్తులు, ప్రయత్నాలుచేసిన అవన్నీ విఫలంఅవ్వడంతో గత్యంతరంలేక జనరల్ బాడీ నిర్ణయంమేరకు ఈ సమ్మెను ప్రారంభించామని ఆయన వివరించారు.



ఉ. 7-00 ఉదయంప్రసారాలు-ఢిల్లీనుండి రికా
8-00 భారత్‌ఏక్‌భోక్
9-00 మహాభారత్
10-00 సూపర్‌సిక్స్
10-30 విశ్వామిత్ర
11-30 జవహర్‌లాల్‌నెహ్రూకప్ క్రికెట్‌పోటీ-ప్రత్యక్షప్రసారం ఇంగ్లాండుX శ్రీలంక
మ. 1-00 తెలుగువారికి వార్తలు
1-15 క్రికెట్‌పోటీ
4-45 టాయ్‌బాక్స్
సా. 5-15 నమస్కార్
5-45 హిందీ చలనచిత్రం
ప్యాసాసావన్
7-30 వార్తలు
7-45 చలనచిత్రం తరువాయిభాగం.
జాతీయకార్యక్రమాలు
8-40 సమాచార్
9-00 స్పిరిట్‌ఆఫ్‌ఫ్రీడమ్-పీరియల్
9-30 దిన్యూస్
9-50 ఫోకస్
10-20 జవహర్‌లాల్‌నెహ్రూకప్ క్రికెట్‌పోటీవిశేషాలు
10-50 జాతీయనృత్య కార్యక్రమం-మణిపురినాట్యం

జస్టిస్ కె.రామస్వామి దంపతులను సన్మానిస్తున్న పోలీస్‌కంప్యూటర్ ఎస్.పి. శ్రీమల్లెలబాబూరావు.

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది!

చట్టాన్ని ఉల్లంఘించే వారిపై యుద్ధం సల్పే వ్యక్తిలేక కార్యకలాపాలు సాగిస్తున్న సంఘ విద్రోహ శక్తులపై ఓ జంట సాగించిన పోరాటం మీ అభిమాన నటుడు "రాజకుమార్"ను చూడండి.



'దేశ్ కె దుష్మన్'

డా॥ రాజ్‌కుమార్, హేమామాలిని, మందాకిని, ఆదిత్య పంచోలి, సదాశివ, అమ్రిష్‌పుర్కార్.

నేడు 4 ఆటలు

జమురుద్ ఎ/సి షమా 11-30 2.30 5.45 8.45

అజంతా అంబా షామ్ రాజాడీలక్స్ 12-30 3.30 6-30 9.30

అడ్వాన్సు బుకింగ్ సుమారుగా సాగుతున్నది. ఉ. 11నుండి మ. 1గం. & సా. 4గం. నుండి 6 గం.ల వరకు.

—రాజశ్రీ సిల్వర్ స్క్రీన్ (ప్రై) లి. లిలీజు

నేడే చూడండి! నేడే చూడండి!

నేడు 4 ఆటలు

సుదర్శన్ 70ఎంఎం ఎ/సి హైదరాబాద్ 10.45 2.00 6.00 9.00 రాజేశ్వర్ ఎ/సి సికింద్రాబాద్ 11.00 2.00 6.00 9.00 మీరా డీలక్స్ ఎ/సి హైదరాబాద్ 10.45 2.00 6.00 9.00 సురేష్ 70ఎంఎం సీటింగ్ లేదు, సత్యం 70ఎంఎం ఎ/సి అమీర్‌పేట్ 11.45 2.45 6.45 9.45 శ్రీద్వారకామయి ఎ/సి మల్కాజిగిరి. శోభన ఎ/సి బాలానగర్ 11.00 2.00 6.00 9.00 రాజధాని 70ఎంఎం ఎ/సి దిల్‌సుఖ్‌నగర్, సుష్మ 70ఎంఎం ఎ/సి వనస్థలీపురం 12.00 3.00 7.00 10.00 శ్రీనివాస 70ఎంఎం ఎ/సి ఉప్పల్ శ్రీనివాస ఎ/సి రామచంద్రాపురం 12.15 3.15 7.15 10.15 రామకృష్ణ 35ఎంఎం ఎ/సి హైదరాబాద్ ఉదయం 11.15 గం. మహేశ్వరి 70ఎంఎం ఎ/సి కాచిగూడా ఉదయం 11.15 గం. రామా ఎ/సి వరంగల్లు రాధిక ఎ/సి వరంగల్లు (ఉదయం ఆటలు) అశోక్ ఎ/సి హన్మకొండ శ్రీనివాస ఎ/సి ఖమ్మం రాఘవ మహల్ ఖమ్మం (ఉదయం ఆటలు) లలితమహల్ నిజామాబాద్ సంధ్య 70ఎంఎం ఎ/సి నిజామాబాద్ సత్యరాజ్ కరీంనగర్ భారత్ కరీంనగర్ కవితగోదావరిఖని శ్రీనివాసగోదావరిఖని రంగాగోదావరిఖని

అడ్వాన్సు బుకింగ్: సుదర్శన్ 70mm నందు ఉ. 11 గం.ల నుండి మ. 1 గం. వరకు గలదు.

—శ్రీ వెంకట పద్మావతి ఫిలిం స్

జీవనధారపథకంలో అధికార్ల 'లంచాల' పథకం

కర్నూలు, అక్టోబరు 14:

జీవనధార పథకం క్రింద వ్యవసాయదారులకు ఉచితంగా బావులు, బోర్లు త్రవ్వించడానికి ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపికచేసే వారికి బుర్రాలు మంజూరుచేస్తున్నది కాని, బోర్‌లు త్రవ్వించడంలో అధికారులు లబ్ధిదారులనుండి లంచాలు తీసుకుంటూ జీవనధార పథకం పనులను పెండింగ్ పెడుతున్నారని వడ్డెపల్లి మండలం పెద్దతండ్రిపాక గ్రామ హరిజన ఎలియాస్ ముఖ్యమంత్రికి, ఉన్నతాధికారులకు పంపిన విజ్ఞాపన పత్రంలో ఆరోపించాడు.

తన పేరున కేటాయించిన బావి త్రవ్వకంలో అధికారులు నీటులు విడుదలచేయడానికి లంచాలు ఇవ్వమని వత్తిడి చేశారని, లంచం ఇవ్వందే బావికి నీటులు మంజూరుకావని చెబుతున్నారని జీవనధార కింద గోధుమలు, బియ్యం మంజూరుచేయడంలో కూడా అధికారులు, సూపర్‌వైజర్‌లు, తదితర సిబ్బంది లంచాలు కుట్టునిదే పనులుచేయమని మొండివేస్తున్నారని ఎలియాస్ ఆరోపించాడు.

నేడే చూడండి! నేడే చూడండి!

ప్రతిరోజు రాత్రి 9 గంటల తరువాత వివిధధారలనుండి ప్రత్యేక రేడియో కార్యక్రమం వినగలరు.

సంధ్య 35ఎంఎం, నవరంగ్ నందు మొదటివారం రోజూ 4 ఆటలు, ఇతర థియేటర్లలో నేడు 4 ఆటలు.



సంధ్య 35ఎంఎం ఎ/సి హైదరాబాదు 10.45 2.00 5.45 8.45 నవరంగ్ ఎ/సి కాంచిగూడ 12.15 3.30 7.15 10.15 మేనక థియేటర్ లాల్‌దర్వాజ 11.00 2.00 6.00 9.00 మీరా ఎ/సి హైదరాబాదు 11.30 2.45 6.30 9.30 శ్రీదేవి ఎ/సి చింతలగూడ 12.15 3.00 7.00 10.00 రాఘవేంద్ర 70ఎంఎం ఎ/సి మల్కాజిగిరి 11.30 2.00 6.00 9.00 శ్రీరమణ 70ఎంఎం ఎ/సి అంబర్‌పేట 11.30 2.00 6.00 9.00 కోణార్క్ 70ఎంఎం ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.45 3.00 7.00 10.00 కృష్ణచిత్ర మందిర్ ఉప్పల్ 12.00 3.15 7.15 10.15 గోకుల్ 70ఎంఎం ఎ/సి ఎర్రగడ్డ 11.00 2.00 6.00 9.00 గీత ఎ/సి రామచంద్రాపురం 12.15 3.30 7.15 10.15 పరమేశ్వరి 35ఎంఎం ఎ/సి కాచిగూడ (ఉదయం 10.30 ఆటలు) సత్యరాజ్ 70ఎంఎం ఎ/సి నిజాంపేట్(ఉదయం 10.30 ఆటలు) రామయ్యచిత్రమందిర్ ఎ/సి వరంగల్ నవీన్ వరంగల్ విజయ ఎ/సి హన్మకొండ వినోద ఖమ్మం. నర్తకి ఖమ్మం వెంకటేశ్వర ఎ/సి కరీంనగర్

స్వాగతం! సుస్వాగతం! విజయవాడ పురజనులకు

మా శ్రేయోభిలాషులకు అందరికీ సుస్వాగతం!

శ్రీ దుర్గాకళామందిరం డీలక్స్

మాకు సంపూర్ణ సహకారాన్ని అందజేసిన గౌరవనీయులయిన ముఖ్యమంత్రి శ్రీ యన్.టి.రామారావుగారికి మా కృతజ్ఞతాభివందనములు!



కృతజ్ఞతాంజలి:

* కృష్ణాజిల్లా కలెక్టర్ గా.శ్రీ భట్టాచార్యగారికి.....
* ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారికి....
* ఆర్కిటెక్ట్ శ్రీ యన్.మాధవరావుగారికి.....
* ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ డిపార్ట్‌మెంట్ వారికి.....
* వెస్ట్రెక్స్ సౌండ్ సిస్టమ్ 'సినీరమ' జనరల్ మేనేజర్ శ్రీ నరసింహారావుగారికి....
* మిత్రులు....శ్రేయోభిలాషులకు ఇదే కృతజ్ఞతాంజలి

థియేటరును శోభాయమానంగా తీర్చిదిద్దిన:

కార్పెంటర్: ఆర్.లక్ష్మీనరసింహారావు

* తాపీమేస్త్రీ: చింతలగోపాలం,

ఎలక్ట్రీషియన్: డి.రామకృష్ణ ఉషశ్రీ ఎలక్ట్రికల్స్

మరియు థియేటర్ సిబ్బందికి అభినందనలు.

ఇట్లు - శ్రీ దుర్గాకళామందిరం యాజమాన్యం విజయవాడ

VIJAYA